# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




ముఖ్యమంత్రిని కలిసిన "అనంత" అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అనంత అభివృద్ధికి నిధులు ఇవ్వాలని వినతి

2


సంపుటి:01 సంచిక:16 శుక్రవారం నవంబర్ 22, 2024 ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి పేజీలు :10 వెల:రూ 5/-

published from Kadapa, Vijayawada, Ananthapuramu, Circulated at AndhraPradesh & Telangana


# కర్నూలులో హైకోర్టు బెంచ్

## అసెంబ్లీలో తీర్మానం



**అసెంబ్లీ తీర్మానాన్ని హైకోర్టు, కేంద్ర ప్రభుత్వానికి పంపుతాం**

**లోకాయుక్త, హెచ్ఆర్సీ కార్యాలయాల తరలింపు ఉండదు... కర్నూలులోనే ఉంటాయి**

**యువగళం హామీ మేరకు మిషన్ రాయలసీమను సాకారం చేస్తాం**

**రాయలసీమ అభివృద్ధికి గత ప్రభుత్వం చీమంత కృషి కూడా చేయలేదు**

**మూడు రాజధానుల పేరుతో మూడుముక్కలాట ఆడారు**

**రాష్ట్ర సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నాం**

**శాసన సభలో సీఎం చంద్రబాబు ప్రసంగం**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- ఎన్నికల ముందు కూటమి ఇచ్చిన హామీ మేరకు కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయబోతున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఇప్పటికే ఈ అంశంపై కేబినెట్ ఆమోదించిందని, అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని హైకోర్టు, కేంద్ర ప్రభుత్వానికి పంపుతామని అన్నారు. హైకోర్ట్ బెంచ్ ను కర్నూలులో ఏర్పాటు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసిన అనంతరం చంద్రబాబు మాట్లాడారు.

లోకాయుక్త, హెచ్ఆర్సీ కార్యాలయాల తరలింపు ఉండదు'లోకాయుక్త, రాష్ట్ర మానవ హక్కుల కార్యాలయాల తరలింపు ఉండదు, అవి కర్నూలులోనే ఉంటాయి. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నాం. ఉత్తరాంధ్రలో విశాఖ, సీమలో కర్నూలు, తిరుపతి పట్టణాలను మరింత అభివృద్ధి చేస్తాం. మూడు రాజధానుల పేరుతో గత ప్రభుత్వం మూడు ముక్కలాటలాడి ఏ ప్రాంతం అభివృద్ధి కాకుండా చేశారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో మేము విశాఖ, కర్నూలులో కూడా అమరావతే రాజధాని అని ఆ ప్రాంత ప్రజలను ఒప్పించాం. రాష్ట్ర సమగ్ర అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం. గతంలో చేశాం... మళ్లీ చేసి చూపిస్తాం. రాయాలసీమగా ఎడారిగా మారుతుందని ఆలోచించి కృష్ణా జలాలను సీమకు తరలించాలని ఆలోచించింది ఎన్టీఆర్. ఇందులో భాగంగానే తెలుగుగంగ, హంద్రీనీవా, నగరి గాలేరు ప్రాజెక్టులను ఎన్టీఆర్ ప్రారంభించారు. వాటిని పూర్తి చేసేది కూడా ఎన్డీయేనే. నదుల అనుసంధానం చేసి, పోలవరం పూర్తి చేసి గోదావరి నీళ్లను బనకచర్లకు తీసుకెళ్తే గేమ్ ఛేంజర్ అవుతుంది. కియా పరిశ్రమను తీసుకొచ్చేందుకు యేడాదిలోనే గొల్లపల్లి రిజర్వాయర్ పూర్తి చేశాం.

మిగతా 2లో

# మధ్యాహ్న భోజన పథకానికి డొక్కా సీతమ్మ పేరు

## చంద్రబాబుకు చేతులెత్తి మొక్కుతున్నా

### అసెంబ్లీ సమావేశాల్లో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- అసెంబ్లీ సమావేశాల్లో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. 'ఆపదలు వచ్చినప్పుడు ఒక నాయకుడు ఎలా ఉండాలో చంద్రబాబు నిరూపించారు.భారతదేశంలో సగం తెలుగువారు ఉండడానికి ముఖ్య కారకులు చంద్రబాబు.నాలెడ్జ్ ఎకానమీని అభివృద్ధి చేసి, దాని ఆవశ్యకతను చంద్రబాబు దేశమంతటికీ వివరించారు.విద్యార్థుల మధ్యాహ్న భోజన పథకానికి డొక్కా సీతమ్మ పేరు పెట్టినందుకు ఆయనకు చేతులెత్తి మొక్కుతున్నా. సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టేవారిపై ఉక్కుపాదం మోపి సీఎం,హోం మంత్రి తీసుకున్న చర్యలు అభినందనీయం' ఇకపై సోషల్ మీడియాలో ఎవరూ అనుచిత వ్యాఖ్యలు చేసినా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అసెంబ్లీలో పవన్ కళ్యాణ్ కామెంట్స్ చేశారు.

# చెత్త పన్ను రద్దు బిల్లుకు అసెంబ్లీ ఆమోదం



**మూడు కీలక బిల్లులకు అసెంబ్లీలో ఆమోదం**

**లోకాయుక్త చట్ట సవరణ బిల్లు, చెత్త పన్ను రద్దు, సహజవాయువు వినియోగంపై జీఎస్టీ సవరణ బిల్లులకు అసెంబ్లీ ఆమోదం**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- చెత్త పన్ను రద్దు చేస్తూ ప్రవేశపెట్టిన సవరణ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలిపింది. ఈ బిల్లును సభలో ప్రతిపాదించారు మంత్రి నారాయణ. గత ప్రభుత్వం చెత్త సేకరించడానికి పన్ను విధించింది. సర్వీస్ ప్రొవైడర్లు ద్వారా వాహనాలు ఏర్పాటు చేసి 40 మున్సిపాలిటీల్లో పన్నులు వసూలు చేసింది. చెత్తను సేకరించడానికి నెలకి 51,641రూపాయల నుంచి 62,964 రూపాయల వరకూ చెల్లించేది. విశాఖ ప్రాంతంలో సాయి పావని, రాజమండ్రి ప్రాంతంలో శ్వాప్, గుంటూరు ,అనంతపురం రెడ్డి ఎంటర్ప్రైజెస్ కి చెత్త సేకరణ కు ఇచ్చారు. 40 మున్సిపాలిటీలలో నెలకి 13.9 కోట్లకి ఇచ్చారు. 2021 లో నవంబర్ నుంచి చెత్త పన్ను కలెక్ట్ చేయడం ప్రారంభించారు. నెలకి గృహాలకు 30 రూపాయల నుంచి 120 రూపాయల వరకు సేకరించారు. వాణిజ్య సముదాయాలకు నెలకు 100 నుంచి 10,000 వరకు సేకరించారు. ఆస్తి పన్ను 50 రూపాయలు ఉన్నవారికి కూడా చెత్త పన్ను సంవత్సరానికి 356 రూపాయలు వేశారు. 2021 నవంబర్ నుంచి జూలై వరకు 325 కోట్లు బిల్లు అయితే 249 కోట్లు చెల్లించారు. 2014_2019 మధ్య ఐదు టీడీపీ ప్రభుత్వం మున్సిపాలిటీల్లో ట్యాక్స్ లు పెంచలేదు. గత ప్రభుత్వం వేసిన చెత్త పన్ను పైన కొన్ని జిల్లాలు మహిళ ధర్నాలు చేశారు. కొన్ని ప్రాంతాలలో చెత్త పన్ను చెల్లించలేదని త్రాగునీటిని నిలిపివేశారు. ప్రతి శనివారం చెత్త పన్ను సేకరించినందుకు వాలంటీర్లు డ్రైవ్ నిర్వహించారు. గత ప్రభుత్వం ప్రజా అభిప్రాయాలు తెలుసుకోకుండా చెత్త పన్ను వేశారు. అయితే మేము చెత్త పన్ను రద్దు చేస్తామని ఎన్నికల ముందే హామీ ఇచ్చాము అని మంత్రి నారాయణ వివరించారు.

మిగతా 2లో

# ఏది బంధం... ఎవరిది బంధం..?



(కృష్ణ సింధు,ప్రజాభూమి ప్రతినిధి (క్రైం)

"గుండెనెందుకిచ్చావురా, దేవుడా ఎండమావి చేశావురా, దేవుడా అమృతమంటి ప్రేమను కురిపిస్తావుమరు నిమిషంలో విషముగ మరిగిస్తావుమనసు మనసుతో ముడివేసి మౌన ప్రేమతో పెనవేసిఒకరికొకరుగా తోడును చేస్తావుఒకరికి ఒకరిలా చూస్తావుఆడినంతసేపాడుకొని బొమ్మలన్ని విసిరేస్తావుఊహ తెలియని పసిపాలపై బొమ్మరిల్లు తన్నేస్తావుఏ మాయ తెలియని పసి హృదయాలను తలో దిక్కుగా విసిరికొడతావుఎదను గుడిలాగ మార్చేసిఎదుట దేవతలను చూపించిప్రేమలే కురిపించేస్తావువింత మాయలో పడదోచేస్తావుబ్రతుకు హారతిగ వెలిగించి వెతల పాత్రలో కరిగించివెలుగు రేఖలను నిలువుగ కోస్తావువిలువ చీకటిగా మిగిలించేస్తావునిండు ప్రాణాలు కదిలిపోతుంటె కంటి నీటితో కాల్చేవుబండరాయిగా నువ్వుంటావు కనుకనే బాధ పడలేవుఈ మాయలన్ని ఇక నీకే తెలుసని మనిషిని పట్టుకు వేధిస్తావుఎండమావి చేశావురా, దేవుడాఅమృతమంటి ప్రేమను కురిపిస్తావు మరు నిమిషంలో విషముగా మరిగిస్తావుగుండెనెందుకిచ్చావురా ఓ దేవుడా" ఈ పాట రాసిన మహనీయుడు ఏ క్షణాన తన అక్షరాలను లిఖించాడో ఆ అక్షరాల అర్థం చేసుకున్న మనుషులు మాత్రం వారి మనస్సులలో మరుపురాని అనుభూతిని నింపుకొంటారు.

మిగతా 2లో

**-ఎవరికి...ఎవరు...ఎవరితో ఎవరు..**

**-ఉన్నన్ని రోజులు ఉత్తుత్తి ప్రేమలు...ఊపిరి పోయాక ...**

**-ఉన్నది ఒకటే జీవితం ఎన్నెన్నో వ్యధలు..**

**-మూన్నాళ్ల ముచ్చట లో మరుపురానివి ఎన్నో..**

**-ఉన్నప్పుడు ఉండదు మానవత్వం...లేనప్పుడు చూపిన వ్యర్థమే కదా. .**

**-ఉండేది ఎంతకాలం...ఈ కాస్తంతలో కొట్లాటలెన్నో..**

**-తనువు ఉన్నప్పుడు మనసుండదు... మనసున్నప్పుడు తనువుండదు..**

**-ఈ తన్నులాటల్లో తుదిశ్వాస పోతే...**

**-ఈ పుట్టుక గిట్టుకుల మధ్య ఎన్నెన్ని పాట్లో...**

**-కళారంగమా కన్నీళ్లు తెప్పించకే..**

**-కళామ తల్లి కాస్త కరుణించవే..**

**-స్వరాన్నిస్తావ్...భిన్న స్వరాలు వినిపిస్తావ్..**

**-కంఠాన్ని ఇచ్చావ్...అప్పుడే కాటువేస్తావ్..**

**-ఆ కంఠం కోసం ఎన్నెన్ని కీచులాటలో..**

**-పావని పయనం .. ప్రతి ఒక్కరికి జ్ఞానోదయం ..**

# రాష్ట్ర ప్రయోజనాల కోసం రాజీ పడొద్దు



**-వైయస్ఆర్సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ ఎంపీలతో వైయస్ జగన్ సమావేశం**

**-పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై పార్టీ ఎంపీలకు వైయస్ జగన్ దిశానిర్దేశం**

**-పోలవరం ఎత్తు, ప్రత్యేక హోదా, వక్ఫ్ బిల్లు**

**-విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ప్రయత్నం..**

**-కీలక అంశాలను పార్లమెంట్‌లో లేవనెత్తుతాం**

**-వైయస్ఆర్సీపీ ఎంపీల ప్రకటన**

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:

రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎక్కడా కూడా రాజీ పడొద్దని వైయస్ఆర్సీపీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి సూచించారు. వైయస్ఆర్సీపీ కేంద్ర కార్యాలయంలో మాజీ సీఎం, పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి, పార్టీ ఎంపీలతో సమావేశమయ్యారు. పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై ఆయన పార్టీ ఎంపీలకు దిశానిర్దేశం చేశారు. సమావేశం తర్వాత ఎంపీలు తనూజా రాణి, మేడా రఘునాధ రెడ్డి, గొల్ల బాబూరావుతో కలిసి మీడియాతో మాట్లాడారు.

ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ..

పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై సమావేశంలో చర్చించాం. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో ఎక్కడా రాజీ పడకుండా, అన్ని కీలక అంశాలను పార్లమెంటు ఉభయ సభల్లో లేవనెత్తుతాం.ప్రధానంగా రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించాలన్న నిర్ణయం వల్ల కలిగే నష్టాన్ని సభలో ప్రస్తావిస్తాం. ప్రాజెక్టును 45.72 మీటర్ల ఎత్తులో నిర్మించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెస్తాం.

మిగతా 2లో

# అదానీని వెంటనే అరెస్ట్ చేయాలి : రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ : గౌతమ్ అదానీని వెంటనే అరెస్ట్ చేయాలని, సెబీ చైర్‌పర్సన్ మాధబిపురి బచ్‌పై విచారణ జరిపించాలని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ డిమాండ్ చేశారు. బిలియనీర్ పారిశ్రామిక వేత్త అదానీపై లంచం, మోసానికి పాల్పడినట్లు న్యూయార్క్‌లో కేసు నమోదైన సంగతి తెలిసిందే. గురువారం ఉదయం ఆయన మీడియాతో మాట్లాడారు.

మిగతా 2లో

# నేడు తాడిపత్రి నుంచి ముంబైకి "బనానా రైల్"



- విజయవాడ నుంచి వర్చువల్ గా కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించనున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్
- బనానా రైల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి పక్కాగా ఏర్పాట్లు చేపట్టాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

2

ప్రజాభూమి

## రాష్ట్ర వ్యాప్తంగా 29న దీక్షా దివస్: కేటీఆర్

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 29వ తేదీన అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో దీక్షాదివాస్ ఘనంగా నిర్వహించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో రాష్ట్ర ప్రజలకు ఇది అత్యంత కీలక ఘట్టంగా నిలుస్తుందని అన్నారు. 2009 నవంబర్ 29న కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షతో మలిదశ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసి తెలంగాణ రాష్ట్ర సాధనకు బలమైన పునాదులు వేసిందన్నారు.

ఈ దీక్ష యావత్ భారతదేశ రాజకీయ వ్యవస్థను కదిలించిందని, తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని కేంద్ర ప్రభుత్వం స్వయంగా ప్రకటన చేసేలా చేసిందని పేర్కొన్నారు. దశాబ్దాల తెలంగాణ ప్రజలు చిరకాల ఆకాంక్షను నెరవేర్చిందని చెప్పారు. ఈ నెల 29న కరీంనగర్‌లో జరిగే దీక్షా దివస్‌లో కేటీఆర్ పాల్గొననున్నారు.

## కర్నూలులో హైకోర్టు బెంచ్

మొదటిపేజీ తరువాయి

కియా రాకతో అనంత జిల్లా ముఖచిత్రం మారిపోయింది. హార్టికల్చర్ అభివృద్ధి చేస్తే మహర్దశ వస్తుంది. అనంతపురానికి బెంగళూరు ఎయిర్ పోర్టు, కర్నూలుకు హైదరాబాద్ ఎయిర్ పోర్టు, చిత్తూరుకు చెన్నై ఎయిర్ పోర్టులు దగ్గరగా ఉన్నాయి...ఈ మూడు అవకాశాలను అభివృద్ధికి ఉపయోగించుకోవచ్చు. సీమలోనూ మంచి రోడ్లు వచ్చాయంటే టీడీపీ హయాంలోనే. ఓర్వకల్లులో ఎయిర్ పోర్టు పెట్టాం. తిరుపతి ఎయిరో పోర్టును విస్తరించి సర్వీసులు పెంచేలా చేశాం. కడప ఎయిర్ పోర్టులో రాత్రి సమయంలోనూ విమానాలు దిగే అవకాశం కల్పించాం. నాలుగు ఉమ్మడి జిల్లాల్లో నాలుగు ఎయిర్ పోర్టులు ఉన్నాయి. ఎడ్యుకేషన్ హబ్ గా సీమను మార్చుతాంరాయలసీమలో విద్యకు అధిక ప్రాధాన్యం ఇచ్చాం. తిరుపతిని ఎడ్యుకేషన్ హబ్ గా మార్చుతున్నాం. తిరుపతి ఐఐటీ, ఐజర్, కర్నూలులో ట్రిపుల్ ఐటీ, ఉర్దూ యూనివర్సిటీ, అనంత పురంలో సెంట్రల్ వర్సిటీ పెట్టి ఎడ్యుకేషనల్ హబ్ గా మార్చాం. యువగళంలో ప్రకటించిన విధంగా మిషన్ రాయలసీమ హామీలను నెరవేర్చుతాం. హార్టికల్చర్ హబ్ గా మార్చేందుకు 90 శాతం రాయితీతో డ్రిప్ సబ్సిడీ ఇచ్చాం..కానీ గత ప్రభుత్వం దాన్ని కూడా రద్దు చేసింది. మళ్లీ రాయితీతో డ్రిప్ ను రైతులకు అందిస్తాం. గత ప్రభుత్వం రాయలసీమకు చీమంత మేలు కూడా చేయలేదు. తిరుపతి హార్డ్ వేర్ హబ్ గా మారింది టీడీపీ హయాంలోనే. కేంద్రం రెండు ఇండస్ట్రియల్ పార్కులు ఇస్తే వాటిని కర్నూలు జిల్లా ఓర్వకల్లు, కడప జిల్లా కొప్పర్తిలో ఏర్పాటు చేశాం. వీటి అభివృద్ధికి రూ.5 వేల కోట్లు మంజూర య్యాయి. ఓర్వకల్లును డ్రోన్ హబ్ గా మార్చేందుకు 300 ఎకరాలు కేటా యించాం. కర్నూలను బెస్ట్ సిటీగా మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నాం అని వివరించారు.

## నేడు తాడిపత్రి నుంచి ముంబైకి "బనానా రైల్"

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము

ఈనెల 22వ తేదీన జిల్లాలోని తాడిపత్రి రైల్వే స్టేషన్ నుంచి ముంబైకి "బనానా రైల్" వెళ్లడం జరుగుతుందని, బనానా రైల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి పక్కాగా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ. సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంత పురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ లో గురువారం ఈనెల 22వ తేదీన తాడిపత్రి నుంచి ముంబైకి వెళ్లనున్న బనానా రైల్ ప్రారంభోత్సవ ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని తాడిపత్రి రైల్వే స్టేషన్ నుంచి ఈనెల 22వ తేదీన శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు 34 వ్యాగన్లతో 680 మెట్రిక్ టన్నుల అరటి ఉత్పత్తులతో బనానా రైల్ దేశంలోని ముంబైకి వెళుతుందన్నారు. ముంబై నుంచి షిప్ ద్వారా ఇరాక్ దేశానికి అరటి ఉత్పత్తులు వెళ్లడం జరుగుతుందన్నారు. తాడిపత్రి రైల్వే స్టేషన్ లో బనానా రైల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో విజయవాడ నుంచి వర్చువల్ గా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, తదితరులు పాల్గొని ప్రారంభించనున్నారన్నారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, హార్టికల్చర్ డైరెక్టర్ కూడా వర్చువల్ లో విధానంలో పాల్గొంటారని, స్థానికంగా ఎంపీ, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, రైల్వే డిసిఎం, తదితరులు హాజరు కావడం జరుగుతుంద న్నారు.

ఈ కార్యక్రమానికి సంబంధించి ఎలాంటి లోటుపాట్లు లేని విధంగా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలన్నారు. రైల్వే స్టేషన్ లో విఐపి లాంజ్ లో అన్ని సౌకర్యాలు సిద్ధం చేసి పెట్టుకోవాలని, పోలీసులు సెక్యూరిటీ ఏర్పాట్లు చేయాలని, ట్రాఫిక్ నియంత్రణ చేపట్టా లన్నారు. ప్రోటోకాల్ ఏర్పాట్లు జాగ్రత్తగా చేయాలని, కార్యక్రమానికి హాజరైన వారికి



తాగునీరు అందించాలని, రైల్వే స్టేషన్లో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలన్నారు. స్టేషన్లో డిజిటల్ స్క్రీన్స్, టీవీల ఏర్పాటు, రైల్ నెట్వర్క్ కనెక్షన్, లైవ్ స్ట్రీమింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని, విద్యుత్ సరఫరా, ఇంటర్నెట్ కనెక్షన్ ఏర్పాటు అత్యంత ముఖ్యమైనదన్నారు. రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలను శానిటైజేషన్ చేయించాలని, ఇందుకోసం మున్సిపల్ సిబ్బం దిని నియమించాలన్నారు. ఫైర్ సేఫ్టీ ఏర్పాట్లు పరిశీలించాలన్నారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టాలని ఆయా శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, ఆర్డీఓ కేశవనా యుడు, హార్టికల్చర్ డిడి నరసింహారావు, ఏపీఎంఐపీ పిడి రఘునాథరెడ్డి, డిఎంహెచ్ఓ ఈబి.దేవి, ఎన్ఐసి డిఐఓ రవిశంకర్, తాడిపత్రి రైల్వే స్టేషన్ మేనేజర్ అనిల్, కమర్షియల్ ఇన్స్పెక్టర్ హనూప్ కుమార్, తాడిపత్రి మున్సిపల్ కమిషనర్ శివరామకృష్ణ, తహసిల్దార్ రజాక్ వలి పాల్గొన్నారు.

## చెత్త పన్ను రద్దు బిల్లుకు అసెంబ్లీ ఆమోదం

మొదటిపేజీ తరువాయి

కాగా మూడు కీలక బిల్లులు అసెంబ్లీలో ఆమోదం పొందాయి. లోకాయుక్త చట్ట సవరణ బిల్లు, చెత్త పన్ను రద్దు, సహజవాయువు వినియోగంపై జీఎస్టీ సవరణ బిల్లులకు శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదముద్ర వేసింది. లోకాయుక్త పదవీకాలం 5 ఏళ్ల పాటు కొనసాగించడంతోపాటు ఎంపికలో ప్రతిపక్ష నేత సభ్యుడిగా లేనప్పుడు పార్లమెంట్ సంప్రదాయాల్ని అనుసరించేలా చట్ట సవరణ చేస్తూ ఆర్థికమంత్రి కేశవ్ బిల్లు ప్రవేశపెట్టారు. ఈ బిల్లును సభ ఆమోదించింది.చెత్త పన్ను రద్దు చేస్తూ ఏపీ మున్సిపల్ చట్టాల సవరణ బిల్లును పురపాలక శాఖ మంత్రి నారాయణ ప్రవేశపెట్టారు. గత ప్రభుత్వ హయాంలో ఇళ్లు, వాణిజ్య సముదాయాల నుంచి దాదాపు 325 కోట్ల రుపాయల మేర చెత్త పన్ను వసూలు చేసినట్లు చెప్పారు. పన్ను కట్టనివారి ఇళ్ల ముందు చెత్త వేయడం, వాణిజ్య సముదాయాల్లో చెత్త కుమ్మరించడం, నీటి కనెక్షన్ల తొలగింపు లాంటి కక్షసాధింపు చర్యలకు పాల్పడ్డారని గుర్తుచేశారు. ఎన్నికల హామీల అమల్లో భాగంగా చెత్త పన్ను రద్దు చేస్తున్నట్టు మంత్రి వెల్లడించారు. ఈ బిల్లుకు సభ ఆమోదముద్ర వేసింది.సహజవాయువు వినియోగంపై జీఎస్టీని 24 శాతం నుంచి 5 శాతానికి తగ్గిస్తూ ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ సవరణ బిల్లు ప్రవేశపెట్టారు. వైఎస్సార్‌సీపీ హయాంలో సహజవాయువుపై పన్నును 5 నుంచి 24 శాతానికి పెంచటం వల్ల ఆదాయం కోల్పోయామని మంత్రి పయ్యావుల అన్నారు. ఏపీలో అత్యధిక పన్ను కారణంగా పరిశ్రమలు పొరుగు రాష్ట్రాల నుంచి సహజ వాయువును తెచ్చుకుని కేవలం 2 శాతం మాత్రమే పన్ను కట్టారని వెల్లడించారు. అందుకే రాష్ట్ర ఆదాయంతో పాటు ప్రజలకు భారం తక్కువ ఉండేలా సహజ వాయువుపై జీఎస్టీని 5 శాతానికి తగ్గిస్తూ మంత్రి పయ్యావుల కేశవ్ బిల్లు పెట్టారు.

## తిరుమలను ప్రణాళికాబద్ధమైన మోడల్ టౌన్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం: టీటీడీ ఈవో



**టీటీడీ పరిపాలనా భవనంలో ఈవో ప్రెస్ మీట్**

**తిరుమలలో పటిష్ట మౌలిక సదుపాయాల కల్పనకు ప్రణాళికలు**

**ప్రత్యేక విజన్ డాక్యుమెంట్ తయారు చేస్తున్నామన్న శ్యామలరావు**

ప్రజాభూమిప్రతినిధి,తిరుమల

తిరుమలను పక్కా ప్రణాళికతో మోడల్ టౌన్‌గా తీర్చిదిద్దడమే తమ ప్రధాన లక్ష్యమని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఈవో జె. శ్యామలరావు తెలిపారు. గురువారం సాయంత్రం తిరుపతిలోని పరిపాలన భవనం మీటింగ్ హాల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ధార్మిక కేంద్రం తిరుమలలో మరింత పటిష్ట మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఈవో తెలిపారు. ఇందుకోసం ప్రత్యేకంగా ఒక విజన్ డాక్యుమెంట్ తయారుచేసి, అర్బన్ డెవలప్‌మెంట్ అండ్ టౌన్ ప్లానింగ్ విభాగాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు.తిరుమలలో పాదచారులకు సౌకర్యంగా ఫుట్‌పాత్‌లు ఏర్పాటు చేయడం, ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు స్మార్ట్ పార్కింగ్ సదుపాయాలు అందుబాటులోకి తెచ్చే దిశగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పాత కాటేజీల పునర్నిర్మాణం, బాలాజీ ఆర్టీసీ బస్టాండ్ ఆధునీకరణ కూడా ప్రాధాన్యతా అంశాలుగా ఉన్నాయని వెల్లడించారు.రాబోయే 25 సంవత్సరాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మౌలిక సదుపాయాలను రూపొందించేందుకు విశ్లేషణాత్మకమైన డాక్యుమెంట్‌ను సిద్ధం చేస్తామన్నారు. టౌన్ ప్లానింగ్ నిపుణుడైన ఒక రిటైర్డ్ అధికారిని సలహాదారుగా నియమించినట్లు చెప్పారు.తిరుమలలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింతగా ప్రోత్సహించేందుకు కాటేజీలకు ప్రత్యేకంగా 150 పేర్లు పెట్టినట్లు తెలిపారు. కాటేజీ దాతలు తమకు నచ్చిన పేర్లను ఎంపిక చేసుకునేలా టీటీడీ బోర్డు నిర్ణయం తీసుకుందని వివరించారు. తిరుమలలో పేరుకుపోయిన వ్యర్థాలను వచ్చే రెండు, మూడు నెలల్లో పూర్తిగా తొలగిస్తామని చెప్పారు. తిరుమల ప్రాంతం ఆధ్యాత్మిక శోభతో నిండిన ప్రదేశంగా నిలవడమే టీటీడీ ప్రధాన లక్ష్యమని ఈవో స్పష్టం చేశారు."తిరుమలను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసి మోడల్ టౌన్‌గా తీర్చిదిద్దడమే మా ప్రధాన కర్తవ్యం" అని ఈవో శ్యామలరావు తెలిపారు.

## ముఖ్యమంత్రిని కలిసిన "అనంత" అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

ప్రజాభూమి, అనంతపురము

తెలుగుదేశం పార్టీ జాతీయ నేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గురువారం కలిశాడు. మరువవంక, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, డంపింగ్ యార్డు కోసం నిధులివ్వాలని విజ్ఞప్తి చేశారు. నగరంలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని ఎమ్మెల్యే దగ్గుపాటి సీఎం దృష్టికి తీసుకెళ్లారు. అలాగే, నగర సమీపంలోని డంపింగ్ యార్డు తరలింపునకు నిధులివ్వాలని కోరారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించడం విశేషం. ఈ సందర్భంగా అనంతపురం రాజకీయాలపై ముఖ్యమంత్రి ఆరా తీశారు.

## అదానీని వెంటనే అరెస్ట్ చేయాలి

మొదటిపేజీ తరువాయి

అదానీ భారతీయ, అమెరికన్ చట్టాలను ఉల్లంఘించినట్లు అమెరికాలో ఇప్పుడు స్పష్టంగా నిర్ధారణైందని అన్నారు. ప్రధాని మోడీ 'ఏక్‌హైతో సేఫ్‌హై' నినాదంపై స్పందిస్తూ.. భారత్‌లో ప్రధాని మోడీ, అదానీ కలిసున్నంతవరకు సురక్షితంగా ఉంటారని ఎద్దేవా చేశారు. అదానీని వెంటనే అరెస్ట్ చేసి, విచారణ చేపట్టాలని, ఆయన రక్షకులు, సెబీ చైర్‌పర్సన్ మాధబి బచ్‌ను ఆ పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు.సోమవారం నుండి ప్రారంభం కానున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఈ అంశాన్ని లేవనెత్తుతానని అన్నారు. జాయింట్ పార్లమెంటరీ కమిటీ విచారణకు ప్రతిపక్షాలు కట్టుబడి ఉన్నాయని స్పష్టం చేశారు. మోడీ ప్రభుత్వం అదానీని రక్షిస్తున్నందున భారత్‌లో అదానీని అరెస్ట్ చేయడం లేదా విచారణ చేపట్టడం లేదని నేను హామీ ఇవ్వగలనని అన్నారు.

ఏ పార్టీ అధికారంలో ఉంది అన్న అంశంతో సంబంధం లేకుండా అన్ని రాష్ట్రాల్లోనూ విచారణ జరగాలని అన్నారు.

## ఏది బంధం.. ఎవరిది బంధం..?

మొదటిపేజీ తరువాయి

ప్రకృతి లో ప్రతిజీవి జననం మరణం కారణ జన్మడి లీల ప్రకారం జరగాల్సినదే.కానీ మరణనమేది ఉన్నదని తెలిసి కూడా ఈ మాయా ప్రపంచంలో మనుస్యుల మధ్య ఏర్పడుతున్న వింత గాథలు చాలా అగాదాలు తెచ్చిపెడుతున్నాయి. అయితే అన్ని జన్మల్లో మానవ జన్మ చాలా ఉతృస్టమైనదని పురాణాలు చెబుతున్నాయి. అంతటి ఉత్రుస్టమైన జన్మలో మనవులుగా జన్మించిన మనము జంతువులు కంటే హీనంగా ఒక్కోసారి ప్రవర్తిస్తుంటే మనస్సు ఎంత గాయపడుతుందో ఏదైనా గాయపడ్డ మనస్సుకే తెలుస్తుంది. ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి ఇక్కడే కలిసాం అన్న తీరుగా మనుషులు వేరైనా మనస్సుతో ఆలోచనలు చేసి ఒకరి భావాలు ఒకరు పంచుకుని బంధం అనేది ఏర్పరడుతుంది. ఏ బంధమూ చిరకాలము ఉండదు ఉండాలన్న ఆ భగవంతుడు ఆడే విధి అనే నాటకంలో ఏదో ఒక రోజు విడిపోక తప్పదు.

కానీ ఈ బంధాలు అనుబంధాలు అనేవి ఎంతవరకు అన్నది ఇక్కడ.ప్రశ్న.ఎవరు ఎవరితో ఎన్ని దినాలు ఉంటారో తెలియదు.ఉన్న మున్నాళ్ల రోజులు పగలు ప్రతీకారాలు ఉత్తుత్తి ప్రేమలు ఊపిరి పోయాక అయ్యో అన్న ఉపయోగం ఉండదు కదా.ఉన్నది ఒకటే జీవితమన్నది తెలిసినా ఆ ఒక్క జీవితానికి ఎన్నెన్ని చిక్కులు చిరాకులు చివరికి వ్యధలు ఆపై కథల కథలు.ఎన్ని కథలు అల్లినా ఎన్ని కుయుక్తులు చేసిన కట్టే కాలిన తరువాత అంతా సూన్యమే.అయినా ఆ కట్టే కాలే లోవు కనిపించని కట్టుకథలు ఎన్నెన్నో.

ఉండేది ఎంత కాలమన్నది ఎవరికి తెలియదు జీవితం క్షణ బంగురం లాంటిది ఈ కాస్తంత కాలం లో కొట్లాటలు ఆటుపోట్లు అవమానాలు అన్ని ఇన్నీ కావు.తనువు ఉన్నప్పుడు మనుసుండదు మృగాలకంటే తక్కువగా ఉంటాము ..ఆ మనస్సు ఉన్నప్పుడు ఈ తనువు ఉండదు ఈ తడబాటు తప్పదని తెలిసినా తన్నులాటలు తప్పడడం లేదు.తుది శ్వాస పోయాక తన్నులాడిన తప్పు జరిగిందని తెలుసుకున్న తొందర పాటన్న తిరిగిరాదు గా ఆ శ్వాస. ఈ అవనిపై పుట్టుక గిట్టుక అంతా కూడా ఓ మాయ. పుట్టుక గిట్టుక మధ్యలో ఎన్నో ఆటుపోట్లు పెట్టినా అవన్నీ అదిగమించి తమ స్వరంతో ఎన్నో స్వరాల్లో చలనం తెప్పిస్తే చివరికి ఆ స్వరంపై భిన్న స్వరాలు బైటికీ వస్తాయ్. అయినా అన్నీ బరిస్తే ఆఖరికి ఆ సర్వేశ్వరుడు ఈ స్వరాన్ని పూర్తిగా మటుమాయం చేస్తున్నాడు అందమైన కంఠాన్ని ఇచ్చిన ఆ కళామ తల్లి ఆ కంఠం కొన్ని ఖండాలకయిన చేరక పోతుందా అని ఆనందంగా ఎదురు చూసే లోపే కనిపించని మృత్యువు రూపంలో కాటు వేస్తుంది.ఆ కంఠం లో ప్రాణం ఉన్నప్పుడు ఎన్నెన్ని కీచులాటలు మరెన్నెన్నో కారుకుతలు అయినా చివరికి పాడేకెక్క తప్పుదు.

ఓ కళామాతల్లి ఏందుకే ఈ కవ్వింపు ...ఏమి పాపం చేసిందని నా పావని ప్రాణాలను పైకి తీసుకెళ్లి పోయావ్.నీకెందుకే ఇంత కుళ్లు ఆ కసి కూనపై... ఇంకెన్ని చేసినా ఆ కంఠం ఇక తిరిగిరాదని తెలిసినా కనికరం లేని ఆ కలికాలం లో ఇలాంటి కన్నీటి వ్యధలు ఇంకెన్ని చూడాలో... పావని ఓ పావని నీ పయనం అందరికి జ్ఞానోదయం కావాలని కన్నీటితో నీ ఆత్మ శాంతించాలని నీ కుటుంబానికి జరిగిన లోటు మరెవ్వరికి రాకూడదని అశ్రునయనాలతో ఆవేదన మిగిల్చి అందనంత దూరానికి పోయిన నిన్ను ఆజన్మాంతం మరువలేమని మరుజన్మ ఉంటే మన స్నేహం కొనసాగాలని మనసారా ఆ దేవుడిని కోరుకుంటూ..

## భోగాపురం ఎయిర్ పోర్టుకు అల్లూరి సీతారామరాజు పేరు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

బోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి అల్లూరి సీతారామ రాజు పేరు పెడుతూ శాసన సభలో ప్రతిపాదన చేశారు. పెట్టుబడులు, మౌళిక సదుపాయాల కల్పన శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి శాసన సభలో ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనపై సీఎం చంద్రబాబు ప్రకటన చేశారు. గిరిజనుల పక్షాన పోరాటం చేసిన అల్లూరి బ్రిటిషర్లకు ముచ్చెమటలు పట్టించారన్నారు. చింతగొంది, కృష్ణదేవిపేట, రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్ల పై దాడి చేసి బ్రిటీషర్ల గుండెల్లో రైళ్లు పరిగెట్టించారని తెలిపారు. మన్యం వీరుడిగా, స్వాతంత్య్ర సమరయోధుడిగా ఆయన 125 జయంతిని పురస్కరించుకొని కాంస్య విగ్రహాన్ని ప్రధాని ఆవిష్క రించారని గుర్తు చేశారు.

దేశం కోసం పోరాడిన వీరుడిని గుర్తు చేసుకోవడం అవసరమని వెల్లడించారు. గత ఐదేళ్ల పాటు భోగాపురం ఎయిర్ పోర్టును ఆలస్యం చేశారని మండిపడ్డారు. ఏజెన్సీలో పోరాటం చేసిన అల్లూరి సీతారామ రాజు పేరును విమానశ్రయానికి పెట్టాలని శాసన సభ ఏకగ్రీవంగా తీర్మానిస్తోందని సీఎం తెలిపారు. ఆయన స్మారక మ్యూజియం ను కూడా నిర్మించాలని నిర్ణయించామని పేర్కొన్నారు. విప్లవ వీరుడి విగ్రహం పార్లమెంట్ లో కూడా ఉండాలని ఆకాంక్షించారు.

## రాష్ట్ర ప్రయోజనాల కోసం రాజీ పడొద్దు



మొదటిపేజీ తరువాయి

ప్రధానికి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తాం. అలాగే ప్రాజెక్టు పెండింగ్ బిల్స్ వెంటనే విడుదల చేయాలని, ఆర్ అండ్ ఆర్ నిధులు తక్షణమే విడుదల చేసి ముంపు ప్రాంత వాసులకు న్యాయం చేయాలని కోరుతాం.విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ప్రయత్నాన్ని అడ్డుకుంటాం. అవసరమైతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తాం. ఢిల్లీలో ధర్నా చేపడతాం. దీనిపై మా అధ్యక్షులు వైయస్ జగన్ స్పష్టంగా సూచించారు.విభజన వల్ల తీవ్రంగా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకహోదా సాధించే విషయంలో ఏ మాత్రం వెనకడుగు వేయబోము. రాష్ట్ర ప్రజల చిరకాల కోరిక సాకారమయ్యేలా మా వంతుగా గట్టి ప్రయత్నం చేస్తాం. ఆ దిశలో కేంద్రంపై ఒత్తిడి తీసుకొస్తాం. వక్ఫ్ బిల్లుకు సంబంధించి మేం చాలా పట్టుదలగా ఉన్నాం. ఎట్టి పరిస్థితుల్లోనూ ఆ బిల్లును ఆమోదించే ప్రసక్తి లేదు. దీనిపైనా ఆందోళన చేయాలని మా అధ్యక్షుడు నిర్దేశించారు. మనది సెక్యులర్ దేశం. వక్ఫ్ బిల్లుతో దానికి అర్థం లేకుండా చేస్తే.. ముస్లిం మైనారిటీల తరపున అవసరమైతే పార్లమెంట్‌ను స్థంభింప చేస్తాం.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు నాటి నుంచి మా పార్టీ నాయకులు, కార్యకర్తలపై దాడులు, ఆస్తుల విధ్వంసం, హత్యలు, హత్యా యత్నాలు జరుగుతున్నాయి. ఇటీవల సోషల్ మీడియా పోస్టులు సాకుగా చూపుతూ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి దారుణంగా వేధిస్తున్నారు. పోలీస్ కస్టడీలో థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తున్నారు. సోషల్ మీడియా కార్యకర్తలపై వేర్వేరు చోట్ల కేసులు నమోదు చేస్తున్నారు. ఒకరిద్దరిపై ఏకంగా 15 కేసులు నమోదు చేయడం, కూటమి ప్రభుత్వ కక్షసాధింపునకు నిదర్శంగా నిలుస్తోంది. ఇంత తీవ్రమైన దారుణాలు గతంలో ఎన్నడూ చూడలేదు. మరోవైపు టీడీపీకి చెందిన సోషల్ మీడియా పెడుతున్న దారుణమైన పోస్టులపై మా పార్టీ నాయకులు సాక్ష్యాధారాలతో సహా, ఎన్ని ఫిర్యాదులు చేసినా, ఎక్కడా పోలీసులు స్పందించడం లేదు. కనీసం కేసు కూడా నమోదు చేయడం లేదు. ఈ విషయాలను కూడా పార్లమెంటు సమావేశాల్లో ప్రస్తావిస్తాం. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ కక్ష సాధింపు చర్యలు, చట విరుద్ధమైన అరెస్టుల వ్యవహారాన్ని జాతీయస్థాయిలో అన్ని పార్టీల దృష్టికి తీసుకెళతమన్నారు.

ప్రజాభూమి

# వాణిజ్య అద్దెపై అదనంగా 18 శాతం జిఎస్ టిఒకే ఆస్తి పై 2 పన్నులు

## తాజా సవరణతో జలగల్లా తోడుతున్న కిరాతకం!! పౌరసంక్షేమసంఘం

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

అగ్గిపుల్లసబ్బుబిళ్ళకుక్కపిల్ల కవితకు అర్థం కాదన్నట్టుగా ఆస్తి విలువపై ఏడాదికి 15 శాతం వంతున పెరుగుతున్న ఇంటి పన్ను చెల్లించే వాణిజ్య భవనాలకు కూడా నూటికి 18 శాతం జి ఎస్ టి చెల్లించే తాజా సవరణ నోటిఫికేషన్ 8/2024 ప్రకారం అక్టోబర్ నుండి అమలులోకి రావడం వలన వాణిజ్య అద్దె దారుడు లేదా భవన యజమాని చెల్లించాల్సి రావడం చిత్రం భళారే విచిత్రంగా వుందని పౌర సంక్షేమ సంఘం పేర్కొంది. ఒక ఆస్తిమీద వచ్చే అద్దె ఆదాయంతో మున్సిపల్ పన్ను కడుతుండగా అదే అద్దె ప్రాతిపదిక మీద అదనంగా 18 శాతం జి ఎస్ టి విధించడం కిరాతకంగా వుందని పౌర సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్లపూడి రమణ రాజు నిరసన వ్యక్తం చేసారు. అద్దె ప్రాతిప దిక పన్ను లేకుండా రాష్ట్ర ప్రభుత్వం అడుగుతున్న అప్పుల కోసం ఆస్తి విలువ ఆధారిత పన్నుల చట్టాన్ని మోపిన కేంద్రం వైఖరి వలన ఇప్పటికే 75 శాతం పెరిగిన ఇంటి పన్నులు వాటి మీద అదనంగా ఏటేటా 8శాతం గ్రంథాలయ సెస్ భారం చక్రవడ్డీ తరహాగా తయార య్యిందన్నారు. ఇప్పుడు అదనంగా బారు వడ్డీ తరహాలో జి ఎస్ టి వసూలు చేపట్టి న తీరు లోపభూయిష్టం గా వుందన్నారు. జి ఎస్ టి చెల్లించేది వాణిజ్య దారుడు లేదా భవన యజమాని అయినప్పటికీ ఒకే వినియోగం మీద రెండు విధాల పన్నులు తోడేయడం జలగల కంటే దారుణంగా వుందన్నారు. చాప క్రింద నీరులా ప్రవేశ పెడుతున్న ప్రభుత్వ పన్ను రాబడి విధా నాలు మారాలన్నారు. లేకుంటే భవిష్యత్ కాలానికి ప్రజావ్యతిరేక త తీవ్రతరం అవుతుం దన్నారు. ప్రస్తుత వాణిజ్య ఆస్తుల జి ఎస్ టి అమలులో తీసుకు వచ్చిన తాజా సవరణ పన్నుచెల్లింప దారుల కు మెడ మీద కత్తిగా వుందన్నారు.

# ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు 'విజన్

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



చేయూత రమణయ్యపేటలో అడబాల ట్రస్టు కార్యాలయంలో లయన్స్ క్లబ్ కాకినాడ విజన్ ఆధ్వర్యంలో ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు నిత్యవసర సరుకులు పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా గ్రంథాలయ విశ్రాంతి అధికారి చింతపల్లి సుబ్బారావు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు చెందిన సంపాదనపరుడు ప్రాణాంతక వ్యాధిగ్రస్తుడైతే దాని ప్రభావం మొత్తం కుటుంబం పై పడుతుందని అన్నారు .వారిని ఆదుకోవాలనే దృక్పథంతో ప్రతినెలా నిత్యవసర సరుకులు సమకూరుస్తున్న లయన్స్ క్లబ్ కాకినాడ విజన్ సభ్యుల సేవా నిరతి అభినందనీయమని సుబ్బారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు, అడబాల రత్న ప్రసాద్, శ్రీవాణి, రాజా, రేలంగి బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.

# 24న గొల్లప్రోలు నుండి అన్నవరం పాదయాత్ర

ప్రజాభూమి, గొల్లప్రోలు



గొల్లప్రోల్లోని శ్రీ విజయ దుర్గ అమ్మవారి ఆలయం నుండి ఈనెల 24వ తేదీన అన్నవరం పరుగు పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ గొల్లప్రోలు పట్టణ క్షేమం కోసం పంటలు సుభిక్షంగా ఉండాలని కోరుతూ స్థానిక బస్టాండ్ వద్ద గల విజయ దుర్గ అమ్మవారి ఆలయం నుండి 24 వ తేది ఆదివారం ఉదయం 5 గంటలకు పాదయాత్ర ప్రారంభించి అన్నవరం సత్యనారాయణ స్వామి వారి ఆలయం వరకు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ పాదయాత్రను గత 3 సంవత్సరాలుగా కొనసాగిస్తున్నట్లు వివరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ పాదయాత్రను విజయవంతం చేయవలసిందిగా కోరారు.

# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం -కొప్పిశెట్టి వెంకటేష్

## సాగునీటి సంఘాల ఎన్నికల్లో సమర్థులని ఎన్నుకోవాలని పిలుపు..

ప్రజా భూమి నక్కపల్లి



రాష్ట్ర హోం మంత్రి వంగల పూడి అనిత ఆదేశాల మేరకు నక్కపల్లి మండలం గొడిచెర్ల గ్రామంలో కొత్త చెరువు పరిధిలో ఉన్న రైతులతో పాటు తెలుగుదేశం, జనసేన,బిజెపి నాయకులతో వైబోయిన రమణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి నక్కపల్లి మండల టిడిపి అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కొప్పిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ రైతులు బాగా వుంటేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని గత ప్రభుత్వం నీటి సంఘాలను,వ్యవసాయం పట్ల నిర్లక్ష్యం చేసిందన్నారు. రైతులు ఇబ్బందులు దృష్టిలో పెట్టుకుని ప్రతి ఎకరాకు నీరు అందించాలనే సంకల్పంతో నీటి సంఘాలు ఎన్నికల నిర్వహణకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు.నీటి సంఘాల ఎన్నికలలో సమర్దులు, కాలువల మీద పూర్తి అవగాహన ఉన్న వారిని ఏకగ్రీవంగా ఎన్నుకో వాలని రైతులను కోరారు.ఈ కార్యక్రమంలో ప్రగడ మాణిక్యం, ప్రగడ బుజ్జి,దార్ల కృష్ణ,గెడ్డమూరి రమణ,కృష్ణమూర్తి, గాంధీ పాల్గొన్నారు.

# ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం శుభాకాంక్షలు తెలిపిన వర్మ

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో తెలుగుదేశం పార్టీ ఆఫీసులో మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ మత్స్యకార సోదరులతో సమావేశమై వారికీ శు భాకాంక్షలు అందజేసారు. మత్స్యకారులతో నా ప్రయాణం 23 ఏళ్ళు అని ఈ సందర్భంగా గుర్తుకు చేసారు. నేడు ప్రప్రంచ మత్స్యకారుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ 2014-19 సం.లో తెలుగుదేశం పార్టీ హాయాంలో మత్స్యకార గ్రామాలకు 90 శాతం సి.సి.రోడ్లు నిర్మాణం చేపట్టడం జరిగిందని, ఆడపడుచులకు కాళ్ళకి మట్టి అంటకుండా రోడ్లు అభివృద్ధి చేయడం జరిగింది. ఉప్పాడలో సుమారుగా 3 వేలు వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించి, మహిళలు గౌరవం కాపాడడం జరిగింది. హార్బర్ నిర్మాణం నిమిత్తం నిధులు విడుదల చేయడం జరిగింది రాష్ట్ర ముఖ్యమంత్రి. గౌరవ చంద్రబాబు నాయుడు కేంద్రంతో మాట్లాడి హార్బర్ కోసం 300 కోట్లు నిధులు కేటాయించడం జరిగింది. సబ్సిడీ పై సుమారుగా 1300 ఆయిల్ కార్డులు, ఒక్క పైసా ఎక్కడ అవినీతి లేకుండా ఇప్పించిన ఘనత తెలుగుదేశం పార్టీది అని అన్నారు. ఇక్కడ సముద్ర కోత ముఖ్య సమస్య, తరచూ ఉప్పాడ, కొనపాపపేట తీరప్రాంతాలు కోతకు గురవడం జరుగుతుంది. చంద్రబాబు నాయుడు మత్స్యకారులకు మాట ఇవ్వడం జరిగింది జిల్లాకు వచ్చినపుడు, జగన్ రెడ్డి పరిపాలనలో మత్స్యకారులకు ఏ ఒక్కరికి కూడా సహాయ సహకారాలు అందించ లేదు. . గత ప్రభుత్వం కొమరిగిరి లే అవుట్ లో మత్స్యకారులకు భాస్వామ్యం లేకుండా కాకినాడ వారికీ దారాదత్తం చేసారు. గౌరవ కలెక్టర్ వారిని కూడా మత్స్యకార సోదరులు ఇల్లు పట్టాలు కోసం వారితో పాటుగా పలు మార్లు మేము కోరడం జరిగింది. YCP పాలనలో మత్స్యకారులకు వల, బొట్లు, ఆయిల్ ఇంజిన్ మరియు సేఫ్టీ పరికరాలు ఏమి కూడా అందించలేదు. కూటమి ప్రభుత్వంలో రావాల్సిన సదుపాయాలు అన్ని, రావాల్సిన పనిముట్లు అన్ని త్వరలోనే మత్స్యకారులకు అందుతాయి, మత్స్యకారుల బృతి త్వరలోనే కూటమి ప్రభుత్వం అమలు చేస్తుంది అని, వారికీ పూర్తి సపోర్ట్ గా ఉంటామని హామీ ఇవ్వడం జరిగంది. దీవిస్, అరబిందో వలన వేట సమయంలో ఇబ్బందులు పడ్తున్న అవన్నీ కూడా త్వరలోనే క్లియర్ చేస్తామని, కాలుష్య రహితంగా ఉండేలా, వేట పడేలా చేసి, SEZ లో భూములు కోల్పోయిన వారి పిల్లలకు ఉద్యోగ అవకాశాలు కలిపించేలా చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మెరుగు భూషణం, చొక్కా దావీద్, సీకోటి నానాజీ, చోడిపల్లి ప్రసాద్, బాదిన నాగేశ్వర రావు, బొండు జగనాథం, కొర్ని రమణ, సనపయ్య, ఒసిపల్లి అప్పన్న, మారేష్, నాయకులు, కౌన్సిలర్స్, అలవారపు నగేష్ కోళ్ల బంగారు బాబు నల్ల శ్రీను కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మత్స్యకారుల సమస్యలు పరిష్కరించాలి.. వేట నిషేధ పరిహారం వెంటనే ఇవ్వాలి

**మార్కెట్ల సమస్యలు పరిష్కరించాలి.**

**ఏపీ మత్స్యకారులు, మత్స్య కార్మిక సంఘం(ఏపీఎంకే ఎం కే ఎస్ ) డిమాండ్.**

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



ప్రపంచ మత్స్య కార్మిక దినోత్సవం సందర్భంగా మత్స్య కార్మిక సంఘము ఆధ్వర్యంలో గురువారం కాకినాడ లోని మత్స్య మార్కెట్లలో జెండా ఆవిష్కరణ చేసి, సమ స్యలు పై మాట్లాడ్డం జరిగింది. ఈ సందర్భంగా సంఘం జాతీయ కార్యవర్గ సభ్యురాలు సి. హెచ్. రమణి, జిల్లా నాయకులు యు. సత్యనారాయణ మాట్లాడారు మత్స్య కారుల ఉపాధి ప్రమాదం లో పడిందని కాలుష్యకారక పరిశ్రమలు వల్ల మత్స్య సంపద నాశనం అవుతుందని అన్నారు. వరుస తుఫాన్ల వలన వేట లేక, మత్స్య కారులు ఇబ్బందులు పాడుతున్న ప్రభుత్వం వారిని ఆదుకోవడం లో నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు, నేటికి మత్స్య కారుల వేట నిషేధ భృతి వెయ్యలేదని, 5 నెలలు గడిచిందని అన్నారు. మార్కెట్ లో సౌకర్యాలు లేవని, పెద మార్కెట్ లో చేపల మార్కెట్ కు రక్షణ లేదని, పార్కింగ్ లేక కొనుగోలు దారులు రావడం లేదని వ్యాపారం చేసుకునేవారు మొట్టుకుంటున్నారని వారి గోడు వినే వారు లేరని తెలిపారు. తీర ప్రాంతం మత్స్య కారులు అనేక ఇబ్బందులు గురవుతున్నారని, కూటమి ప్రభుత్వం మత్స్య కారులను ఆదుకునే చర్యలు చేపట్టాలని, పాలసీ తీసుకురావాలని వారు డిమాండ్ చేసారు. వ్యాపారం చేసుకునే వారికి ఐస్ బాక్సు, రుణాలు, మోటార్ సైకిల్స్, బోట్ లు, ఆయిల్ సబ్సిడీ పెంచాలని అన్నారు. బ్లూ ఎకానమీ పాలసీ తో కేంద్రం మత్స్య కారులను దెబ్బకొట్టే చర్యలు చేపట్టిందని, మత్స్య కారుల కష్టం తో దేశములో 10 వేల కోట్ల డాలర్ల విదేశీ వ్యాపారం జరుగుతుందని అయినా వారిని ఆదుకోవడం లో కేంద్రం నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. Ongc లాంటి ఆయిల్ కంపెనీ ల వల్ల నష్ట పోతున్న మత్స్య కారులకు పరిహారం ఇవ్వాలని, దీనికి కాకినాడ పరిసర 18 గ్రామాల్లో సర్వే నిర్వహించాలని వారు డిమాండ చేసారు.. ఈ కార్యక్ర మంలో నాయకులు ఎం.రాజశేఖర్, సుధా ,దుర్గాదేవి, రాంబాబు, లోకాలమ్మ, స్వరూప, అప్పలనారసా, సింహాచలం,ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# ప్రేమికుడే బ్రోకర్ ...

## స్నేహితులకు ప్రియురాలి అప్పగింత

## విశాఖ త్రీ ఈడియట్స్ గ్యాంగ్ రేప్

ప్రజా భూమి ప్రతినిధి విశాఖపట్నం



ప్రియుడే నయవంచకుడిగా మారాడు. ప్రియురాలి పై తన స్నేహితులతో అత్యాచారం జరిపించాడు. ఈ గ్యాంగ్ రేప్ తో ఆమె అవమానభారంతో కృంగిపోయింది. ఆమెతో ఏకాంతంగా ఉన్న వీడియోలను చూపించి, బెదిరించి మళ్ళీ తమ కోర్కెను తీర్చాలని వేధించటంతో ఆమె తీవ్ర మనస్తాపంతో ఆత్మహత్యకు ప్రయత్నించింది. గమనించిన తండ్రి ఆమె ప్రయత్నాన్ని అడ్డుకుని అసలు విషయం అడుగగా ఆమె జరిగిందంతా చెప్పింది. ఆమె కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించి తమ కుమార్తెకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేసారు.

ఇక వివరాల్లోకి వెళ్తే

విశాఖ జోన్ 2 ప్రాంతానికి చెందిన లా విద్యార్థిని తన సహ విద్యార్థితో ప్రేమలో పడింది. పెళ్లి చేసుకోవాలని నిర్ణయం తీసుకున్నారు. వీరిద్దరూ శరీకంగా ఒకటయ్యారు. ఆ తర్వాత దాబాగార్డెన్స్ వద్దకు ఆమెను రప్పించాడు. తన ఫ్రెండ్ రూమ్ కి తీసుకెళ్లి ఆమెతో శారీరకంగా కలిసాడు. అదే సమయంలో అక్కడికి వచ్చిన ప్రియుడి స్నేహితులు ముగ్గురు ఆమె ను బలవంతం చేసి గ్యాంగ్ రేప్ కు పాల్పడ్డారు. దీంతో ఆమె అవమాన భారంతో కృంగి పోయింది. ప్రియుడే దగ్గరుండి తన స్నేహితులతో మూకు మ్మడి అత్యాచారం చేయించడంతో ఆమె తట్టుకోలేక పోయింది. తన ప్రియుదుని నిలదీసి అడిగింది. కానీ అతను ఆమెను బెదిరించడం ప్రారంభించాడు. ఆ తర్వాత అతని స్నేహితులు తమ వద్దకు రావాలని ఆమెను బెదిరించటం ప్రారంభించారు. ఆమెతో కలిసినప్పుడు తీసిన వీడియో లను బయట పెడతామని ఆమెను బెదిరించారు. ఈ వేధింపులకు తాళలేక ఇంట్లో ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు ప్రయత్నించింది. అది గమనించిన తండ్రి ఆమె ప్రయత్నాన్ని నిలువరించి అసలు విషయం అడగడంతో ఆమె జరిగిందంతా చెప్పింది. వెంటనే కుటుంబ సభ్యులు గాజువాక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటన జరిగింది టూ టౌన్ లిమిట్స్ లో కావడంతో ఆ పోలీస్ స్టేషన్ కి రిఫర్ చేశారు. దీంతో ఆమె కుటుంబ సభ్యులు టూ టౌన్ సీఐ కి, ఏసీపీ కి పిర్యాదు చేసారు. కేసు నమోదు చేసిన పోలీసులు ఈ కేసును తీవ్రంగా పరిగణించి విచారణ చేపట్టారు. నిందితుల కోసం ముమ్మరం గా గాలింపు చేస్తున్నారు. నిందితుల్లో ముగ్గురు లా స్టూడెంట్స్ కాగా, మరో నిందితుడు వరుణ్ మోటర్స్ లో క్యాషియర్ గా పని చేస్తున్నాడు.

# ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అయిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నియోజవర్గంలో ని అభివృద్ధి కార్యక్రమాలపై చర్చ

ప్రజాభూమి, జగ్గంపేట



అమరావతిలోని సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ భేటీ అనంతరం జగ్గంపేట నియోజక వర్గంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాల వివరాలు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లారు. అదేవిధంగా నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో కూడా అభివృద్ధి కార్యక్రమాలు రోడ్లు డ్రైన్లు నిర్మించుకునేందుకు నిధులు సమకూర్చాలని ముఖ్యమంత్రి ని ఎమ్మెల్యే కోరారు. అనంతరం చంద్రబాబు సభ్యత్వ నమోదు మీద, ఎమ్మెల్సీ ఓట్లు నమోదు మీద దృష్టి పెట్టి నియోజవర్గంలో అధిక శాతం సభ్యత్వాలు,, ఎమ్మెల్సీ ఓట్లు నమోదు చేయించాలని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను ఆదేశించారు.

# అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న తుమ్మలపల్లి రమేష్

ప్రజా భూమి జగ్గంపేట

జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం గోనేడ గ్రామంలో అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న జగ్గంపేట జనసేన ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్



# ఎస్సీ ప్రజల సమస్యల పరిష్కారానికై కృషి చేస్తా

## ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లా బత్తుల అప్పారావు గార్కి ఆత్మీయ ఘన సన్మానం

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ




కాకినాడ ఎస్. అచ్చుతాపురంలో నివాసం ఉంటూ కార్యకర్త నుండి అంచు అంచులు గా ఎదిగి ఎస్సీ మాలకార్పొరేషన్ డైరెక్టర్ గా ఎన్నికైన సందర్భంగా శ్రీ కొల్లాబత్తుల అప్పారావు గారికి ఎస్. అచ్చుతాపురంలో దళిత హక్కుల పోరాట సమితి, అంబేద్కర్ యువజన సంఘం, గ్రామ ప్రజలు, భవన నిర్మాణ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆత్మీయ సన్మాన సమావేశం జరిగింది. సమావేశానికి ప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వి. మహిపాల్ రిటైర్డ్ ఈడి గారు హాజరయ్యారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న రాజకీయ పార్టీలలోనాయకులు వాళ్ళ ఆస్తుల కాపాడుకోవడం కోసం రాజకీయ పార్టీలు మారుతూ ఉంటున్నారని, కానీ కొల్లాబత్తుల అప్పారావు పార్టీ పట్ల విధేయత, వినయంతో, చిత్తశుద్ధిగా ఒకే పార్టీలో కొనసాగారని, వారిని పార్టీ గుర్తించడం పట్ల ఈరోజు ఈ కార్పొరేషన్ డైరెక్టర్ స్థాయికి ఎదిగారని ఆయన అన్నారు. నిత్యం జరిగే ఎస్సిలపై దాడులపై స్పందించాలని, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని, సమస్యలను విని వెంటనే పరిష్కరించాలని ఆయన కొనియాడారు. సన్మాన గ్రహీత ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లాబత్తుల అప్పారావు మాట్లాడుతూ పార్టీ స్థాపితం నుండి ఇప్పటివరకు సుదీర్ఘ ప్రయాణం చేశానని, ఈ ప్రయాణంలో అనేక అవమానాలు ఒత్తులు, తీవ్రత ఇబ్బందులు ఎదుర్కొన్నారని అయినా పార్టీ పట్ల గౌరవంతో పార్టీని నమ్ముకుని ముందుకు వెళ్లానని, నాపై పార్టీ కున్న విశ్వాసం తో నన్ను గుర్తించి నాకు ఈ పదే అప్పజెప్పిందని, ఇచ్చిన పదవికి చిత్తశుద్ధిగా అంకితభావంతో నిరంతరం శ్రమిస్తూ పనిచేస్తానని ఆయన అన్నారు. ఈ డైరెక్టర్ పదవికి నాకు రావడానికి సహకరించిన వారందరికీ ప్రత్యేకమైన ధన్యవాదాలు ఆయన తెలియజేశారు. అనంతరం ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ గా ఎన్నికైన కొల్లా బత్తుల అప్పారావు గారికి ఘన ఆత్మీయ సన్మానం జరిగింది. ముందుగా కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు, అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు, దళిత హక్కుల పోరాట సమితి నాయకులు భవన నిర్మాణ కార్మికులు, డ్వాక్రా సంఘాల మహిళలు, పెద్ద ఎత్తున ఆయనను సన్మానించడం జరిగింది . ఈ కార్యక్రమంలో బచ్చల చంద్రశేఖర్, కోణాల కృష్ణ, ముంజూరుపు శ్రీరాములు, ఇందులో రాజశేఖర్ రాష్ట్ర మాల సంఘాల వర్కింగ్ జేఏసీ చైర్మన్ పండు అశోక్ కుమార్, పలివేల రవి, సి కోటి అప్పలకొండ, బంగారు సత్యనారాయణ, కౌజు నెహ్రూ, బత్తుల శామ్యూల్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# అప్పుడు హామీ ఇచ్చి, ఇప్పుడు దొంగలు గా చిత్రీకరించి ముద్ర వేయడం వై సి పి నేతలకు తగునా....

## నగర పంచాయతీ వైసీపీ శ్రేణుల పై మండిపడుతున్న భవన నిర్మాణ కార్మికులు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



స్థానిక ఎన్నికలకు ముందు కొంతమంది వైసిపి నాయకులు శ్రీ విగ్నేశ్వర భవన నిర్మాణ కార్మికుల సంఘం కమ్యూనిటీ హాలు నిర్మాణానికి కృషి చేస్తామంటూ కప్పల చెరువు సమీపంలో జగనన్న కాలనీ వద్ద స్థలాన్ని కేటాయించి త్వరలో నిర్మాణానికి తోడ్పడుతామంటూ అప్పుడు హామీ ఇచ్చి ఇప్పుడు మమ్ములను దొంగలుగా చిత్రీకరించడం ఏమిటంటూ సంఘ నాయకులు ఘాటుగా నిలదీస్తున్నారు. ఇటీవల వనభోజనాల కార్యక్రమం నిర్వహించి కార్మికులకే కాకుండా గ్రామంలోని ప్రజలకు, పార్టీలకు అతీతంగా నాయకులను , పలు సంఘాలకు పిలుపు నిచ్చి వన సమారాధన కార్యక్రమం నిర్వహించిన మరుసటి రోజే మాపై వైసిపి నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తూ అధికారులకు ఫిర్యాదు చేయడం ఏమిటంటూ వారు ప్రశ్నించారు. భవన నిర్మాణ కార్మికులకు అప్పటి ప్రత్తిపాడు ఎమ్మెల్యే పర్వత శ్రీ పూర్ణచంద్ర ప్రసాద్, తదుపరి నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టిన వరుపుల సుబ్బారావుల నేతృత్వంలో జరిగిన సభలలో పలుమార్లు జగనన్న కాలనీలో మిగులు భూమిని కమ్యూనిటీ హాల్ కి ఇస్తామంటూ అదే ప్రాంగణంలో మరో సభ పెట్టి కమ్యూనిటీ హాల్ కు స్థలాన్ని కేటాయించినట్లు తెలిపిన కొంతమంది వైసిపి నాయకులు మా సంఘం పై పలువురు అధికారులకు ఫిర్యాదులు చేయడం హాస్యాస్పదమన్నారు. అలాగే ఆ స్థలంలో భవనాలను కట్టేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిపిన నాయకులు అక్కడ ఎటువంటి కట్టడాలకు సిద్ధమయ్యామో రుజువు చేయాలన్నారు. లేదంటే 15 వందల మంది కార్మికుల కుటుంబాలతో సహా ఆరోపణల చేసిన వైసీపీ నాయకుల తీరును ఎండగ డుతూ ప్రజా బహుళయంలో నిజ నిర్ధారణకు సిద్ధమవుతామంటూ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ విఘ్నేశ్వర భవన నిర్మాణ కార్మిక తాపీ పనివార్ల సంఘం అధ్యక్షుడు నందకూరి నాగ శంకర్, కార్యదర్శి పలికల శ్రీను, గౌరవ అధ్యక్షులు కర్రోతు మన్నియ్య, ఎల్లం శెట్టి రాము, బ్రహ్మాడ కొండ బాబు, పతివాడ సత్యనారాయణ, సహాయ అధ్యక్షుడు దనేడి చిన్న, గెద్ద శ్రీను, శిడగం శ్రీను,గెద్ద అప్పన్న, కిలాడి శ్రీను, కాకాడ రాజు,సామన వీరబాబు,తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కార్యాలయం టీడీపీ పార్టీ శాశ్వత సభ్యత్వ (రూ: ఒక లక్ష) నమోదు కార్యక్రమం.

ప్రజా భూమి ప్రతినిధి, ఏలూరు

తెలుగుదేశం పార్టీ శాశ్వత ప్రభుత్వాన్ని ఏలూరు పార్లమెంట్ సభ్యులు పూట్ట మహేష్ కుమార్ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వ (రూ: ఒక లక్ష) నమోదు కార్యక్రమం ఏలూరు శాంతి నగర్ 6 వ రోడ్డులోని ఏలూరు ఎంపీ కార్యాలయంలో నేడు శుక్రవారం ఉదయం 10 గంటలకు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ప్రారంభిస్తారు. కావున ఈ కార్యక్రమానికి అందరు కూడా తప్పకుండా హాజరు అవ్వాలని కోరుతున్నారు.

## నేవీ ఆయుధ కర్మాగారం పై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు సిపిఎం కార్యదర్శి దుర్గారావు



ప్రజా భూమి, జీలుగుమిల్లి

వంకవారి గూడెం పంచాయితి లో తలపెట్ట నున్న నేవీ ఆయుధ కర్మాగారాన్ని వ్యతిరేకిస్తూ 2024 నవంబర్ 23 శనివారం రోజునా అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించ నున్నట్లు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తెల్లం.దుర్గారావు ఓ ప్రకటన లో తెలిపారు.కావున ఈ సమావేశానికి మండలం లోని రాజకీయ పార్టీల నాయకులు,ప్రజా సంఘాల నాయకులు ,కార్యకర్తలు పాల్గొని భవిష్యత్ కార్యాచరణ ను ఏర్పాటు చేయు నిమిత్తం ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన గలరని పిలుపునిచ్చారు.

## క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు నాలుగు లక్షల రూపాయలు ఎల్ఓసి అందజేత



ప్రజా భూమి, జీలుగుమిల్లి

జీలుగుమిల్లి మండలం లక్ష్మీపురం గ్రామస్తురాలైన ఖంభంపాటి సత్యవతి గత కొంతకాలంగా కెన్సర్ వ్యాధి బారినపడి బాధపడుతున్నారువారికి ఆపరేషన్ చేయించుకోవడానికి సీఎం సహాయ నిధి(ఎల్ ఓ సి) ద్వారా నాలుగు లక్షల యాభై వేల రూపాయల చెక్కును పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు చేతుల మీదుగా అందజేశారు.

## సీఎం చంద్రబాబుకు మంత్రి సవిత ధన్యవాదాలు

ప్రజా భూమి,అమరావతి :

చట్టసభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ అసెంబ్లీ తీర్మానం చేయడంపై వెనుకబడిన తరగతుల సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. సీఎం చంద్రబాబునాయుడుకు, మంత్రులకు, ఎమ్మెల్యేలకు ఆయా సంఘాల నేతలు ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు గురువారం అమరావతిలోని వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో నాలుగో బ్లాక్ లో ఉన్న రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితను దుశ్శాలువతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, బీసీల అభ్యున్నతే లక్ష్యంగా అన్న ఎన్టీఆర్ టీడీపీని స్థాపించారన్నారు. వెనుబడిన తరగతులకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించారన్నారు. ఆయన స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు సాగిస్తున్నారన్నారు. పదవులు, సీట్లు కేటాయింపుల్లోనూ బీసీలకు అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. మరింత మంది బీసీలకు చట్టసభల్లో ప్రాతినిథ్యం కల్పించాలన్న ఉద్దేశంతో 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని తీర్మానం చేశారన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్ల కల్పన కృషి చేస్తామంటూ ఇచ్చిన హామీని సైతం సీఎం చంద్రబాబునాయుడు నెరవేర్చుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి డీఎం మూర్తి, బీసీ సంఘ నేతలు దేవుళ్ల మురళి, ఆదినారాయణ యాదవ్ పాల్గొన్నారు.

## తిరుమల తరహాలో తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలు

### - పంచమితీర్థానికి విస్తృతంగా ఏర్పాట్లు

### - టీటీడీ ఈవో శ్రీ జె.శ్యామలరావు

ప్రజా భూమి,తిరుపతి,

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలను నవంబరు 28 నుంచి డిసెంబర్ 6వ తేదీ వరకు వైభవంగా నిర్వహించేందుకు విస్తృతంగా ఏర్పాట్లు చేపట్టాలని టీటీడీ ఈవో శ్రీ జె.శ్యామలరావు అధికారులను ఆదేశించారు. తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనంలో గురువారం సాయంత్రం ఆయన బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై అన్ని విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ తిరుచానూరు బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టమైన పంచమి తీర్థం రోజు భక్తులకు చక్కటి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. హోల్డింగ్ పాయింట్లలో ఉండే వేచి ఉండే భక్తులకు సౌకర్యవంతంగా మంచినీరు, అల్పాహారంతో పాటు మరుగుదొడ్లను కూడా అందుబాటులో ఉంచేందుకు ముందస్తుగానే ప్రణాళిక చేసుకోవాలన్నారు. హోల్డింగ్ పాయింట్ల వద్ద అవసరమైన సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు.

ఆరోగ్యశాఖ అధికారులు పారిశుద్ధ్యం విషయంలో జాగ్రత్తలు తీసుకుని స్థానిక పంచాయతీ అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. వైద్య విభాగం అధికారులు ప్రథమ చికిత్స కేంద్రాలను, అంబులెన్సులను ఏర్పాటు చేసి అవసరమైన సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు. సెక్యూరిటీ విభాగం అధికారులు సీసీ కెమెరాలను, అవసరమైనంత సిబ్బందిని ఏర్పాటు చేసుకుని స్థానిక పోలీసులతో సమన్వయం చేసుకోవాలని ఆదేశాంచారు.

భక్తలందరికీ అన్నప్రసాదం విరివిగా అందేలా చర్యలు చేపట్టాలని అన్నారు. హిందూ ధర్మ ప్రచార పరిషత్ ద్వారా నిర్వహించే స్టేజ్ కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నాణ్యమైనవిగా ఉండాలని సూచించారు. ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో వైట్ వాష్, కలర్ పెయింటింగ్, ఫ్లెక్సీ బోర్డులు ఏర్పాటు చేయాలని చెప్పారు. ముఖ్యమైన ప్రాంతాల్లో ఆర్చిలు ఏర్పాటు చేసి హారితి పాయింట్స్ కోసం లైన్ లు, బారికేడ్లు, చైన్ లింక్ లను ఏర్పాటు చేయాలన్నారు. ఉద్యానవన విభాగం ఆధ్వర్యంలో తిరుచానూరులో ఫల, పుష్ప ప్రదర్శనను భక్తులు ఆకట్టుకునేలా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జేఈవో శ్రీ వీరబ్రహ్మం, సీవీఎస్వో శ్రీ శ్రీధర్, ఎఫ్ఏసీఏఓ శ్రీ బాలాజీ, సిఈ శ్రీ సత్యనారాయణ, డిప్యూటీ ఈవో ఈవో శ్రీ గోవింద రాజన్, ఇతర తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను వెంటనే నిర్మాణం పూర్తి చేయాలి

### - సిపిఎం పోలవరం మండల కార్యదర్శి కారం భాస్కర్



ప్రజాభూమి,బుట్టాయగూడెం.

పోలవరం సామజిక ఆరోగ్య కేంద్రం వద్ద గత ప్రభుత్వం ప్రారంభించిన పోలవరం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని సిపిఎం మండల కార్యదర్శి కారం భాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సిపిఎం పార్టీ మండల 5వ మహాసభలో గురువారం చేసిన పలు తీర్మానాలను భాస్కర్ పత్రికలకు వివరించారు. పోలవరంలో గత ప్రభుత్వం చేపట్టిన పోలవరం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను త్వరితగతిన పూర్తి చేయాలని, వైద్యసేవలు అందుబాటులో తీసుకురావాలని సూచించారు. మండల ప్రజలు ఉన్నత వైద్యం కోసం రాజమండ్రి, కాకినాడ వంటి నగరాలలోని ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్తున్నారని, పోలవరం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పూర్తి చేసి, ఈ ప్రాంత ప్రజలకు ఉన్నత వైద్యం అందించాలని కోరారు. మండల కేంద్రం పోలవరం నుంచి బోడిగూడెం మీదుగా రేపల్లెవాడ, దొండపూడి నుండి కుంకాల, పేద్రాల వరకు, చింతపల్లి నుంచి గెడ్డపల్లి వరకు ప్రధాన రహదారులు పూర్తిగా పాడై పోయాయని, కూటమి ప్రభుత్వం రోడ్ల నిర్మాణంకు నిధులు కేటాయిం చాలని డిమాండ్ చేశారు.పోలవరం ప్రాజెక్టు నిర్మాణంకు త్యాగం చేసిన నిర్వాసితులకు పూర్తి పరిహారం,పునరావాసం కల్పించాలని అన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాజెక్టు నిర్మాణంపట్ల ఉన్న శ్రద్ధ నిర్వాసితులకు పరిహారం, పునరావాసం కల్పించడంలో కరువైందన్నారు. పునరావాస కాలనీలలో కనీస సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలం అయ్యాయని విమర్శించారు.ఏజెన్సీ ప్రాంతంలో ఎల్ టి ఆర్, 1/70 చట్టాల ప్రకారం వేల ఎకరాలు గిరిజన భూములు అన్యాక్రాంతంగా గిరిజనేతరులు అనుభవిస్తు న్నారని తెలిపారు. ఏజెన్సీ చట్టాల అనుగుణంగా గిరిజనులకు ఆ భూములపై హక్కు పట్టాలు ఇవ్వాలన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు జి ఓ నెం 3 కు చట్టభద్రత కల్పించి, స్థానిక గిరిజనులకే ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించే మెగా డి ఎస్ సి తో కాకుండా ఏజెన్సీ స్పెషల్ డి ఎస్ సి ని ప్రకటించాలని కోరారు. మండలంలో డ్రైన్లు,ఇళ్ల స్థలాలు మంచినీరు, ఉపాధి హామీ పథకం వంటి పలు తీర్మానాలకు మహాసభలో ఆమోదం తెలిపారని ఆయన ప్రకటన విడుదల చేశారు.

### సిపిఎం నూతన మండల కమిటీ ఎన్నిక.....

సిపిఎం మండల 5వ మహాసభలో 10మందితో నూతన మండల కమిటీ ఎన్నుకున్నారని తెలిపారు. మండల కార్యదర్శిగా కారం భాస్కర్, కమిటీ సభ్యులుగా బొరగం భూచంద్రరావు,తామ బాలరాజు,పి ప్రగతి, ఎస్ సాయి కృష్ణ, యం చలపతిరావు, పి లక్ష్మి కుమారి,టి శాంతి, గోకూరి పాండవులు, కె.పోసిరత్నం లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు.

## ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం శుభాకాంక్షలు తెలిపిన వర్మ



ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో తెలుగుదేశం పార్టీ ఆఫీసులో మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ మత్స్యకార సోదరులతో సమావేశమై వారికీ శుభాకాంక్షలు అందజేసారు. మత్స్యకారులతో నా ప్రయాణం 23 ఏళ్ళు అని ఈ సందర్భంగా గుర్తుకు చేసారు. నేడు ప్రప్రంచ మత్స్యకారుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2014-19 సం.లో తెలుగుదేశం పార్టీ హాయాంలో మత్స్యకార గ్రామాలకు 90 శాతం సి.సి.రోడ్లు నిర్మాణం చేపట్టడం జరిగిందని, ఆడపడుచులకు కాళ్ళకి మట్టి అంటకుండా రోడ్లు అభివృద్ధి చేయడం జరిగింది. ఉప్పాడలో సుమారుగా 3 వేలు వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించి, మహిళలు గౌరవం కాపాడడం జరిగింది. హార్బర్ నిర్మాణం నిమిత్తం నిధులు విడుదల చేయడం జరిగింది రాష్ట్ర ముఖ్యమంత్రి. గౌరవ చంద్రబాబు నాయుడు కేంద్రంతో మాట్లాడి హార్బర్ కోసం 300 కోట్లు నిధులు కేటాయించడం జరిగింది. సబ్సిడీ పై సుమారుగా 1300 ఆయిల్ కార్డులు, ఒక్క పైసా ఎక్కడ అవినీతి లేకుండా ఇప్పించిన ఘనత తెలుగుదేశం పార్టీది అని అన్నారు. ఇక్కడ సముద్ర కోత ముఖ్య సమస్య, తరచూ ఉప్పాడ, కొనపాపపేట తీరప్రాంతాలు కోతకు గురవడం జరుగుతుంది.

గౌరవ చంద్రబాబు నాయుడు మత్స్యకారులకు మాట ఇవ్వడం జరిగింది జిల్లాకు వచ్చినపుడు, అదే విధంగా యువగలం పాదయాత్రలో గౌరవ లోకేష్ మాట ఇవ్వడం జరిగింది. కూటమి ఏర్పడిన తర్వాత ఎన్నికలు పర్యటనలో భాగంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి గౌరవ కొణిదల పవన్ కళ్యాణ్ ఉప్పాడ జంక్షన్ లో బహిరంగ సభలో తీరప్రాంతం కోతకు గురికాకుండా జియోట్యూబ్ ఏర్పాటు చేయాలనీ అక్కడ తెలియజేయడం జరిగింది. చివరగా ఎన్నికలు ముందు ఉప్పాడ బహిరంగ సభలో కూడా నేను, గౌరవ పవన్ కళ్యాణ్ మత్స్యకార సోదరులకు సముద్రకోత ఎట్టి పరిస్టితిలో అరికట్టాలని మాట ఇవ్వడం జరిగింది. మాట ప్రకారం పవన్ కళ్యాణ్ ఉప్పాడ సందర్శించడం జరిగింది. మత్స్యకారులకు బృతి త్వరలోనే అమలు చేయడం జరుగుతుందని, నిరుపేదలకు హౌసింగ్ పట్టాలు కావాలని కోరారు. నేను ఉన్నపుడే 100 ఎకరాలు SEZ నుండి పేదలకు ఇవ్వాలని ప్రతిపాదనలు పెట్టడం జరిగింది. ఆ స్థలాలు పిఠాపురం వారికీ చెందకుండా, ycp కాకినాడ ఎమ్మెల్యే లాక్కోవడం జరిగింది. అందులో మిగిలి ఉన్న స్థలాలను ఇప్పుడు మత్స్యకారులకు ఇవ్వడం జరుగుతుంది. కొమరిగిరి లే అవుట్ లో మిగిలి ఉన్న స్థలాలు ఉప్పాడ, అమీనాబాద్, అర్హులైన నిరుపేదలకు కేటాయించాలని గౌరవ పవన్ కళ్యాణ్ దృష్టిలో పెట్టడం జరిగింది.

గత జగన్ రెడ్డి పరిపాలనలో మత్స్యకారులకు ఏ ఒక్కరికి కూడా సహాయ సహకారాలు అందించ లేదు. . గత ప్రభుత్వం కొమరిగిరి లే అవుట్ లో మత్స్యకారులకు భాస్వామ్యం లేకుండా కాకినాడ వారికీ దారాదత్తం చేసారు. గౌరవ కలెక్టర్ వారిని కూడా మత్స్యకార సోదరులు ఇల్లు పట్టాలు కోసం వారితో పాటుగా పలు మార్లు మేము కోరడం జరిగింది.

YCP పాలనలో మత్స్యకారులకు వల, బొట్లు, ఆయిల్ ఇంజిన్ మరియు సేఫ్టీ పరికరాలు ఏమి కూడా అందించలేదు. కూటమి ప్రభుత్వంలో రావాల్సిన సదుపాయాలు అన్ని, రావాల్సిన పనిముట్లు అన్ని త్వరలోనే మత్స్యకారులకు అందుతాయి, మత్స్యకారుల బృతి త్వరలోనే కూటమి ప్రభుత్వం అమలు చేస్తుంది అని, వారికీ పూర్తీ సపోర్ట్ గా ఉంటామని హామీ ఇవ్వడం జరిగంది. దీవిస్, అరబిందో వలన వేట సమయంలో ఇబ్బందులు పడ్తున్న అవన్నీ కూడా త్వరలోనే క్లియర్ చేస్తామని, కాలుష్య రహితంగా ఉండేలా, వేట పడేలా చేసి, SEZ లో భూములు కోల్పోయిన వారి పిల్లలకు ఉద్యోగ అవకాశాలు కలిపించేలా చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మెరుగు భూషణం, చొక్కా దావీద్, సీకోటి నానాజీ, చోడిపల్లి ప్రసాద్, బాదిన నాగేశ్వర రావు, బొండు జగనాధం, కొర్ని రమణ, సనపయ్య, ఒసిపల్లి అప్పన్న, మారేష్, నాయకులు, కౌన్సిలర్స్, అలవారపు నగేష్ కోళ్ల బంగారు బాబు నల్ల శ్రీను కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వివిధ సమస్యల పై నారా లోకేష్ నీ కలిసిన రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ బొర్రా నరేష్



ప్రజాభూమి, వి.ఆర్.పురం

ఆంధ్ర ప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రివర్యులు తెలుగుదేశం పార్టీ యువ కెరటం నారా లోకేష్ ని రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ బొర్రా నరేష్ కుమార్ అమరావతి వద్ద గురువారం మర్యాదపూర్వకంగా కలిసి విలీన మండలాల ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా పోలవరం నిర్వాసిత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్య లు గురించి వివరించి, విలీన మండలాలు అయినా చింతూరు, కూనవరం, ఏటపాకా, విఆర్ పురంకు ఎంఈవో1 ఒక్కరే ఉన్నారని, నాలుగు మండలాలకు రెగ్యులర్ ఎంఈవో లను ఇవ్వాలని, ప్రభుత్వ స్కూల్ లో మధ్యాహ్న భోజన పథకం పై ప్రత్యేక దృష్టి తో చూడాలని, మా గిరిజన ప్రాంత యువత కు ఉద్యోగ కల్పన అవకాశాలు కల్పించాలని కోరారు. రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారనీ అందుకు లోకేష్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## అగ్ని బాధిత కుటుంబానికి కృష్ణార్జున ఫౌండేషన్ నిత్యావసరాలు వితరణ



ప్రజాభూమి, వి.ఆర్.పురం

కూనవరం మండలం, చూచిరేవుల గూడెం గ్రామంలో బుధవారం రాత్రి 11 గంటలకు అగ్ని ప్రమాదం సంభవించి తెల్లం ముత్తయ్య ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. ఈ విషయం తెలుసుకున్న" కృష్ణార్జున ఫౌండేషన్' అధ్యక్షుడు "కాకునూరు కృష్ణార్జునరావ్ గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ధైర్యం చెప్పి ఆ కుటుంబానికి బియ్యం, దుప్పట్లు, చాప, బకెట్, కూరగాయలు, నూనె, మొదలైన నిత్యవసర సరుకులను అందించారు. ఈ సందర్భంగా కృష్ణార్జునరావు మాట్లాడుతూ రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో ముత్తయ్య కుటుంబం సర్వం కోల్పోయిందని, వారికి జరిగిన నష్టాన్ని పూర్తి స్థాయిలో పూడ్చలేఖ పోయినా ఎంతోకొంత ఉడత సాయం అందించడం జరిగిందని, ఇలాంటి ఆపద సమయాలలో ఆదుకోవడానికి మా సంస్థ ఎప్పుడూ ముందు ఉంటదని అన్నారు. ఈ కార్యక్రమంలో నోముల అవినాష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో శాఖల వారి చేపట్టి ప్రగతి లక్ష్యాల సాధించాలి

### రెండోవ 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు తీరుపై శాఖల వారీగా సమీక్ష జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

జిల్లాలో వ్యవసాయ అనుబంధ రంగాలు, ప్రభుత్వ ప్రాధాన్యతా పనులు, సంక్షేమ శాఖల పనితీరు పై శాఖల వారిగా రెండోవ 100 రోజుల కార్యాచరణ అమలుకై నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చెయ్యాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి అధికారులను ఆదేశించారు.గురువారం స్థానిక జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో వ్యవసాయం, హార్టికల్చర్, మత్స్య శాఖ, మైక్రో ఇరిగేషన్, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, డి ఆర్ డి ఎ, తదితర శాఖల ద్వారా చేపట్టి అమలు చేస్తున్న ప్రగతి లక్ష్యాల పురోగతి పై సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ రంగంలో ప్రకృతి వ్యవసాయానికి మరింత ప్రాధాన్యత నివ్వాలన్నారు. వ్యవసాయ రంగంలో చేపట్టిన కార్యక్రమాల లక్ష్య సాధన సకాలంలో పూర్తి చేయాలన్నారు. భూసార పరీక్షలు, వరితో పాటు ఇతర అంతర పంటలను ప్రోత్సహించాలన్నారు. కౌలు రైతులను రుణాలు మంజూరు, రైతు ఆర్థిక స్థితిని మెరుగుపరచే విధంగా ఋణాల లక్ష్యల



ప్రగతిని సాధించాలన్నారు. జిల్లాలో మామిడి, అరటి, కోకో పండ్ల తొటల ప్రగతి పై సమీక్షించారు. పంచాయతీ రాజ్ శాఖ ద్వారా చేపట్టిన అంతర్గత రహదారులు, అనుసంధాన రహదారుల నిర్మాణం, నిడదవోలు పట్టెంపాలెం రహదారి అభివృద్ధికి అంచనాలు రూపొందించాలన్నారు. రోడ్లు భవనాలు శాఖ ద్వారా చేపట్టిన వివిధ పనుల పురోగతి పై సమీక్షిస్తూ జిల్లాలో రహదారుల అభివృద్ధికి గాను రు. 10 కోట్లతో 120 పనులు మంజూరు కాగా 46 పనులకు టెండర్లు ప్రక్రియ పూర్తికాగా 19 గ్రౌండ్ లెవెల్లో ఉన్నాయని , 6 పనులు పూర్తయ్యాయన్నారు. డ్రైన్స్, కల్వర్టర్స్ సంబంధించిన రు. 15 కోట్లతో 74 పనులు మంజూరు కాగా టెండర్లు ప్రక్రియలో ఉన్నట్లు తెలిపారు. అదేవిధంగా మత్స్య శాఖ, పశు సంవర్ధక శాఖ ద్వారా చేపట్టి చేస్తున్న పనుల పురోగతిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన తొలి 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక ప్రగతి చేపట్టిన పనులను, రెండోవ 100 రోజుల లక్ష్యాలను సాధించడంలో సమన్వయంతో పనిచేయాలి అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రంలో జిల్లా ముఖ్యా ప్రణాళిక అధికారి ఎల్ అప్పల కొండ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్.మాధవరావు, జిల్లా మత్స్యశాఖ అధికారి వి.కృష్ణారావు, జిల్లా మైక్రో ఇరిగేషన్ అధికారి ఏ. దుర్గెష్, జిల్లా హార్టికల్చర్ అధికారి బి . సుజాత కుమారి, డిఆర్డిఎ పిడి ఎన్విఎస్ మూర్తి, జిల్లా ఆర్ అండ్ బి అధికారి ఎస్ బి వి రెడ్డి, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
కాకినాడ

# హైస్కూల్ స్థలం ఆక్రమణ పై జనవాణిలో ఫిర్యాదు

ప్రజాభూమి, గొల్లప్రోలు



గొల్లప్రోలు మండలం దుర్గాడ గ్రామంలోని హై స్కూల్ స్థలం ఆక్రమణపై జనవాణి కార్యక్రమంలో గురువారం జనసేన జిల్లా కార్యదర్శి జ్యోతుల శ్రీనివాస ఫిర్యాదు చేశారు. జనసేనాని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ప్రతిరోజూ అమలు పర్చుతున్న జనవాణి కార్యక్రమంలో 1998వ సంవత్సరం నుండి పిఠాపురంనియోజవర్గం గొల్లప్రోలు మండలం దుర్గాడ గ్రామంలో గల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల స్థల వివాద విషయమై బుధవారం మంగళగిరి జనసేన ప్రధాన కార్యాలయంలో జరుగుతున్న జనవాణి కార్యక్రమంలో కాకినాడ పార్లమెంటు సభ్యులు తంగెళ్ల ఉదయ శ్రీనివాస్,తదితర జనసేననాయకులకు జ్యోతుల శ్రీనివాసు దుర్గాడగ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దాతలు ఉచితంగా ఇచ్చిన భూమి కబ్జా విషయమై ఫిర్యాదు చేశారు.జ్యోతుల శ వద్ద ఫిర్యాదు తీసుకున్న కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగళ్ళ ఉదయ శ్రీనివాస్ ఈ సమస్యను తక్షణమే ఉపముఖ్యమంత్రి వర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్ళి దుర్గాడ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భూమి కబ్జా సమస్యను తక్షణం పరిష్కరించడం జరుగుతుందని హామీ ఇచ్చారు.

# నిరాడంబరంగా రామలింగేశ్వర్రావు జన్మదిన వేడుకలు

## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన యనమల



ఎస్.అన్నవరం గుండెచప్పుడు పోలిశెట్టి అబ్బాయి.. .అబ్బాయి గారి రాజకీయ వారసత్వం అంది పుచ్చుకున్న అబ్బాయి పోలిశెట్టి రామ లింగేశ్వర రావు. ఎస్.అన్నవరంలో తెలుగు దేశం పార్టీకి పునర్వైభవం తెచ్చేందుకు కంకణంబద్ధుడైన రామలింగేశ్వర రావు జన్మదిన వేడుకలు నిరాడంబరంగా జరిగాయి.తెలుగుదేశంపార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు, సీనియర్ నేతలు సుర్ల లోవరాజు, చింతంనీడి అబ్బాయి, మోతుకూరి వెంకటేష్, ఇనుగంటి సత్య నారాయణ,రామలింగేశ్వరరావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రామ లింగేశ్వర రావు జన్మదినాన్ని పురస్కరించుకుని వృద్ధాశ్రమంలో కుటుంబసభ్యులుసేవా కార్యక్రమాలు నిర్వహించారు

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## - గొల్లప్రోలు ఎస్సై రామకృష్ణ

ప్రజాభూమి,గొల్లప్రోలు



సైబర్ నేరాల పట్ల విద్యార్థినీ విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని గొల్లప్రోలు ఎస్సై రామకృష్ణ సూచించారు. కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు గొల్లప్రోలు జూనియర్ కళాశాలలో గురువారం సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఎస్ఐ రామకృష్ణ మాట్లాడుతూ ఆర్థిక లావాదేవీలకు సంబంధించి సైబర్ నేరాలు అధికమవుతున్నాయని వీటి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డిజిటల్ అరెస్టులు లేవని వీటిపై వదంతులు నమ్మవద్దని తెలిపారు. ఆన్లైన్ మోసాలు, పలు రకాల నేరాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీసు సిబ్బంది, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# గొల్లప్రోలులో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజాభూమి, గొల్లప్రోలు



గొల్లప్రోలు సబ్ స్టేషన్ పరిధిలో శుక్రవారం కొన్ని గంటల పాటు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని పెద్దాపురం ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏవీఎన్ డిఎస్ ప్రభాకర్ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గొల్లప్రోలు సబ్ స్టేషన్ మరమ్మతుల్లో భాగంగా 11 కెవి పీటర్ పై గల గొల్లప్రోలు,తాటిపర్తి వాటర్ వర్క్,పిఠాపురం మండలం బి.ప్రత్తిపాడు, భోగాపురం, రాయవరం గ్రామాలలో 22వ తేదీ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. అలాగే చేబ్రోలు సబ్ స్టేషన్ పరిధిలో చేబ్రోలుతో పాటు పరిసర ప్రాంతాల గ్రామాలకు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరాలలో అంతరాయం ఏర్పడుతుందని ఈఈ పేర్కొన్నారు. మరామ్మతులు అనంతరం విద్యుత్ సరఫరాను తిరిగి పునరుద్ధరించడం జరుగుతుందన్నారు.పైన తెలిపిన ఆయా సబ్ స్టేషన్ ల పరిధిలో విద్యుత్ వినియోగదారులు తమకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# కిర్లంపూడి పోలీస్ స్టేషనుని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

ప్రజా భూమి కిర్లంపూడి



కాకినాడ జిల్లా జగ్గంపేట సర్కిల్ పరిధిలో ఉన్న కిర్లంపూడి పోలీస్ స్టేషనుని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆకస్మిక తనిఖీ చేసి, పెద్దాపురం డిఎస్పి శ్రీహరి రాజుతో కలిసి పోలీస్ స్టేషన్ వరినరాలను,భవనాన్ని గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్పి పోలీస్ స్టేషన్ కు సంబంధించిన వివిధ రికార్డులను పరిశీలించి కిర్లంపూడి ఎస్సై జి. సతీష్ కుమార్ కు పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషనుని పరిశుభ్రంగా ఉంచాలని,ప్రతి విషయాన్ని రికార్డుల యందు జాగ్రత్తగా నమోదు చేయాలని,పోలీస్ స్టేషనుకు వచ్చే వారిని మర్యాద పూర్వకముగా చూసి వారి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు ఈ సందర్భంగా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మీడియాతో మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,సామాజిక మాధ్యమాల్లో హద్దు మీరి ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.రోడ్ల ప్రమాదాల నివారణకై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని,డ్రంక్ అండ్ డ్రైవ్లో కానీ,బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి గాని పట్టుబడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జగ్గంపేట సిఐ వై ఆర్ కే శ్రీనివాస్,కిర్లంపూడి పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

# పుష్కర జలాల కోసం పోరాడుతున్న ప్రభుత్వ విప్..

## తుని మండల రైతాంగం సాగునీటి కష్టాలపై అసెంబ్లీలో యనమల దివ్య

ప్రజా భూమి తుని

మొన్న పెద్దాసుపత్రి సమస్యలు...నిన్న గంగపుత్రుల వెతలు...ఇవాళ రైతాంగం సాగునీటి కడగండ్లు.ప్రభుత్వ విప్ యనమల దివ్య తాను ప్రాతినిధ్యం వహిస్తున్న తుని నియోజవర్గ సమస్యలను అసెంబ్లీ సాక్షిగా ఏకరువు పెట్టారు.తొలి సారి అసెంబ్లీ గడపెక్కిన యనమల దివ్య ఒకే సెషన్ లో మూడు సార్లు ప్రజా సమస్యలపై తన వాణి వినిపించి సరికొత్త రికార్డు సొంతం చేసుకున్నారు.అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో మాట్లాడేందుకు యనమల దివ్య కు మూడుసార్లు అవకాశం లభించింది.వచ్చిన అవకాశాలను




రాజకీయ విమర్శలకు చోటివ్వకుండా తనను నమ్ముకున్న తుని నియోజకవర్గ ప్రజల కోసం యనమల దివ్య తునివాణిని వినిపించారు.ఇవాళ అసెంబ్లీలో పుష్కర కాల్వ పొడిగింపు, లైనింగ్ తదితర అంశాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళిన ప్రభుత్వ విప్ నియోజకవర్గ సమస్యలపై ఆరితేరినట్టే కనిపిస్తున్నారు.తన తండ్రి హయాంలో ఆవిష్కృతమైన పుష్కర కాల్వకు పుష్కర కాలం దాటినా పూర్తి స్థాయిలో రైతులకు సేద్యపు నీరు అందించ లేపోయిందని అసెంబ్లీ ముందుకు తీసుకెళ్ళిన ఎమ్మెల్యే యనమల దివ్య కాల్వ పొడిగింపు నకు భూసేకరణ చేపట్టాలని అదేవిధంగా పూడికతీత పనులు చేపట్టడంతో పాటు కాల్వ లైనింగ్ పనులు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు

# రాష్ట్ర గిరిజన కమిషన్ సభ్యులు వడిజ శంకర్ నాయక్ పర్యటన

## జిల్లా కలెక్టర్ షణ్ముఖన్ సగిలి

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

రాష్ట్ర గిరిజన కమిషన్ సభ్యులు వడిత్య శంకర్ నాయక్ కాకినాడ జిల్లాలో ఈ నెల 22, 23 తేదీలలో శంఖవరం మండలంలో వివిధ గ్రామాలలో పర్యటించ నున్నట్లు కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర గిరిజన కమిషన్ సభ్యుడు వడిత్యా శంకర్ నాయక్ జిల్లాలో ఈ నెల 22 వ తేదీ ఉదయం 7.గంటల 30 నిమిషాలకు కాకినాడ నుంచి బయలుదేరి ఉదయం 10 గంటలకు శంఖవరం మండలంలో అనుమర్తి గ్రామానికి చేరుకుంటారని, అక్కడ గిరిజన ప్రజలతో ఇంట్రాక్ట్ అవుతారు. వారి సమస్యలు తెలుసుకుంటారు. అక్కడ నుండి బయలుదేరి శంఖవరం మండలం అవేల్తి గిరిజన గ్రామం చేరుకుంటారు. అక్కడ గిరిజన ప్రజలతో ఇంట్రాక్ట్ అవుతారు. అక్కడ గిరిజన ప్రజలు సమస్యలు తెలుసుకుంటారు. భోజన విరామం తర్వాత అక్కడ నుండి బయలుదేరి శంఖవరం మండలం ఓంద్రిగుల ల గ్రామం చేరుకుంటారు. అక్కడ గిరిజనులతో ఇంట్రాక్ట్ అయ్యి గిరిజనుల సమస్యల గురించి తెలుసుకుంటారు. అక్కడ నుండి సాయంత్రం నాలుగు గంటలకు బయలుదేరి కాకినాడలోని జెఎన్టియు గెస్ట్ హౌస్ కి రాత్రి 7 గంటలకు చేరుకుంటారు. రాత్రి జేఎన్టీయూలో బస చేసి 23 వ తేదీన ఉదయం 7 గంటలకు జేఎన్ టి యు నుండి బయలుదేరి శంఖవరం మండలం షెడ్డూరు ట్రైబల్ గ్రామానికి వెళ్లి అక్కడ గిరిజనులతో మమేకమవుతారు. అక్కడ నుండి బయలుదేరి గిన్నలరం గ్రామానికి చేరుకొని అక్కడ గిరిజనులతో ఇంట్రాక్ట్ అయ్యి వారి సమస్యలను తెలుసుకుంటారు.



అనంతరం అక్కడ భోజన విరామం తర్వాత రెండు గంటలకు గిన్నలారం గిరిజన గ్రామం నుండి బయలుదేరి నాలుగు గంటలకు జేఎన్టీయూ అతిథి గృహానికి చేరుకుంటారు. సాయంత్రం నాలుగు గంటల నుండి నుండి 6 గంటల వరకు వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహిస్తారు. సాయంత్రం 6 గంటలకు జేఎన్టీయూ గెస్ట్ హౌస్ నుండి బయలుదేరి రాత్రి 10 గంటలకు విజయవాడ చేరుకుంటారని కాకినాడ కలెక్టర్ అట్టి ప్రకటనలో తెలిపారు.

# హామీలు అమలు చేయకుండా అక్రమ కేసులా

## వై సి పి నేత ముదునూరి మురళీ కృష్ణంరాజు

## ఒమ్మంగిలో రామిశెట్టి నానిని పరామర్శించి భరోసా ఇచ్చిన ముదునూరి

ప్రజా భూమి ప్రత్తిపాడు



ప్రత్తిపాడు మండల పార్టీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామిశెట్టి బుల్లి రామకృష్ణ (నాని)పై అక్రమ కేసు పెట్టారనే నేపథ్యంలో ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ నాయకులు ముదునూరి మురళీ కృష్ణంరాజు మండల వైయస్సార్సీపీ శ్రేణులతో కలిసి పరామర్శించారు.ఈ సందర్భంగా మురళీ కృష్ణంరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పపెడుతున్న అక్రమ కేసులను తీవ్రంగా ఖండిస్తున్నానని,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల మీద సోషల్ మీడియా సభ్యుల మీద, పార్టీ కార్యకర్తల మీద తప్పుడు కేసులు పెడితే సహించేది లేదని, పార్టీ పరంగా అందరికీ అండగా ఉంటానని,అందరం కలిసి తప్పుడు కేసులపై న్యాయస్థానాల్లో పోరాడుదాం అంటూ అందరికీ ధైర్యం చెప్పారు.ఈ విషయంపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని,ఆ దిశలోనే జిల్లాల వారీగా నాయకులను నియమించి అక్రమ కేసులపై దృష్టి పెట్టి పరిష్కరించాలని ఆదేశించారన్నారు.ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు బెహరా దొరబాబు, వైస్ ఎంపీపీ ఏనుగు శ్రీనివాస్ (బంకు శ్రీను),సర్పంచ్ గొనగాల అప్పలరాజు,ఎంపీటీసీలు పిల్లా చిన్నా,జువ్వల బాబులు,నాని పల్లి చంటి,మొల్లి వీరబాబు, రామన్న దొర,దాడిశెట్టి చక్రధర్,అమరాది కాశీ,కిషోర్, ముప్పిడి ఏసుబాబు,నాయకులు ముదునూరి సీతారామరాజు, దేవర లక్ష్మణ్,శెట్టి సత్తిబాబు, బొల్లు నాగేశ్వరావు,కోలా తాతబాబు,జువ్వల దొరబాబు, గదుల శివ,తదితర వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సత్య దీక్ష ప్రచారకర్త నల్లమిల్లి కృష్ణబాబు ఆధ్వర్యంలో పలు గ్రామాల్లో గ్రామోత్సవం

ప్రజా భూమి ప్రత్తిపాడు



కాకినాడ జిల్లా పత్తిపాడు మండలం ప్రత్తిపాడు ధర్మవరం, ఏలూరు, ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లి,కిర్లంపూడి మండలం జగపతినగరం,సింహాద్రిపురం గ్రామాల్లో సత్యదీక్ష ప్రచారకర్త నల్లమిల్లి కృష్ణబాబు,బిజెపి నాయకులు సింగిలిదేవి సత్తిరాజు ఆధ్వర్యంలో గ్రామోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సత్య స్వాములు,మహిళా భక్తురాళ్లు అధిక సంఖ్యలో పాల్గొని సత్యదేవుని సంకీర్తనలతో గ్రామోత్సవంలో భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు.అలాగే సత్యదీక్ష విశిష్టతను ప్రజలందరికీ తెలియజేసిన ప్రచారకర్త నల్లమిల్లి కృష్ణబాబుని సత్యస్వాములు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నల్లమల్లి కృష్ణబాబు మాట్లాడుతూ నవంబర్ 22వ తేదీన అన్నవరం రత్నగిరి కొండపై స్వామి వారి మాలాధారణ చేసిన భక్తులకి ఉచితంగా సత్యనారాయణ మూర్తి వ్రత పూజ,అనంతరం పడిపూజ కార్యక్రమం ఉంటుందని తెలియజేశారు.నవంబర్ 23 వ తేదీ మాల వితరణ కార్యక్రమం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బుద్ధ గంగాపార్వతి,దాడిశెట్టి శేషగిరి, కంద నారాయణరావు,నానపల్లి కృష్ణ,మద్దాల దేవి తదితరులు పాల్గొన్నారు.

# షిర్డీసాయి బాబా వారి ఆలయం వద్ద భారీ కార్తీక వన సమారాధన

ప్రజా భూమి కిర్లంపూడి



కిర్లంపూడి మండలం జగపతినగరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ షిర్డీసాయి బాబా ఆలయ 31వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ ప్రజల సహకారంతో భారీ కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు.ముందుగా కమిటీ సభ్యులు షిరిడి సాయిబాబా వారికి అన్న ప్రసాదాన్ని నివేదించి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ప్రతి ఏటా కార్తీకమాసంలో నిర్వహించే ఈ అన్నదాన కార్యక్రమంలో కిర్లంపూడి,చిల్లంగి, జగపతినగరం గ్రామాలతో పాటు పరిసర గ్రామాల ప్రజలు పాల్గొని బాబావారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ మహా అన్నదాన కార్యక్రమంలో కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు రాజకీయ ప్రముఖులు పాల్గొని బాబా వారిని దర్శించుకుని అన్నదాన ప్రసాదం స్వీకరించారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ మహారాష్ట్ర నుండి ఒక పరమసాధువు బాబావారి విగ్రహాన్ని తీసికొచ్చి ప్రతిష్టించినప్పటినుండి సాయిబాబా వారు విశేష పూజలు అందుకుంటున్నారని,తరువాత కమిటీ సభ్యులు గ్రామ ప్రజల సహకారంతో 1994వ సంవత్సరంలో నూతనంగా బాబా వారి ఆలయాన్ని అతి సుందరంగా నిర్మించామని తెలిపారు.గ్రామ ప్రజల సహకారంతో ప్రతి సంవత్సరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని,బాబా వారి అనుగ్రహముతో ఎటువంటి లోటుపాట్లు లేకుండా సుమారు 20000 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.వేలాది సంఖ్యలో భక్తులు అన్నదానం కార్యక్రమానికి వస్తారని,వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేసామని తెలిపారు.స్త్రీలకు ప్రత్యేకంగా కౌంటర్లు ఏర్పాటు చేశామని కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కమిటీ సభ్యులు చదలవాడ బాబి,పెంటకోట నల్లబాబు,సయ్యద్ ఆలీషా, మాసేపల్లి రవికుమార్,బుద్ధ సూరిబాబు,పాముల చంటి,పాముల వీరబాబు,నక్కా రమణ,నక్కా అప్పలరాజు, తోట శేషుబాబు,గంధం బూరి,గంధం మల్లయ్య,షేక్ మదీనా భాషా,కరణం దుర్గాప్రసాద్,గౌతు జగన్నాథ రావు,బొడ్డేటి అప్పారావులు అన్నదాన ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు.

# వైయస్సార్సీపీకి పూర్వ వైభవం తెస్తాం

## కార్యకర్తకు 5000 ఆర్థిక సహాయం అందించిన :ముదునూరి





ప్రజాభూమి శంఖవరం :

ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్సీపీ శ్రేణులను ఒకే తాటిపైకి తెచ్చి పార్టీకి మళ్లీ పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తాం, పార్టీ గెలుపే లక్ష్యంగా సమిష్టిగా కృషి చేస్తామని నియోజకవర్గ వైసిపి నేత ముదునూరి మురళీకృష్ణ రాజు అన్నారు. గురువారం అన్నవరం, పెద్ద శంకర్ల పూడి గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్తలు ముదునూరిని మర్యాదపూర్వకంగా కలుసుకోవడంతో వారితో విధంగా మాట్లాడారు. అన్నవరం గ్రామంలో వైసీపీ కార్యకర్త తాటిపాక సతీష్ ఇటీవల అనారోగ్యానికి గురి కావడంతో స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న ముదునూరి అన్నవరం వెళ్లి అనారోగ్యంతో బాధపడుతున్న కార్యకర్తను పలకరించి ఐదు వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా తనను కలిసిన నాయకులు, కార్యకర్తలతో ముదునూరి మాట్లాడుతూ, నియోజకవర్గంలో పార్టీ బలహీన పడలేదని, గత పాలకుల పనితీరుతో పార్టీ భ్రష్టు పట్టిందని, నియోజకవర్గం పార్టీకి కంచుకోట అని అన్నారు. కష్టంలో ఉన్న ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటానని, క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో కొండపల్లి అప్పారావు, దడాల సతీష్, పలివెల కొండరావు, గంపల సత్తిబాబు, వై శ్రీను, కామరాజు, తాతారావు, సునీల్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# భజన బృందాలకు రానుపోను చార్జీలతో పాటు అన్నవరం దేవస్థానం కల్పించాలి

## తిరుమల తిరుపతి దేవస్థానం అన్నమయ్య కళాక్షేత్రం పీఠాధిపతి విజయ శంకర్ స్వామి

ప్రజా భూమి అన్నవరం

అన్నవరం దేవస్థానంలో తిరుమల తిరుపతి దేవస్థానం అన్నమయ్య కళాక్షేత్రం పీఠాధిపతి విజయ శంకర్ స్వామి ఆధ్వర్యంలో కాకినాడ జిల్లాలో ఉన్న భజన చెక్కభజన కోలాటం లాంటి కళారూపాలకు అన్నవరం కొండపై ప్రదర్శనలకు అవకాశం కల్పించాలని కళాబృందాలకు రాను పోను దారి ఖర్చులు ఇవ్వాలని భజన గురువులకు పదివేల రూపాయలు గౌరవ వేతనం ఇవ్వాలని వృద్ధ కళాకారులకు 50 సంవత్సరాలకే పెన్షన్స్ అమలు చేయాలని భజన కళాకారులకు ఉచిత దర్శనం అన్న ప్రసాదం అందించాలని డిమాండ్స్ తో జిల్లావ్యాప్తంగా ఉన్న సుమారు 300 మంది కళాకారులతో సమావేశంగురువారం నిర్వహించారు. అన్నవరం దేవస్థానం ఈవో కి వినతిపత్రం ఇవ్వడానికి వెళ్ళగా ఈవో ఆఫీస్ లో లేకపోవడంతో భక్తులు పెద్ద ఎత్తున ఆఫీస్ ఎదుట బైఠాయించి నిరసన తెలియజేశారు. ఈ నేపథ్యంలో దేవస్థానం సూపర్డెంట్ వచ్చి ఈవో విజయవాడ మీటింగ్ కు వెళ్లారు ఆయన వచ్చిన వెంటనే మీ డిమాండ్స్ వారి సమక్షంలో పెట్టి ప్రభుత్వానికి తెలియజేసి పరిష్కార దిశగా కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా భజన బృందాల నాయకులు గ్రామ పెద్దలు తదితర సంఘాల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



ప్రజాభూమి
రాజమహేంద్రవరం,

## గ్రంథాలయ ముగింపు కార్యక్రమానికి ఆర్డీవో అఖిల హాజరు!

**ప్రతిభగల విజేతలకు బహుమతులు ప్రధానం.- చందమామ వాసుకి చిరుసత్కారం.**

ప్రజాభూమి, రామచంద్రపురం.



57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవ ముగింపు వేడుకలను రామచంద్రపురం పట్టణంలో డాక్టర్ చెలికాని రామారావు భవనంలో గ్రంథాలయ అధికారి దడాల వెంకటరమణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామచంద్రపురం రెవెన్యూ డివిజన్ అధికారిణి దేవరకొండ అఖిల పాల్గొన్నారు. ఈ వారోత్సవాల విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించిన వివిధ రకాల పోటీలలో విజేతలుగా నిలిచి ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. దీంతో విజేతలైన 75 మంది విద్యార్థిని విద్యార్థులకు చందమామ వాసు సౌజన్యం తో సమకూర్చిన బహు మతులను ఆర్డీవో దేవరకొండ అఖిల చేతుల మీదుగా అందజేస్తారు . ప్రతి సంవత్సరం గ్రంథాలయ వారోత్సవాలు పురస్కరించుకుని చందమామ వాసు చేస్తున్న సహకారానికి గుర్తింపుగా తిరుమలరాజు శ్రీరామ ప్రభాకర్ వర్మ (చందమామ వాసు) కి గ్రంథాలయ సిబ్బందితో పాటు పట్టణంలో పలువురు ప్రముఖులు దుస్సాలువా కప్పి గ్రంథాలయ అధికారి వెంకటరమణ ఆధ్వర్యంలో చిరు సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి ఈ గంటా శ్రీకాంత్, ఎన్ శ్రీనివాస్, రవిబాబు, ఆంజ నేయులు,గరగ ఈశ్వరరావు, పెద్దిరెడ్డి రాము, దొమ్మల పాటి సత్యనారాయణ పాల్గొన్నారు.

## కాజులూరులో శంఖారావ సభకు కరపత్రాలు పంపిణీ!

**హిందూ మహాసభకు మద్దత్తు పలకండి. కాజులూరు ప్రచార ప్రముఖ్ సలాది.**

ప్రజాభూమి ,రామచంద్రపురం.



విజయవాడలో జరిగే హైందవ శంఖారావం భారీ బహిరంగ సభకు కాజులూరు విశ్వహిందూ పరిషత్ సంఘం ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేసారు.. ఈమేరకు గురువారం శీల, అంద్రంగి, తణుకువాడ, చేదు వాడ, ఐతపూడి, పెనుమళ్ళ, తనుమళ్ళ, మంజేరు గ్రామాల్లో హైందవ శంఖారావ విశ్వహిందూ పరిషత్తు కాజులూరు మండల ప్రచార ప్రముఖ్ సలాది వీరబాబు నేతృత్వంలో కరపత్రాలు పంపిణీ కార్యక్రమం జరిగింది. మండల కేంద్రమైన కాజులూరు రెవిన్యూ మండలాన్ని ఎనిమిది గ్రామాలు కలిపి, ఒక సంఘ మండలంగా ఏర్పరిచి కార్యాచరణ ప్రారంభించారు. విశ్వహిందూ పరిషత్ సభ్యులతో 2025 జనవరి ఐదో తేదీన విజయవాడలో జరగనున్న భారీ హైందవ శంకర పలువురు కలిసి దానికి సంబంధించిన కరపత్రాలను అందజేసి విషయాన్ని వివరాలు ప్రజలకు తెలియజేశారు.కాగా 9240015333 ఈనెంబరుకి మిస్డ్ కాల్ ఇచ్చి తమ పేరు ఫోన్ నెంబరు వివరాలు తెలియజేసి విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జరుగుతున్న హిందూ మహాసభకు మద్దతు పలకాలని వీరబాబు కోరారు.

## పిఠాపురం నుండి శబరిమలకు సైకిల పై ఆధ్యాత్మిక సహస యాత్ర

పజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం నియోజక వర్గం చేబ్రోలు గ్రామం నుండి శబరిమలకు సైకిల్ పై చేబ్రోలు వాసులైన గాజుల గంగా సత్యనారాయణ ,ఉలవల నందిబాబు శంఖవరం మండలం కత్తిపూడి వాసి అయిన కుంచె కామేశ్వర రావు, గొల్లప్రోలు మండలం దుర్గాడ గ్రామ వాసి అయినా పెను బోతుల శ్రీను అను అయ్యప్పస్వాములు హరిహర సూతుడైన అయ్యప్ప స్వామి పై అచంచల భక్తి విశ్వాసాలతో పైన మయి సుప్రసిద్ధ దైవ క్షేత్రం స్వయంభు శ్రీ రాజరాజేశ్వరీ సమేత శ్రీ ఉమా కుక్కుటేశ్వర స్వామి దేవస్థానం పాదగయా మహా పుణ్యక్షేత్రానికి చేరుకుని అక్కడ స్వామి అమ్మవార్లకు కొబ్బరికాయను కొట్టి శబరిమల దాదాపు 1346 కిలోమీటర్లు 15 రోజుల పాటు సాగే అధ్యాత్మిక సహస యాత్రలు సైకిల్ పై ప్రారంభించారు. ఈ సంధ్భంగా గాజుల గంగా సత్యనారాయణ స్వామి మాట్లాడుతూ 1993 నుండి అయ్యప్ప మల దరణ చేస్తూ దీక్షను చేపట్టి ఎన్ని అవాంతరాలు ఆటంకాలు వాటిల్లిన ఆ స్వామి అనిగ్రహంచేట వాటిని దాటుకుంటూ స్వామివాన్నిధి చేరి దర్శించుకునే భాగ్యం కలిగినందుకు జన్మ జన్మలకు అయ్యప్ప భక్తి సదా కలగాలని తద్వారా జీవుడు తరించాలని స్వామి నీ వేడుకుంటున్నం అని.. ఈ స్వామి దీక్ష నియమాలు , అనిర్వచీయమైన అధ్యాత్మిక అనుభూతిని మానసిక ప్రశాంతతను చేకూరుస్తాయి అని. తాము చేపట్టే ఈ యాత్రకు కుటుంబ సభ్యులు అందించే సహాయ సహకారాలు ఎనలేనివని వారి సహకారం వల్లే ఇంతటి యాత్రను దీక్షను పూర్తి చేయగలుగుతున్నం అని తెలిపారు.

## రాష్ట్ర ముఖ్య మంత్రి దృష్టికి ప్రత్తిపాడు నియోజకవర్గ సమస్యలు

**- ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా**

ప్రజా భూమి ప్రత్తిపాడు



అసెంబ్లీ సమావేశాలు సందర్భంగా గురువారం అసెంబ్లీ లో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పాల్గొని రాష్ట్ర ముఖ్యమంత్రి చద్రబాబు నాయుడుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె నియోజకవర్గంలో సమస్యలను మరోమారు ఆయన దృష్టికి తీసుకెళ్లి అభివృద్ధికి ఆమడ దూరం లో ఉన్నప్రత్తిపాడు నియోజకవర్గం అభివృద్ధి కి సహకరించాలి అని కోరారు, గత వై సి పి పాలన లో నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేదు సరి కదా ఈ నియోజకవర్గం లో ఉన్న ఆర్ అండ్ బి రహదారులు గోతులు ఏర్పడి ప్రయాణికులకు వాహన సోదకులకు ఎన్నో ప్రమాదలకు గురి అవుతున్నారని తెలిపారు. అలాగే ఎప్పటి నుండో పెండింగ్ లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు పనులు ఇతర అభివృద్ధి పనులూ పూర్తి చేయటానికి అవసరము అయిన నిధులను మంజూరు చేయాలని ఆమె కోరారు.ఈ సందర్భంగా ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ తప్పకుండ తన సహకారం ఉంటుందని తెలిపినట్లు ఎమ్మెల్యే సత్య ప్రభ చర వాణి లో తెలిపారు.

## మత్స్యకారుల కుటుంబాల జీవనోపాధి పెంచడమే ప్రభుత్వ లక్ష్యం

**మత్స్య సంపదకు మార్కెట్ సౌకర్యం కల్పించడం జరుగుతుంది.**
**ధవలేశ్వరం కాటన్ బ్యారేజ్ వద్ద ప్రపంచ మత్స్య దినోత్సవ వేడుకలు**
**పలువురు మత్స్యకారులను ఘనంగా సన్మానించిన కలక్టర్**
**గోదావరి నదిలోకి విడుదల చేసిన 35 లక్షల చేప పిల్లలు**
**. కలెక్టర్ పి. ప్రశాంతి**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం





మత్స్యకార కుటుంబాల జీవనోపాధి ప్రమాణాలను పెంచే దిశగా వారిలో సాంకేతిక కూడిన వృత్తి నైపుణ్యాన్ని పెంచి, మత్స్య సంపదకు మార్కెట్ సౌకర్యం కల్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి పేర్కొన్నారు. గురువారం ఉదయం ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా ధవలేశ్వరం కాటన్ బ్యారేజ్ సమీపంలో కలెక్టర్ పి. ప్రశాంతి అధికారులతో కలిసి 35 లక్షల చేప పిల్లలను గోదావరి నదిలో వదిలారు.తొలుత కలెక్టర్ పి ప్రశాంతి మత్స్య కారుల సంఘాల ప్రతినిధులు, మత్స్యకారులకు, ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ మత్స్యకారుల కుటుంబాల జీవన ప్రమాణాలను పెంపొందించే దిశగా సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకునే కార్యక్రమాలను చేపట్టాలన్నది ముఖ్య ఉద్దేశమన్నారు. మత్స్య సంపద ను పెంచేందుకు మన రాష్ట్రంలో వున్న వనరులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మత్స్య సంపదను పెంపొందించే దిశగా పారిశ్రామిక అభివృద్ధి కోసం , ఆక్వా సంబంధిత పరిశ్రమలు, మత్స్య ఉత్పత్తుల ఎగుమతులు ఆధారిత వాటిపై దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. మత్స్యకారుల్లో వృత్తి నైపుణ్యం పెంచే విధంగా చర్యలు చేపట్టాలన్నారు . మత్స్యకారులు వేటాడి తీసుకొచ్చిన మత్స్య సంపదను మెరుగైన ఫలితాలు సాధించే విధంగా అప్గ్రేడ్ చేస్తూ మార్కెట్ సౌకర్యాన్ని కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి ఆయా విద్యా సంవత్సరంలో కొంత మంది విద్యార్థులకు ఆక్వా ఉత్పత్తుల పట్ల మరిన్ని మెళకువులను నేర్పాల్సిన అవశ్యకత ఉందన్నారు.

మత్స్యకారులకు అందుబాటులో ఉన్న మత్స్య శాఖా పరంగా చేపట్టిన కార్యక్రమాలు, మత్స్య అభివృద్ధిలో విద్యార్థులు, ఎడ్యుకేషన్ కమ్యూనిటీ, పరిశోధన కేంద్రాల సామర్థ్యతను పెంచుకుంటూ వెళుతున్నామన్నారు. గతంలో సహజ సిద్ధంగా మాత్రమే మత్స్యకారులు వేటాడే వారన్నారు. నేడు విడుదల చేసిన 35 లక్షల చేప పిల్లలు మరో ఆరు నెలల్లో మత్స్యకారులు వేటాడేందుకు చేపలు అందుబాటులో ఉంటుందని కలెక్టర్ తెలిపారు. మత్స్య సీడ్స్ తయారు చేసేందుకు 4, 5 నెలలు ముందు నుండే మత్స్య శాఖ చేప పిల్లల ఉత్పత్తి ప్రక్రియను ప్రారంభిస్తుందన్నారు. మత్స్య సంపదను మార్కెట్ కు అనుగుణంగా స్టోరేజ్ ప్రక్రియను ప్రారంభించాలన్నారు. మత్స్యకారుల పిల్లలు సంప్రదాయ వృత్తి పారిశ్రామిక వైపు దృష్టిని సారిస్తూ ఎదగాలన్నారు. విదేశాల్లో డ్రై ఫిష్ కు చాలా డిమాండ్ ఉందని అందుకు అనుగుణంగా మన మత్స్య ఉత్పత్తులను మార్కెట్ సామర్థ్యాన్ని పెంపొందించుకునే సోలార్ డ్రై దిశగా అవకాశాలను మెరుగుపరుచు కోవాలన్నారు. జిల్లా మత్స్యశాఖ అధికారి వి.కృష్ణారావు మాట్లాడుతూ సుస్థిరమైన మత్స్య సాగు, రోజురోజుకు తగ్గుతున్న తరుణంలో సహజ వనరుల్లో మత్స్య సంపదను ఏ విధంగా కాపాడుకోవాలనే మెలకువలు నేర్చుకోవాలి అన్నారు. రోజురోజుకు వాతావరణం లో వస్తున్న మార్పులకు అనుగుణంగా వృత్తి నైపుణ్యాన్ని పెంచుకుని నూతన సాంకేతిక మెలకువలు నేర్చుకోవడం ద్వారా మన జీవనోపాధికి అవసరమైన మత్స్య సంపదను కాపాడుకోవచ్చునని ఆయన అన్నారు. ప్రతి ఏడాది నవంబర్ 21వ తేదీన మత్స్యకారుల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పలువురు మత్స్యకారులను ఘనంగా సన్మానించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా.ఆర్ట్స్ కళాశాల ఎం ఎస్ సి ఆక్వాకల్చర్ అండ్ జూలోజి కమర్షియల్ ఆక్వాకల్చర్ విద్యార్థులు చదువు తో పాటుగా ఫీల్డ్ లో చేపపిల్లల ఉత్పత్తి మరియు పెంపకం లో శిక్షణ పొందిన 75 మంది విద్యార్థులకు ధ్రువపత్రాలను కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారి వి.కృష్ణారావు, తాహసిల్దార్ పి వి కుమార్, ఎంపీడీవో శ్రీనివాసరావు, డి ఎఫ్ సి ఎస్ ఎం.సత్తిబాబు,ఆర్ట్స్ కళాశాల ఫాకల్టీ కె. దుర్గారావు, రవితేజ, రఘువీర్, విద్యార్థులు, మత్స్యకార సంఘాలు ప్రతినిధులు, మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

## సామిల్లుకు నిప్పు పెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు!

**అగ్నికి ఆహుతైన కలప, యంత్ర సామాగ్రి.ఆలస్యంగా వెలుగుచూసిన సంఘటన.**
**లీజు దారునికి బారీ నష్టాన్ని చేకూర్చిన ఘటన.**





ప్రజాభూమి, రామచంద్రపురం.

డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం పెద్ద వంతెన వద్ద ఏరుపల్లి రోడ్డు ప్రక్కన గల సత్యసామిల్లు మంగళవారం అర్థరాత్రి గుర్తుతెలియని ఆగంతకులు నిప్పంటించి దహనానికి పాల్పడినట్లు సామిల్లు లీజుదారుడు పల్లేటి గనిరాజు ఆరోపించారు . సామిల్లుకి జరిగిన అగ్ని ప్రమాదం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా జరగలేదని ఇది ఎవరో అగంతకుల పనేనని ఈ సందర్భంగా సామిల్లు లీజుకు తీసుకున్న పల్లేటి గనిరాజు స్పష్టం చేశారు .గుర్తుతెలియని దుండగులు ఎవరో దుశ్చేర్యకు పాల్పడినట్లు ఆయన వివరించారు .అర్ధరాత్రి జరిగిన ఈ ప్రమాదం సమాచారం తెలుసుకున్న అగ్నిమాపక దళ సిబ్బంది రంగ ప్రవేశం చేసి మంటలను అదుపు చేసినట్లు బాధితుడు పేర్కొన్నాడు .తనకు ప్రతిరోజు జీవనోపాది కల్పించే సామిల్లు అగ్నికి ఆహుతి కావడంతో పల్లేటి గనిరాజు, కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతం అయ్యారు. సుమారు పది లక్షల విలువైన యంత్ర సామాగ్రి అగ్నికి ఆహుతి అయ్యిందని గనిరాజు ఆవేదన వ్యక్తం చేశారు. దహనమైన సామిల్లును పరిశీలించి ,ప్రభుత్వం సహాయం అందించి తన కుటుంబాన్ని ఆదుకోవాలని బాధితుడు గని రాజు మొరపెట్టుకుంటున్నారు. మరోవైపు రామచంద్రపురం అగ్నిమాపక, విపత్తుల నిర్వహణ అధికారి ఎస్ నాగేశ్వరరావు సామెల్లు దహనంలో నాలుగు లక్షల ఆస్తి నష్టం ఉంటుందని ధ్రువీకరించారు .కాగా అగ్ని ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదని ఆయన తెలిపారు. ఇది ఇలా ఉండగా సామిల్లు అగ్ని ప్రమాదం గురించి తెలియగానే రామచంద్రపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర తన అనుచరులతో కలసి ప్రమాద స్థలాన్ని పరిశీలించారు ఈ ఘటనపై చంద్రశేఖర్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు ఇటువంటి చర్యలకు పాల్పడిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.

## కువైట్ అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు విదేశీ వ్యవహారాల చొరవతో రూ.25 లక్షల 64 వేల పరిహారం అందించడం జరిగింది.

**ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం చెరో 10 లక్షల చొప్పున పరిహారం అందచేత**

**- కలెక్టరు పి. ప్రశాంతి**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



జూన్ 12 న కువైట్ మాంగాఫ్ సూపర్ మార్కెట్ లో జరిగిన అగ్ని ప్రమాదంలో మరణించిన జిల్లాకు ఇద్దరు వ్యక్తుల కుటుంబాలకు విదేశీ వ్యవహారాల చొరవతో ఒక్కొక్కరికి రూ.12, 64 వేలు వంతున పరిహారాన్ని అందజేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం అధ్వర్యంలో బాధిత కుటుంబాలకు చెందిన వారికి ఒక్కొక్కరికి రూ.10 లక్షలు చొప్పున పరిహారం అందజేసినట్లు తెలిపారు. గురువారం సాయంత్రం కలెక్టరు ఛాంబర్ లో బాధిత కుటుంబ సభ్యులకు రూ.12.64 లక్షల రూపాయల చెక్కులను కలెక్టరు అందచేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి జూన్ 12 వ తేదీన కువైట్ మాంగాఫ్ సూపర్ మార్కెట్ లో జరిగిన భారీ అగ్ని ప్రమాదం లో పెరవలి మండలం అన్నవరప్పాడు కు చెందిన మృతుడు మీసాల ఈశ్వరుడు సతీమణి మీసాల చిట్టి కాసులకు, ఖండవల్లి కి చెందిన మృతుడు మొల్లేటి సత్యనారాయణ సతీమణి మొల్లేటి అనంతలక్ష్మిలకు ఒకొక్కరికి రూ.12 లక్షల 64 వేల రూపాయల చొప్పున రు.25 లక్షల 28 వేలు చెక్కుల రూపంలో అంద చెయడం జరిగింది. కేంద్ర విదేశీ వ్యవహారాల చొరవతో ఆమేరకు కువైట్ ప్రభుత్వం ప్రకటించిన పరిహారం అందజేసినట్లు తెలిపారు.ఉపాధి కోసం కువైట్ కు వెళ్లి అగ్ని ప్రమాదంలో ఇద్దరు మరణించడం దురదృష్ట కరమని, వారి కుటుంబ సభ్యులకు కలెక్టరు ప్రశాంతి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ పరంగా ఇప్పటికే ఇద్దరికీ చెరో రూ.10 లక్షల పరిహారాన్ని అందజేయడం జరిగిందని తెలిపారు.

## మాజీ ముఖ్య మంత్రి జగన్మోహన్రెడ్డిని కలిసిన కౌన్సిలర్ బదిరెడ్డి గోవింద్

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం నగర పంచాయతీ మూడో వార్డు కౌన్సిలర్ బదిరెడ్డి గోవింద్ బాబు లు తాడేపల్లిలో వైసీపీ అధినేత,మాజీ ముఖ్య మంత్రి వై ఎస్ జగన్మోహన్రెడ్డి ని ఎమ్మెల్సీ అనంత బాబుతో పాటు మర్యాదపూర్వకంగా గురువారం సాయంత్రం కలిశారు.ఈ సందర్భంగా బదిరెడ్డి గోవింద్ బాబు మాట్లాడుతూ మాజీ ముఖ్య మంత్రి జగన్మోహన్రెడ్డి గోవింద్ అన్న బాగున్నావా అంటూ ఆప్యాయంగా పలకరించి ప్రత్తిపాడు నియోజకవర్గ పార్టీ పరిస్థితుల పై అడిగి తెలిసు కున్నారని,ప్రత్తిపాడు నియోజకవర్గం లో పార్టీని బలోపేతం చేసే దిశగా కృషి చేయాలని కోరినట్లు ఆయన చెప్పారు .రాబోయే రోజుల్లో పార్టీ కోసం కష్టపడ్డ నీలాంటి యువకులకు తగిన గుర్తింపు ఇస్తానని,కూటమీ ప్రభుత్వం హామీలు అమలు చేయలేక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా యాక్టివిస్టులపై అక్రమంగా కేసులు పెట్టిన వారికి అండగా నిలబడాలని ఆయన సూచించినట్లు విలేకరులతో చరవాణి లో తెలిపారు.

## ఘనంగా ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు



ప్రజా భూమి గండేపల్లి .

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య గ్రూప్ ఆఫ్ ఫార్మసి మరియు ఆదిత్య డిగ్రీ కళాశాల ఫోరెన్సిక్ గ్రంథాలయ విభాగం ఆధ్వర్యంలో గ్రంథాలయ వారోత్సవాలుఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ వారోత్సవాలలో భాగంగా పుస్తక ప్రదర్శన, క్విజ్ పోటీలు,చిత్రలేఖనం తదితర పోటీలు నిర్వహించారు. వివిధ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ,తృతీయబహుమతులను ప్రశంసాపత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఫార్మసి ప్రిన్సిపాల్ డా కె రవిశంకర్,ఆదిత్య ఫార్మసి కళాశాల ప్రిన్సిపాల్ డా డి సతీష్ కుమార్,ఫోరెన్సిక్ కళాశాల ప్రిన్సిపాల్ చవాన్,బిజినెస్ స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ భార్గవి, గ్రంథాలయ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై ఉక్కు పాదం

**పెద్దాపురం డి.ఎస్.పి శ్రీహరి రాజు.**



ప్రజా భూమి గండేపల్లి .

గండేపల్లి మండలం సూరంపాలెం ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన నిర్వహించారు అన్ని కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దాపురం డి.ఎస్.పి శ్రీహరి రాజు పాల్గొన్నారు. డి.ఎస్.పి మాట్లాడుతూ ఇకపై సైబర్ నేరాలపై ఉక్కు పాదం మోపడం జరుగుతుందని తెలిపారు. ఇటీవల సమాజంలో పెరిగిపోతున్న సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, మానవ అక్రమ రవాణా మరియు సైబర్ సెక్యూరిటీ పై వాటి నూతన పోకడలు నేర నివారణకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వైఆర్ కె శ్రీనివాసరావు, సబ్ ఇన్స్పెక్టర్ యు వి శివనాగ బాబు ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహనా మరియు వివిధ రకాల సైబర్ నేరాలు వాటి నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు అందించిన వీడియోలు మరియు సైబర్ క్రైమ్ పేపర్ పాయింట్ ప్రజెంటేషన్ లను ప్రదర్శించి సదస్సు నిర్వహించారని కళాశాల చైర్మన్ డా పరుచూరి కృష్ణారావు తెలియచేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో జరిగే వివిధ సైబర్ నేరాలకు సంబంధించిన వీడియోలను విద్యార్థినీ, విద్యార్థులకు చూపిస్తూ అవగాహన కలుగజేసారు. ఇటువంటి సైబర్ నేరాలలో చిక్కుకునే వారందరూ కూడా ఎక్కువగా విద్యావంతులు, విద్యార్థులు ఉంటున్నారని వివరిస్తూ వాటిని ఏవిధంగా ఎదుర్కోవాలో తెలియజేసారు.ఈ కార్యక్రమంలో డైరక్టర్ మేనేజ్మెంట్ ఎం వి హరనాథబాబు, వైస్ ప్రెసిడెంట్ ఎమ్ సతీష్, కె సత్యనారాయణ, జి నరేష్, పి మాచిరాజు,ఎం రాధికామణి, వై జయబాబు, వివిధ విభాగాధిపతులు, యాంటి ర్యాగింగ్ కమిటి మెంబర్లు, సీనియర్ అధ్యాపకులు, కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో బిసి బాలుర హాస్టళ్ తనిఖీ



ప్రజాభూమి మార్కాపురం

అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక బిసి బాలుర హాస్టళ్ నందు మండల న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ముఖ్య అతిధిగా మార్కాపురం అడిషనల్ జిల్లా జడ్జీ ఎం.సుధారాణి ప్రసంగిస్తూ విద్యార్థులు జీవితంలో ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ లక్ష్య సాధన దిశగా కృషి చేయాలని, ఆంగ్లంలో మాట్లాడటం సాధన చేస్తు ఉండాలని, విద్యార్థులకు సమస్యలు ఉంటే న్యాయ సేవ సంస్థ దృష్టికి తేవాలని సూచించారు. అనంతరం హాస్టల్ ను పర్యవేక్షిస్తూ హాస్టల్ నందు వంట మనిషి లేరని, వ్యక్తిగత పరిశుభ్రత కొరవడిందని, బిల్డింగ్ పాతబడిందని, నూతన బిల్డింగ్ అయితే ఇంకా విద్యార్థులకు నివాసం కలిగించవచ్చని న్యాయమూర్తి భావించడం జరిగింది. ఈ కార్యక్రమంలో న్యాయ సేవ సహాయ న్యాయ వాది మొగల్ అన్వర్ బేగ్, ఎల్ సి ఓ అనిల్ రాజు,ఎం ఎల్ ఎస్సీ లూకా, డి వి ఎం సి సభ్యులు గురవయ్య, హాస్టళ్ వార్డెన్ ఏడుకొండలు పాల్గొన్నారు.

## ఏపీ సైబర్ నెట్ రాష్ట్ర చైర్మన్ జీవి రెడ్డిని కలసి న బిజెపి ఇంచార్జ్ పివి కృష్ణారావు



ప్రజా భూమి మార్కాపురం

విజయవాడలోని ఏపీ ఫైబర్ నెట్ రాష్ట్ర కార్యాలయంలో చైర్మన్ జీవీ రెడ్డి ని మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గ బిజెపి ఇంచార్జి పీవి కృష్ణారావు కలిసి మార్కాపురం డివిజన్లో ఏపీ ఫైబర్ నెట్ సేవలు త్వర గాపనులు ప్రారంభించాల నీ ప్రజలు.ఆశగా.ఎదురుచూస్తున్నారని గతంలో మంత్రి లోకేష్ అన్ని పట్టణాలలో నెట్ సేవలను అందుబాటులోకి తెస్తామని చెప్పియున్నారు ఆ విషయాన్ని గుర్తు చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు ఓబీసీ మార్చ నాయకులు కోటపాటి రాజా శ్రీకాంత్ బీజేవైఎం నాయకులు సతీష్ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి చిత్తూరు జిల్లా అండర్ 14 త్రో బాల్ పోటీలు



ప్రజా భూమి, రామచంద్రపురం

ఉమ్మడి చిత్తూరు జిల్లా అండర్ 14 బాలుర బాలికల త్రో బాల్ ఎంపిక పోటీలను చిత్తూరు పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి జెడి జగన్ రామచంద్రాపురం మండలంలో ప్రారంభించారు. విద్యార్థులు చదువుతోపాటు పోటీల్లో కూడా ముందుండాలన్నారు. తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలం నేత కుప్పం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఉమ్మడి చిత్తూరు జిల్లా అండర్ 14 బాలుర బాలికల త్రో బాల్ ఎంపిక పోటీలను చిత్తూరు పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి జె.డి జగన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడి జగన్ మాట్లాడుతూ విద్యార్థులు చదువులలో ఎంత శ్రద్ధ చూపిస్తారో అలాగే ఆటల పోటీల్లో కూడా శ్రద్ధ చూపించాలన్నారు. ఈ పోటీలలో ఎంపికైన బాలురు బాలికలు ఈనెల 28 ,29వ తేదీ పూతలపట్టులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారన్నారు. మండల ఎంఈఓ, జిల్లాస్థాయి లోని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్తీక మాసం పుణ్యస్నానాలు



ప్రజా భూమి, రామచంద్రపురం

కార్తీకమాసం పురస్కరించుకొని ఏకవీర సేవ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీ ప్రతాప్ స్వామిజీ రామచంద్రాపురం మండలం లోని పవిత్రమైన నాం కాలువల్లో పుణ్య స్నానాలు ఆచరించి దీపారాధన చేశారు. తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలం నెన్నూరు పంచాయతీలో ఉన్న పవిత్రమైన నాం కాలువల్లో శ్రీ ప్రతాప్ స్వామీజీ కార్తీక మాసం పురస్కరించుకుని గురువారం ఉదయం పుణ్యస్నానాలు ఆచరించారు అనంతరం కాలువలో దీపారాధన చేశారు. ఈ సందర్భంగా ప్రతాప్ స్వామి మాట్లాడుతూ అన్ని మాసాల్లోకల్లా కార్తీక మాసం శివ కేశవులకు ఎంతో ప్రీతికరమైన మాసం అన్నారు. ఈ మాసంలో పారే నీలలో స్నానం ఆచరిస్తే ఎంతో పుణ్యఫలం ప్రాప్తిస్తుంది అన్నారు. సాక్షాత్తు కలియుగ దైవం శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారు పద్మావతి అమ్మవారిని పరిణయం ఆడి ముక్కోటి వద్దకు వెళ్ళుచు ఈ పవిత్రమైన నాం కాలువల్లో స్నానం ఆచరించి తిరునామం తీసుకున్నారు. అటువంటి ఈ యెక్క పుణ్య ప్రదేశంలో ఈరోజు స్నానం ఆచరించడం ఎంతో సంతోషకరం అన్నారు.

## శ్రీకోదండ రామాలయంను సందర్శించిన టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాష్ రెడ్డి



ప్రజాభూమి,చంద్రగిరి:

చంద్రగిరి పట్టణంలో ఉన్న అతి పురాతనమైన శ్రీ కోదండ రామాలయంను గురువారం ఉదయం టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాష్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా స్థానికులతో, అర్చకులతో ఆలయ అభివృద్ధి గురించి చర్చించారు. శ్రీకోదండ రాముల వారి కళ్యాణ వేదికను నిర్మించడానికి కృషి చేస్తానన్నారు.అలాగే గాలి గోపురం, కోనేరు, వాహన మండపం, భక్తుల కోసం ఉచిత బస్ సౌకర్యం కల్పించడానికి ప్రయత్నిస్తామన్నారు.వకుళమాత, ముక్కోటి, శ్రీకోదండ రామాలయం కలుపుతూ టెంపుల్ కారిడార్ ఏర్పాటు గురించి సాధ్యా సాధ్యాలను పరిశీలిస్తామన్నారు. శ్రీవారిమెట్టు నడక మార్గంలో భక్తుల విశ్రాంతి కోసం శ్రీవారి సదన్ ఏర్పాటు చేస్తామన్నారు.టీటీడీ బోర్డు మీటింగ్ లో పైసమస్యలను ప్రస్తావించి పరిష్కారానికి కృషి చేస్తానని భాను ప్రకాష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి యుగంధర్ రెడ్డి, శ్రీ మూలస్థాన ఎల్లమ్మ దేవస్థానం చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 26 న జరిగే సంయుక్త కిసాన్ మోర్చా మహా ధర్నాను జయప్రదం చేయండి.

ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఈనెల 26 న కలెక్టరేట్ వద్ద జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని ఏపీ రైతు, వ్యవసాయ కార్మిక, గిరిజన,వృత్తి సామాజిక సంఘాల సమన్వయ సమితి కన్వీనర్ చుండూరి రంగారావు ప్రజలకు పిలుపు నిచ్చారు. ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దుగ్గెంపూడి తిరుపతిరెడ్డి, మార్కాపురం నియోజకవర్గ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పీవీ కొండయ్యలు అధ్యక్షతన గురువారం సాయంత్రం పూల సుబ్బయ్య భవన్లో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ పన్నులు కట్టేది పేద ప్రజలు కాగా, ప్రభుత్వం కార్పొరేటర్ శక్తులకు భారీగా బ్యాంకు రుణాలు దోచిపెడుతున్నాయని విమర్శించారు. నష్టాల్లో ఉన్న రైతులకు రుణమాఫీ చేయలేని పాలకవర్గాలు మరో వైపు బహుళ జాతి కంపెనీలకు లక్షల కోట్ల రూపా



యలను రుణమాఫీ చేస్తుందని తీవ్రంగా విమర్శిం చారు. పాలక వర్గాలు తప్పుడు విధానాలను మార్చుకోవాలని కోరుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించేందుకే 26 న మహా ధర్నా చేపడుతున్నట్లు అన్నారు. రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు, ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి ధర్నాను జయప్రదం చేయాలని రంగా రావు పిలుపునిచ్చారు. ఏపీ రైతు సంఘం ప్రధాన కార్యదర్శులు కే. వీరారెడ్డి, పమిడి వెంకట్రావు లు మాట్లాడుతూ ఢిల్లీలో ఏడాది పాటు నిర్వహించిన రైతు ఉద్యమంతో మోడీ ప్రభుత్వం దిగి వచ్చి, మూడు నల్లచట్టాలనుఉపసంహరించుకుందని పేర్కొన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తిచేయుటలో పాలక వర్గం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మార్కాపురం నియోజకవర్గ కార్యదర్శి అందే నాసరయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మబాల నాగయ్య, జిల్లా రైతు కూలీ సంఘం ఉపాధ్యక్షులు కొండారెడ్డి వెంకటేశ్వర రెడ్డి, సిఐటియు జిల్లా కార్యదర్శి డి కె ఎం రఫీ, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్ కె.ఖాసిం, నాయకులు సిహెచ్ వీరయ్య, కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారులకు అన్ని విధాల చేయూతను అందిస్తాం: మత్స్య రంగాన్ని మరింత అభివృద్ధి చేస్తాం

**అధికారంలోకి రాగానే 217 జీవోను రద్దు చేశాం**

**గత ప్రభుత్వ బకాయిలు మూడున్నర కోట్లు, డీజిల్ సబ్సిడీ రూ.34 కోట్లు విడుదల చేశాం**

**మత్స్యకారులకు ఇచ్చిన ప్రతి మాట నిలబెట్టుకుంటాం**

**మత్స్య శాఖ మంత్రి కే. అచ్చెన్నాయుడు**

ప్రజా భూమి విజయవాడ,

మత్స్యకారులకు మెరుగైన జీవనోపాధి అవకాశాల కోసం సుస్థిరమైన మత్స్య రంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశు సంవర్ధక, పాడి అభివృద్ధి, మత్స్య శాఖ ల మంత్రి కే. అచ్చెన్నాయుడు తెలిపారు. ప్రపంచ మత్స్య దినోత్సవ వేడుకలు–2024 సందర్భంగా తుమ్మలపల్లి కళా క్షేత్రంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి అచ్చెన్నాయుడు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మత్స్యకారులకు మెరుగైన జీవనోపాధి, భద్రత కోసం మత్స్య రంగంలో ఎదురవుతునన క్లిష్టమైన సమస్యలకు పరిష్కారాలను కనుగొనడానికి ప్రతి ఏటా నవంబర్ 21 న ప్రపంచ మత్స్య దినోత్సవాన్ని జరుపుతున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సుదీర్ఘ తీర ప్రాంతం 1020 కిమీ, 2.26 లక్షల హెక్టార్ల ఆక్వా కల్చర్ అనేక నీటి వనరులను కలిగి ఉందన్నారు. దేశంలో 75 శాతం కంటే ఎక్కువ కల్చర్ రొయ్యలను ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని, భారతదేశం యెక్క ఆక్వా హబ్ గా నిలుస్తుందన్నారు.
ఆక్వా రంగానికి ప్రభుత్వం నుంచి సహాయ సహకారాలు అందిస్తే రాష్ట్రానికి అత్యధిక ఆదాయం వస్తుందన్నారు. దశాబ్దాల నుంచి మత్స్యకారులకు స్వర్గీయ ముఖ్యమంత్రి ఎన్.టీ.రామారావు అండగా నిలుస్తున్నారని, ఆ వరవడిని



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కొనసాగిస్తున్నారన్నారు. మత్స్యకారులకు రాజకీయంగా ప్రముఖ స్థానం కల్పించడమే కాకుండా వారికి ఆర్థికంగా అండగా నిలుస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో ఉన్న నాయకులు మత్స్యకారులను పట్టించుకున్న పాపాన పోలేదని కేంద్రం నుంచి నిధులను కూడా పొందలేకపోయారన్నారు. అంతేకాకుండా 217 జీవో ను తెచ్చి వారి జీవితాలను అంధకారంలోకి నెట్టేరన్నారు. కేరళ రాష్ట్రంలో మాదిరిగా ప్రతి 30 కిలోమీటర్ కు ఒక హార్బర్ కాని ఒక జెట్టీ కాని ఫిష్ ల్యాండింగ్ సెంటర్ ఉండే విధంగా చర్యలు తీసుకుంటే మత్స్యకారులకు మేలు కలుగుతుందన్నారు. 2014–19 లో ఇచ్చిన విధంగా వేట సమయంలో చనిపోయిన వారికి రూ. 5 లక్షలు ఇచ్చేవారమని, గత ప్రభుత్వ సమయంలో చనిపోయిన వారిలో కొద్దిమందికి మాత్రమే చెల్లించి మిగతా వారికి చెల్లించలేదన్నారు. ఆ బకాయిలు మూడున్నర కోట్లు, డీజిల్ సబ్సిడీ రూ. 34 కోట్లు అధికారంలోకి రాగానే మా ప్రభుత్వం నిధులు విడుదల చేసిందన్నారు. జోన్, నాన్–జోన్ అనే తేడా లేకుండా అందరికీ విద్యుత్ సబ్సిడీ అందిస్తామన్నారు. మత్స్యకారులకు ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటా మన్నారు. సముద్రంలో వేటకు వెళ్లే బోట్ కు ట్రాన్స్ పాండర్స్ బిగిస్తే చేపలు ఎక్కడ ఉన్నదీ, తుపానుల తీవ్రత, అకాల వర్షాలు తెలుస్తాయని, ఇప్పటికే 4,500 బోట్లకు ట్రాన్స్ పాండర్స్ ఏర్పాటు చేశామని.. రాష్ట్రంలో 30,000 బోట్లకు కూడా వాటిని ఏర్పాటు చేస్తామన్నారు.
ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడతూ దేశంలో 1997 నుండి ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని, భవిష్యత్ తరాలకు ఈ సంప్రదాయాన్ని అందించేలా రాష్ట్రంలో కూడా నిర్వహిస్తున్నామన్నారు. మత్స్యకారులకు అనేక పథకాలు అందుబాటులో ఉన్నాయని, చాలా పథకాలు ప్రచారంలోకి రావటంలేదన్నారు. మత్స్యకారులకు రూ. 750 కోట్లు బడ్జెట్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు కేటాయించారన్నారు. వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు చెల్లించే భృతిని మా నాయకుడు తీసుకొచ్చారన్నారు. జీవో 217 మత్స్యకారుల జీవితాలను అంధకారంలోకి నెట్టిందని...దానికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా అనేక పోరాటాల చేశామని.. అప్పుడు ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి రాగానే ఆ జీవోను రద్దు చేశామన్నారు. కాకినాడ శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) గత ప్రభుత్వంలో మత్స్యకారులు ఎన్నో ఇబ్బందులు పడ్డారని.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆ ఇబ్బందులు తొలగిపోయాయన్నారు. 217 జీవోకు వ్యతిరేకంగా పోరాడిన సమయంలో చంద్రబాబు నాయుడు మాకు అండగా నిలబడ్డారని.. అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం ఆ జీవోను రద్దు చేశారన్నారు.
జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. తొలుత ఆక్వా ఉత్పత్తులపై ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ను మంత్రులు తిలకించారు. మత్స్యకార రంగంలో విశిష్ట సేవలు అందించిన వారికి అవార్డులతో సత్కరించారు కార్యక్రమంలో శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు, ఏపీ పారిశ్రామిక మౌలిక కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ మంతెన రామరాజు, అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ మరియు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు, ఏపీ రాష్ట్ర ఆక్వా కల్చర్ అభివృద్ధి సాధికార సంస్థ కో వైఎస్ చైర్మన్ ఆనం వెంకట రమణ రెడ్డి, రాష్ట్ర పశు సంవర్ధక పాడి అభివృద్ధి మరియు మత్స్య శాఖ కార్యదర్శి ఎం.ఎం. నాయక్, మత్స్యశాక కమిషనర్ టి. డోలా శంకర్, వివిధ మత్స్యకార సంఘాల ప్రతినిధులు తదితరలు పాల్గొన్నారు.

## పటిష్టమైన శాంతిభద్రతలు ఉంటేనే రాష్ట్రానికి పెట్టుబడులు:పెట్టుబడులతోనే యువతకు ఉద్యోగాలు

**గంజాయిపై గత ప్రభుత్వం ఒక్కసారీ సమీక్ష చేయలేదు**

**నాడు దేశంలో ఎక్కడ గంజాయి, డ్రగ్స్ పట్టుబడ్డా మూలాలు ఏపీలోనే ఉండేవి**

**తల్లి, చెల్లిపై చెప్పలేని భాషలో పోస్టులు పెట్టిన వారిని జగన్ వెనకేసుకొస్తున్నారు**

**రాష్ట్రంలో నేషనల్ ఫోరెన్సిక్ సైన్స్ క్యాంపస్ ఏర్పాటు**

**ల్యాండ్ మాఫియాను ప్రోత్సహించేందుకే గత ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చింది**

**భూ అక్రమాలకు ఎవరు పాల్పడినా జైలుకు పంపుతాం**

**-అసెంబ్లీలో సీఎం చంద్రబాబు నాయుడు ప్రసంగం**

అమరావతి

ఏ దేశంలోనైనా, రాష్ట్రంలోనైనా శాంతి భద్రతలు ఉంటేనే అభివృద్ధి జరుగుతుంది. ప్రజలకు ప్రశాంతత ఉంటుంది. భయపడుతూ బతికితే అభివృద్ధి జరగదు. పరిశ్రమలు వస్తే ఉద్యోగాలు వస్తాయి...పరిశ్రమలు రావాలంటే పెట్టుబడులు రావాలి. ప్రశాంతమైన వాతావరణం రావాలంటే పటిష్టమైన చర్యలు, చట్టాలు అవసరం. గతంలో ఇంతకంటే కష్టమైన పరిస్థితులు చూశాను. హైదరాబాద్ లో విద్వేషాలు, మత కలహాలు, సీమలో ఫ్యాక్షన్, విజయవాడలో రౌడీయిజం ఉండేది. రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉంటే తప్ప పెట్టుబడులు రావని ఆలోచించి మనతన బేధం లేకుండా ఫ్యాక్షన్ అణచివేశాం. రాష్ట్రంలో వారసత్వంగా కొన్ని సమస్యలు వచ్చాయి. గత ఐదేళ్లు దేశంలో ఎక్కడ గంజాయి దొరికినా చిరునామాగా ఏపీ పేరు వచ్చింది. ముంద్రా పోర్టుకు ఏపీ అడ్రస్ తో డ్రగ్స్ వచ్చాయి.
దీనిపై నిరసన తెలిపితే టీడీపీ కార్యాలయంపై దాడి చేశారు. గంజాయిపై ఏనాడూ సమీక్ష చేయకపోవడంతో గంజాయి బ్యాచ్ కు స్వేచ్ఛవచ్చి విచ్చలవిడిగా పండించేవారు, అమ్మేవాళ్లు పెరిగారు. గంజాయి తీసుకున్న వారికి తల్లి, చెల్లికి వ్యత్యాసం తెలీదు. ఏ నేరం జరిగినా గంజాయి మత్తులోనే చేస్తున్నారు. కాలేజీ పరిసరాల్లోకి కూడా గంజాయి వెళ్లింది. గంజాయి, డ్రగ్స్ కు అలవాటు పడిన వారిని మార్చాలంటే కష్టమవుతుంది...ఇదొక దురదృష్టకర పరిణామం.
సోషల్ మీడియాలో అనుచిత భాషతో పోస్టులు పెడుతున్నారు. ఎప్పుడు ఎవరిపై ఏ ఆర్టికల్ వస్తుందో తెలీదు.



తల్లి, చెల్లిపై అసభ్య పదజాలంతో పోస్టులు పెట్టిన వారిని జగన్ ప్రోత్సహించారు. వర్రా రవీందర్ రెడ్డి....ఇతనొక నేరస్తుడు. షర్మిల రాజశేఖర్ రెడ్డి బిడ్డకాదు విజయమ్మ బిడ్డ మాత్రమే అని పోస్టులు పెట్టాడు. ఇంకా నోటితో చెప్పలేని భాషతో పోస్టులు పెట్టాడు. ఇలాంటి దారుణమైన పోస్టులు పెట్టిన వ్యక్తిని సమర్థిస్తూ...అతని పేరుతో తప్పుడు పోస్టులు పెట్టారని వెనకేసుకొచ్చాడు.
వర్రా రవీందర్ రెడ్డి పోస్టుల వెనక అవినాష్ రెడ్డి, అతని పీఏ ఉన్నారని, అరెస్టు చేయాలని షర్మిల కోరింది. తనపై అసభ్యంగా పోస్టులు పెట్టారని బాధితురాలే చెప్తుంటే ఇంకా సమర్థిస్తున్నారు.
దళిత మహిళ, హోంమంత్రి అనిత వ్యక్తిత్వ హననానికి పాల్పడ్డారు. డీజీపీ, ఉపముఖ్యమంత్రి అంటే లెక్కలేకుండా ప్రవర్తించారు.
పవన్ కళ్యాణ్ పై పెట్టిన పోస్టులు చూస్తే మనసు వికలమవుతుంది..బాధ కలుగుతుంది. ప్రజలకు సేవ చేయాలని వచ్చి అవమానాలు పడటం ఏంటని వారు బాధపడుతున్నారు.
వాళ్లే తెలివిగలవాళ్లు, ఆటలు సాగుతాయని అనుకుంటున్నారు. ఇక ఎవరైనా ఆడబిడ్డల జోలికొస్తే ఏం చేయాలో చేసి చూపిస్తా. పటిష్ట చట్టాలు తెచ్చి నేరస్తుల గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తాం.
భూమి సమస్య చాలా సున్నితమైంది. తల్లీబిడ్డకు ఉన్న సంబంధమే భూమికి, యజమానికి ఉంటుంది. రెండు సెంట్ల భూమి కోసం ఎన్నో పోరాటాలు చేసిన సందర్భాలు చూశాం.
ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండా ల్యాండ్ మాఫియాను ప్రోత్సహించేందుకు గత ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చింది.
2023 జీవో నంబర్ 512 ద్వారా ఈ చట్టం తెచ్చారు. ఈ చట్టం ఒక కుట్ర...రాజ్యాంగ విరుద్ధం. దీంతో మోసాలకు అక్రమాలకు తెరతీశారు. జ్యుడిషియల్ అధికారాలు తొలగించారు.
సెక్షన్ 38 ప్రకారం సివిల్ జడ్జి అధికారాలను రెవెన్యూ అధికారులకు ఇచ్చారు. ఎవరినైనా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అధికారిగా పెట్టుకునేలా చట్టంలో పేర్కొన్నారు.
అంటే సాక్షిలో పని చేసే గుమస్తాలను అధికారులుగా పెట్టాలని చూశారు. రెవెన్యూ రికార్డులో పేరు మార్పు చేయాలంటే ఆ యజమానికి నోటీసు కూడా ఇవ్వడానికి అవకాశం లేకుండా నేరుగా హైకోర్టులో తేల్చుకునేలా చేశారు. సామాన్యులు కోర్టులు చుట్టూ తిరగగలరా? టైటిల్ రిజిస్ట్రేషన్ అధికారిగా ఎవరి నైనా నియమించుకోవచ్చని పేర్కొన్నారు. ఇవన్నీ చూశాక సీఎంగా బాధ్యతలు చేపట్టిన వెంటనే ల్యాండ్ టైట్లింగ్ చట్టాన్ని రద్దు చేశాం. నాకు వచ్చే వినతుల్లో ఎక్కువ శాతం భూ సమస్యలకు సంబంధించినవే. అందుకే కఠినమైన చట్టాన్ని తెస్తున్నాం. అన్ని రాష్ట్రాల్లో అధ్యయనం చేశాక యాంటీ ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ తెచ్చాం. ఎక్కడ భూమి కబ్జా చేసినా ఈ చట్టం అమలవుతుంది. భూమి కబ్జాకు ప్రయత్నించినా బెదిరించినా ఈ చట్టం ప్రకారం శిక్షిస్తాం. ల్యాండ్ కబ్జా చేయలేదని వారే నిరూపించుకోవాలి. ల్యాండ్ గ్రాబింగ్ చేస్తే బయటకు కూడా రాలేరు. అక్రమాలకు పాల్పడ్డారని తెలిస్తే భూమి పోవడంతో పాటు, చట్ట ప్రకారం జైలుకు కూడా వెళతారు.
పబ్లిక్ ప్రాసిక్యూటర్ ను కూడా ఏర్పాటు చేస్తాం. పీడీ యాక్టుకు కూడా పదును పెడుతున్నాం. పకడ్బందీగా చట్టం ఉంటేనే అక్రమదారులు భయపడతారు.
భూ ఆక్రమణలకు పాల్పడ్డవారిని 6 నెలల్లోనే శిక్షిస్తాం. కల్తీ విత్తనాలు అమ్మినా, ఇసుక అక్రమాలకు పాల్పడినా, బియ్యం మాఫియాకు పాల్పడిన వారిపై పీడీ యాక్ట్ అమలు చేస్తాం. రాజకీయ ముసుగులో నేరాలు చేయాలని చూస్తే ముసుగు తీసి నేరస్తులుగా చూపిస్తా. మేము తప్పులు చేస్తే చెప్పండి...విని సరిచేసుకుంటాం. ఇష్టానుసారంగా ప్రవర్తిస్తే ఆటలు సాగవు.
మృగాల కంటే హీనంగా కొందరు ప్రవర్తిస్తున్నారు. ఇలాంటివి చూసినప్పుడు ఏం చేయాలన్నా చట్టం కట్టేస్తోంది. ఇలాంటి వారిని సమాజం ఛీ కొట్టేలా చేయాలి....ప్రజల నుండి దూరం చేయాలి.
పోలీసులు వచ్చే లోపే తిరుగుబాటు చేసి నీచులను కొట్టాలి. ప్రభుత్వం చేసే ప్రయత్నాలను ప్రజలు అర్థం చేసుకుని సహకరించాలి.

# పెళ్లి చేసుకోవాలా? వద్దా?



ప్రభాస్ పెళ్లెప్పుడు? అభిమానులకు ఇదొక మిలియన్ డాలర్ల ప్రశ్న. ఆ శుభవార్త చెబితే విని ఆనందిద్దామని ఆయన ఫ్యాన్స్ కొన్నేళ్ల నుంచి ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ఇటీవల బాలకృష్ణ అన్‌స్టాపబుల్ షోలో పాల్గొన్న ప్రభాస్‌కు ఇదే ప్రశ్న ఎదురు కాగా.. 'సల్మాన్‌ఖాన్ నాకు స్ఫూర్తి. ఆయన పెళ్లి తర్వాతే నా పెళ్లి' అంటూ నవ్వుతూ సమాధానమిచ్చాడు. తాజాగా ఓ టీవీ ఛానల్ షోలో పాల్గొన్న ప్రభాస్ పెళ్లి గురించి ఆసక్తికరంగా మాట్లాడారు. ఇదే వేదికలో సీతారామశాస్త్రి రాసిన పెళ్లి పాటల గురించి ప్రస్తావించారు. ''మనీ' సినిమాలో 'భద్రం బీకేర్‌ఫుల్ బ్రదరూ..' రాసింది సీతారామశాస్త్రిగారే. ఆ పాటలో పెళ్లొద్దని చెప్పారు. ఆ తర్వాత చాలా సినిమాల్లో పెళ్లి గొప్పతనాన్ని వర్ణిస్తూ అద్భుతమైన పాటలు రాశారు. ఇప్పుడు నేను పెళ్లి చేసుకోవాలా? వద్దా?' అంటూ నవ్వుతూ సమాధానమిచ్చారు. 'చక్రం' సినిమాలోని 'జగమంత కుటుంబం' పాట తెలుగు సినిమా చరిత్రలో ఓ గొప్ప పాట అని, ఆ పాటలోని సాహిత్యం తెలుసుకొని ఆశ్చర్యపోయానని ప్రభాస్ పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రభాస్ 'రాజా సాబ్' 'సలార్-2' 'స్పిరిట్' 'ఫౌజీ' 'కల్కి 2' చిత్రాలతో బిజీగా ఉన్నారు.

### జపాన్‌లో 'కల్కి'

ప్రభాస్ 'కల్కి 2898ఏడీ' చిత్రం ఈ ఏడాది బ్లాక్‌బస్టర్స్‌లో ఒకటిగా నిలిచింది. వరల్డ్‌వైడ్‌గా 1200కోట్లకుపైగా వసూళ్లను సాధించింది. జనవరి 3న ఈ చిత్రాన్ని జపాన్‌లో విడుదల చేయబోతున్నారు. అక్కడ జరిగే షోగాట్సు ఫెస్టివల్ సందర్భంగా 'కల్కి' రిలీజ్ కానుంది. భారతీయ పురాణాలు, సైన్స్ ఫిక్షన్ మిళితం చేసిన ఈ కథ జపాన్ ప్రేక్షకుల్ని కూడా మెప్పిస్తుందని చిత్ర బృందం ఆశాభావం వ్యక్తం చేసింది.

# అమ్మను కావాలనుంది



సమస్యలన్నింటినీ ఎదిరించి, గెలిచి మళ్లీ నటిగా బిజీ అయ్యింది నటి సమంత. ఇటీవలే ఆమె నటించిన 'సిటాడెల్' సిరీస్ ఓటీటీలో విడుదలైంది. ఇందులో సమంత ఓ బిడ్డకు తల్లిగా నటించింది. ఆ అనుభవం గురించి ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ' 'సిటాడెల్' వ్యక్తిగతంగా నాకు ఎన్నో అనుభూతుల్ని పంచిన సిరీస్. ఇందులో భారీ యాక్షన్ సీన్స్‌లో నటించా. హీరోలకు ఏ మాత్రం తీసిపోని పాత్రలు చేయాలని నేనెప్పుడూ కోరుకుంటా. అలాంటి పాత్రనే 'సిటాడెల్'లో చేశా. అలాగే ఓ బిడ్డకు తల్లిగా నటించడం మరిచిపోలేని అనుభవం. నిజంగా కూడా నాకు అమ్మను కావాలనిబలంగా ఉంది. వయసు గురించి నాకు ఆందోళన లేదు. అమ్మ అనిపించుకోవడానికి వయసుతో సంబంధం లేదు. స్త్రీకి అమ్మతనం పుట్టుకతోనే ఉంటుంది. మాతృత్వం అనేది స్త్రీకి దేవుడిచ్చిన వరం. కచ్చితంగా నా కోరిక తీర్చుకుంటా.' అని చెప్పుకొచ్చింది సమంత.

# పుష్పరాజ్ హంగామా



'పుష్ప - ది రైజ్'తో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన అల్లు అర్జున్, సుకుమార్ ద్వయం 'పుష్ప2 - ది రూల్'తో మరో సన్సేషన్‌కి తెరతీసేందుకు సిద్ధమవుతున్నారు. ఈ ప్రతిష్టాత్మక పానిండియా సినిమా డిసెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు రానుంది. మైత్రీ మూవీమేకర్స్, సుకుమార్ రైటింగ్ కలిసి నిర్మిస్తున్న ఈ చిత్రం ప్రమోషన్స్‌ని మేకర్స్ వేగవంతం చేశారు. త్వరలోనే దేశంలోని ప్రధాన నగరాలైన పాట్నా, కలకత్తా, చెన్నై, కొచ్చి, బెంగళూరు, ముంబయ్, హైదరాబాద్‌లలో ఈ సినిమా ప్రమోషన్స్‌ని నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా 'పుష్ప 2- ది రూల్' చిత్రం ట్రైలర్ లాంచ్‌ని ఈ నెల 17న పాట్నాలో అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన అనౌన్స్‌మెంట్ పోస్టర్‌ని మేకర్స్ సోమవారం విడుదల చేశారు. గన్ భుజాన వేసుకొని మాసివ్ లుక్‌తో స్టైల్‌గా నడిచి వస్తున్న అల్లు అర్జున్‌ని ఈ పోస్టర్‌లో చూడొచ్చు. ఈ సినిమా చిత్రీకరణ చివరిదశలో ఉందనీ, మరోవైపు నిర్మాణానంతర కార్యక్రమాలు కూడా జరుగుతున్నాయని మేకర్స్ తెలిపారు. రష్మిక మందన్నా కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో ఫహాద్ ఫాజిల్ కీలక పాత్ర పోషిస్తున్నారు. రావు రమేశ్, సునీల్, అనసూయ భరద్వాజ్ తదితరులు ఇతర పాత్రధారులు.

# సాహిబాలో మెరిసిన విజయ్

స్టార్ హీరో దేవరకొండ విజయ్ ఓ మ్యూజిక్ ఆల్బమ్‌లో నటించారు. 'హీరియే..' సాంగ్‌తో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న మ్యూజిక్ కంపోజర్, సింగర్ జస్లీన్ రాయల్ తన కొత్త పాట 'సాహిబా'తో మరోసారి సంగీత ప్రేమికుల్ని పలకరించబోతున్నారు. ఆ పాటలో విజయ్ దేవరకొండ నటించారు. ఆయనకు జోడీగా రాధిక మదన్ కనిపించనున్నారు. సుధాంశు సరియా ఈ మ్యూజిక్ ఆల్బమ్‌కి దర్శకత్వం వహించారు. సోమవారం ఈ 'సాహిబా' ప్రోమోను మేకర్స్ విడుదల చేశారు. ఈ సాంగ్ ప్రోమోలో దేవరకొండ విజయ్ ఫొటోగ్రాఫర్‌గా కనిపించారు. 'సాహిబా' కంప్లీట్ మ్యూజిక్ వీడియో ఈ నెల 15న విడుదల కానుంది.



# మేకప్‌కే రెండు గంటలు పట్టేది



'రెండు కాలాల్లో సాగే చిత్రమిది. కంగువ, ఫ్రాన్సిస్ అనే రెండు పాత్రల్లో సూర్య కనిపిస్తారు. కంగువ వెయ్యేళ్ల కిందటి వీరుడు. ఫ్రాన్సిస్ మోడరన్ కేరక్టర్. రెండూ భిన్నంగా ఉంటాయి. సూర్య జిమ్నాస్టిక్స్ బాగా చేస్తారు. మార్షల్ ఆర్ట్స్ కూడా బాగా తెలుసు. ఆయన ఫిట్‌నెస్ సినిమాకు బాగా యూజ్ అయ్యింది. 50ఏళ్ల వయసులో ఆయన సిక్స్‌ప్యాక్ చేయడం సామాన్యమైన విషయం కాదు. సూర్య కెరీర్‌లో మైలురాయిగా నిలిచే సినిమా 'కంగువ'' అని దర్శకుడు శివ అన్నారు. ఆయన దర్శకత్వంలో సూర్య కథానాయకుడిగా రూపొందిన భారీ పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'కంగువ'. దిశా పటానీ, బాబీ డియోల్ కీలక పాత్రధారులు. స్టూడియో గ్రీన్, యూవీ క్రియేషన్స్ పతాకాలపై కేఈ జ్ఞానవేల్‌రాజా, వంశీ, ప్రమోద్ కలిసి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ నెల 14న ప్రపంచవ్యాప్తంగా సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా దర్శకుడు శివ విలేకరులతో ముచ్చటించారు. 'ఉదయం నాలుగ్గంటలకే షూటింగ్‌కు ప్రిపేర్ అయ్యేవాళ్లం. ఏడు గంటలకు తొలిషాట్ తీసేవాళ్లం. సూర్య మేకప్‌కే రెండు గంటలు పట్టేది. కొండ ప్రాంతాల్లో షూటింగ్ చేశాం. అదెంతో శారీరక శ్రమతో కూడుకున్న విషయం. అయినా సూర్య వెనుకాడలేదు. సూర్య వల్లే ఈ సినిమాను తేలిగ్గా చేయగలిగాం.' అని చెప్పారు శివ. ఇంకా మాట్లాడుతూ 'బాబీడియోల్ ఇందులో ఉధిరన్ అనే పాత్ర చేశారు. అది రూత్‌లెస్ కేరక్టర్. ఆయన స్క్రీన్‌ప్రెజన్స్ అదిరిపోతుంది. దిశా పటానీ చేసిన ఏంజెలీనా పాత్రలో భిన్నమైన కోణాలుంటాయి. దేవిశ్రీ 'కంగువా'కు గొప్ప సౌండ్ ఇచ్చారు. కెమెరామేన్ వెట్రీ తెరపై కొత్త ప్రపంచాన్ని చూపించారు. ఈ సినిమాను త్రీడీలోనూ చేశాం. త్రీడీ మూవీస్‌లో 'కంగువ' ఒక బెస్ట్ మూవీ అవుతుంది.' అని శివ తెలిపారు.

# కొత్త ప్రతిభ కోసం దిల్‌రాజు డ్రీమ్స్



'న్యూ టాలెంట్‌ని ప్రోత్సహించేందుకు 'దిల్‌రాజు డ్రీమ్స్'ను స్థాపించాను. దర్శక, నిర్మాతలు, హీరోహీరోయిన్లు.. ఇలా ఎవ్వరైనా సరే ఇంట్రస్ట్ ఉన్నవాళ్లు, కంటెంట్ ఉన్నవాళ్లు మా టీమ్‌ను అప్రోజ్ అవ్వొచ్చు. దీనికోసం ఓ వెబ్‌సైట్‌ను కూడా లాంచ్ చేస్తున్నాం. ఆ వెబ్‌సైట్ ద్వారా మీ కంటెంట్ మా టీమ్‌కు చేరుతుంది. వాటిని వడపోసి, మా టీమ్ కొన్ని కథల్ని సెలక్ట్ చేస్తుంది. వారంలో ఒకరోజు ఆ కథలు నేను వింటాను' అని దిల్‌రాజు చెప్పారు. కొత్త ప్రతిభను ప్రోత్సహించాలనే సదుద్దేశ్యంతో ప్రముఖ నిర్మాత దిల్‌రాజు తన పేరిట 'దిల్‌రాజు డ్రీమ్స్' అనే సంస్థను స్థాపించారు. సోమవారం దీనికి చెందిన లోగోను లాంచ్ చేశారు. త్వరలో వెబ్‌సైట్‌ని కూడా లాంచ్ చేస్తున్నామని దిల్‌రాజు తెలిపారు. 'దిల్‌రాజు డ్రీమ్స్' గురించి ఆయన మీడియాతో మాట్లాడుతూ 'ఇప్పటికే ఇద్దరు ఎన్నారై నిర్మాతలు దిల్‌రాజు డ్రీమ్స్ ద్వారా రెండు ప్రాజెక్టులు చేస్తున్నారు. స్క్రిప్ట్ స్థాయిలోనే మీడియా వాళ్ల సహాయం కూడా తీసుకోవాలనుకుంటున్నాం. సినిమాను ఎలాగూ రివ్యూ చేస్తారు. దానికంటే ముందు ఇలా స్క్రిప్టని కూడా రివ్యూ చేసేందుకు మా టీమ్‌లోకి మీడియాని ఆహ్వానిస్తున్నాం. రివ్యూయర్ పాయింట్ ఆఫ్ వ్యూలో కూడా స్క్రిప్టని రివ్యూ చేయొచ్చు.' అని దిల్‌రాజు తెలిపారు.

# ప్రయత్నానికి తగ్గ ఫలితం దక్కింది



చేతన్‌కృష్ణ, హెబ్బా పటేల్ జంటగా నటించిన సినిమా 'ధూం ధాం'. సాయికిశోర్ మచ్చా దర్శకుడు. ఎఎస్ రామ్‌కుమార్ నిర్మాత. ఇటీవలే విడుదలైన ఈ సినిమా విజయవంతంగా ప్రదర్శింపబడుతున్నదని సినిమాకు కథ స్క్రీన్‌ప్లే అందించిన గోపీమోహన్, చిత్ర నిర్మాత రామ్‌కుమార్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సోమవారం హైదరాబాద్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 'థియేటర్లలో స్పందన బావుంది. కలెక్షన్లు కూడా బావున్నాయి. ఈ సినిమాతో హీరో చేతన్ కుటుంబ ప్రేక్షకులకు దగ్గరయ్యాడు. ప్రేక్షకుల్ని మరింత ఆకర్షించేలా ప్రమోషన్స్‌లో వేగం పెంచాం. మా సంస్థ నుంచి వస్తున్న తదుపరి సినిమా వివరాలను మరికొద్ది రోజుల్లో ప్రకటిస్తాం. చేతన్‌తోనే మా నెక్ట్స్ సినిమా కూడా ఉంటుంది' అని నిర్మాత తెలిపారు. రైటర్ గోపీమోహన్ మాట్లాడుతూ 'ఫస్టాఫ్ అంతా పాటలు, సెకండాఫ్ అంతా కామెడీ ఉండాలని ప్లాన్ చేసి తీసిన సినిమా ఇది. మా ప్రయత్నానికి తగిన ఫలితం థియేటర్లలో కనిపిస్తున్నది. యూత్‌తో పాటు ఫ్యామిలీ ఆడియన్స్ కూడా ఎంజాయ్ చేస్తున్నారు. సెకండాఫ్‌లో వెన్నెలకిశోర్ కేరక్టర్ ఆడియన్స్‌కి బాగా కనెక్ట్ అయ్యింది. ముఖ్యంగా కథ, కథనం బావుందని అందరూ మెచ్చుకుంటున్నారు. త్వరలో డైరెక్షన్ చేయబోతున్నా. గల్లా జయదేవ్ రెండో కుమారుడు హీరోగా నా సినిమా ఉంటుంది. ఆ వివరాలు త్వరలో వెల్లడిస్తా.' అని చెప్పారు.



దర్శకుడు క్రిష్ జాగర్లమూడి, గైనకాలజిస్ట్ డాక్టర్ ప్రీతి చల్లా.. ఈ ఇద్దరూ వివాహ బంధంతో ఒక్కటయ్యారు. సోమవారం హైదరాబాద్‌లో ఇరు కుటుంబాల సమక్షంలో వారు రిజిస్టర్ మ్యారేజ్ చేసుకున్నారు. అతి కొద్దిమంది మాత్రమే ఈ వేడుకకు హాజరైనట్టు సమాచారం.



# భయం అనేది తెలీదు

'కంగువ' ప్రమోషన్‌లో భాగంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తన భార్య జ్యోతిక గురించి, తమ పెళ్లి గురించి ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు సూర్య. ' జ్యోతిక తొలి సినిమా 'డోలీ సజా కే రఖ్నా'. ఆ సినిమా తర్వాత తను నాతోనే చేసింది. సినిమా పేరు 'పూవెల్లం కెట్టుప్పర్'. తనకది రెండో సినిమా. నాకది అయిదో సినిమా. తొలిరోజులు కాబట్టి లొకేషన్లో కాస్త భయంభయంగా ఉండేవాడ్ని. జ్యోతిక అలాకాదు. తను ఫైర్. భయం అనేది తనకు తెలీదు. తమిళంలో తనకది తొలి సినిమానే అయినా డైలాగులు స్పష్టంగా చెప్పేసేది. ఆ సినిమా టైమ్‌లోనే ఇద్దరం ఫ్రెండ్స్ అయ్యాం. తర్వాత తను పెద్ద స్టార్‌గా ఎదిగింది. నాకు 'కాక్కా కాక్కా'తో బ్రేక్ వచ్చింది. ఆ టైమ్‌కి జ్యోతిక పెద్ద స్టార్. 'కాక్కా కాక్కా'లో నాతో చేయడానికి నాకంటే మూడురెట్లు ఎక్కువ పారితోషికం తీసుకుంది. కెరీర్ పరంగా ఆమెతో పోలిస్తే అప్పటికి నా రేంజ్ చాలా తక్కువ. అయినా.. నాతో జీవితాన్ని పంచుకోడానికి సిద్ధపడింది.' అంటూ గతాన్ని నెమరువేసుకున్నారు సూర్య.



# టీఎఫ్‌సీసీ కార్యవర్గ ప్రమాణ స్వీకారం

తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ (టీఎఫ్‌సీసీ) కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం ఆదివారం హైదరాబాద్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా టీఎఫ్‌సీసీ అధ్యక్షుడు ప్రతాని రామకృష్ణగౌడ్ మాట్లాడుతూ 'టీఎఫ్‌సీసీ సంస్థ సొంత భవనం కోసం ఫిల్మ్‌నగర్‌లో స్థలం ఇప్పించాలని, అలాగే చిత్రపురి కాలనీలో మా సభ్యులకు ఇల్లు మంజూరు చేయించాలని మంత్రిగారిని కోరుతున్నా. చిన్న సినిమాలకు థియేటర్లు ఇవ్వడం లేదు. ఈ విషయంలో కూడా మంత్రిగారు చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నా' అన్నారు. మంత్రి కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ 'టీఎఫ్‌సీసీకి ఆరోసారి ఛైర్మన్‌గా ఎన్నికైనా ప్రతాని రామకృష్ణగౌడ్‌ను అభినందిస్తున్నా. తెలంగాణలో సినిమా పరిశ్రమ అభివృద్ధి చెందాలన్నదే మా ప్రభుత్వ లక్ష్యం. ఆ దిశగా ప్రయత్నాలు చేస్తున్నాం. చిత్రపురి కాలనీలో కొత్తగా కట్టబోయే ఫ్లాట్స్‌లో తెలంగాణవారికి ఇళ్లు ఇప్పిస్తాం' అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ సంస్థల అధినేత రమేష్‌ప్రసాద్‌తోపాటు తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యవర్గ సభ్యులందరూ పాల్గొన్నారు.

# రాజావారు వస్తున్నారు



మ్యాడ్, ఆయ్.. ఇలా వరుసగా రెండు విజయాలను అందుకున్నారు నార్నె నితిన్. ఆయన హీరోగా నటించిన మూడో సినిమా 'శ్రీశ్రీశ్రీ రాజావారు'. ఈ యాక్షన్ ఎంటర్టైనర్‌లో సంపద కథానాయిక. సతీశ్ వేగేశ్న దర్శకుడు. చింతపల్లి రామారావు నిర్మాత. ఈ నెల 28న సినిమా విడుదల కానుంది. 'గ్రామీణ నేపథ్యంలో సాగే ఫ్యామిలీ ఎంటర్టైనర్ ఇది. ఎన్టీఆర్ ఎంతో మెచ్చి ఈ కథను ఎంపిక చేశారు. ఆయన అంచనాల మేరకు ఎక్కడా రాజీపడకుండా దర్శకుడు వేగేశ్న సతీశ్ ఈ సినిమాను మలిచారు. ఈ సినిమాతో నార్నె నితిన్ హ్యాట్రిక్ కొట్టడం ఖాయం.' అని నిర్మాత నమ్మకం వెలిబుచ్చారు. నరేష్, రావురమేష్, రఘు కుంచె, రచ్చ రవి, తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: దాము నర్రావుల, సంగీతం: కైలాష్ మీనన్.

# పీరియాడిక్ కథలో అనన్య



సాయిదుర్గతేజ్ కథానాయకుడిగా ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ ఓ చిత్రాన్ని రూపొందిస్తున్న విషయం తెలిసిందే. రోహిత్ కేపీ దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. కె.నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి నిర్మాతలు. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో అనన్య నాగళ్ల ఓ కీలక పాత్రను పోషించనుంది. సోమవారం ఆమె ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. 'కథాగమనంలో అనన్య నాగళ్ల పాత్ర చాలా కీలకంగా ఉంటుంది. హై ఇంటెన్సిటీ యాక్షన్ డ్రామాగా తెరకెక్కిస్తున్నా ఈ సినిమాలో సాయిదుర్గతేజ్ పాత్ర మునుపెన్నడూ చూడని విధంగా ఉంటుంది. పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాం' అని చిత్రబృందం పేర్కొంది. ఐశ్వర్య లక్ష్మి, జగపతిబాబు, శ్రీకాంత్, సాయికుమార్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: బి.అజనీష్ లోక్‌నాథ్, రచన-దర్శకత్వం: రోహిత్ కేపీ.

ప్రజాభూమి



# అనాధ వృద్ధులకు అన్నదానం

## - సేవా గుణాన్ని పెంపోదించుకోవాలి

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక రాజీవ్ నగర్ కాలనీలోని మధర్ థెరిస్సా అనాధ వృద్ధాశ్రమంలో వృధ్ధులకు అన్నదానం నిర్వహించారు. గురువారం స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ వెన్నపూస వెంకటరమణారెడ్డి, సౌజన్య దంపతుల పెళ్లి రోజు సందర్భంగా అనాధ వృద్ధులకు అన్నదానం, పండ్లు-స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం దంపతులు మాట్లాడుతూ అనాధల పట్ల శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని, ప్రతి ఒక్కరూ సేవాగుణాన్ని పెంపోదించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకుడు వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో అయ్యప్ప స్వామి అంబులం పూజ కార్యక్రమం

### గ్రామస్తుల ఆధ్వర్యంలో భక్తులకు భిక్ష ఏర్పాటు.

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల మండలం లోని ఇ.కొత్త పల్లె గ్రామంలో మండల పూజా మహెూత్సవ కార్యక్రమాన్ని గురు వారం ఘనంగా నిర్వహించారు. అరటి మండపా లలో గణపతి, అయ్యప్ప స్వామి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి చిత్రపటాలను ఉంచి ప్రత్యేక అలంకరణలు నిర్వహించారు. అనంతరం ఉదయం సుప్రభాతం, గణపతిహెూమం ఉషపూజ నిర్వహించారు. అంబక పల్లె గురుస్వామి శ్రీనివాసరెడ్డి, వెంకట రామిరెడ్డిలు అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహాలకు అభిషే కాలు నిర్వహించారు .స్వామియేశరణం అయ్యప్ప.. స్వామి శరణం అయ్యప్ప అంటూ భక్తులు శరణా లతో గ్రామం మారుమోగింది అయ్యప్ప గీతాలు, భక్తుల భజనలు ఆలపించారు. మొదటిసారి అయ్యప్ప మాల ధరించిన కన్యస్వాములను దైవ సమానంగా భావించారు .ఈ అంబలం పూజ కార్యక్రమంలో భక్తులకు గ్రామస్తుల ఆధ్వర్యంలో మధ్యాహ్న భిక్షను ఏర్పాటు చేశారు అనంతరం నిర్వహించిన లడ్డు వేలంపాటలో నల్లగొండ వారి పల్లె గ్రామానికి చెందిన దేవి రెడ్డి పరమేష్ లడ్డును దక్కించుకున్నారు సాయంత్రం స్వామివారి ఉత్సవ విగ్రహంతో గ్రామ ఉత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వ హించారు.చిన్నారుల దీపాలతో గ్రామోత్సవం లో పాల్గొన్నారు. అలాగే కోలాటం అందరిని అలరించింది.

## రాజ్యాంగ దినోత్సవం పై విద్యార్థులకు అవగాహన

ప్రజాభూమి, వేంపల్లె




స్థానిక వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజ్యాంగ దినోత్సవం పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశామని వైస్ ప్రిన్సిపాల్ నాగేంద్ర తెలియజేశారు. అనంతరం లెక్చరర్ ఇన్ హిస్టరీ గంగాధర్ మాట్లాడుతూ రాజ్యాంగం ఏర్పడక ముందు ఉన్న రెగ్యులేటింగ్ చట్టం, భారత ప్రభుత్వ చట్టం వింటేమార్లే సంస్కరణలు, సిపాయిలు తిరుగుబాటు వంటి ఎన్నో చట్టాలు గురించి పిల్లలకు వివరిస్తూ, అదే విధంగా ప్రస్తుతం రాజ్యాంగం లో ఉన్నటు వంటి నిబంధనల గురించి షెడ్యూల్స్ గురించి హక్కుల మరియు విధులు గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ పిఓ డాక్టర్ సి. మల్లేశ్వరమ్మ మాట్లాడుతూ రాజ్యాంగం రచన కోసం వివిధ దేశాల రాజ్యాంగాలను పరిశీలించి ముఖ్యమైన విషయాలను సేకరించి రాజ్యాంగాన్ని తయారు చేశారని, రాజ్యాంగంలో ఉన్నటు వంటి అధికారాలు గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎల్ నాగలక్ష్మి దేవి, మాధవరావు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు భగవాన్ శ్రీ శ్రీ శ్రీ సత్య సాయిబాబా ఆలయంలో అన్నదానం

ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలోని పాత సంత మార్కెట్ సమీపంలో ఉన్న శ్రీ శ్రీ శ్రీ సత్య సాయి బాబా 99వ జన్మదిన పురస్కరించుకొని శుక్రవారం ఉదయం హెూమములు నిర్వహించిన తదనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు గురువారం ఓ ప్రకటన లోతెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెల్లవారుజామున నుండి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు . 23వ తేదీ శనివారం తెల్లవారుజామున నగర సంకీర్తన ఎనిమిది గంటలకు, తర్వాత బాబా రథోత్సవం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. బాబా రథోత్స వంలో శ్రీహరి కోలాట బృందం నెల్లూరు వారిచే అత్యంత వైభవంగా గ్రామోత్సవం నిర్వహిస్తున్నట్లు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. రాత్రి 8 గంటల కు బాబా వారి పవళింపు సేవ కార్యక్రమం ఉంటుం దని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణం లోని భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకొని బాబా కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

## అధిక ధరలకు విక్రయాలు చేస్తే కఠినచర్యలు - తూనికలు కొలతల ఇన్స్ పెక్టర్ శివశంకర్

ప్రజాభూమి, హిందూపురంటౌన్



పట్టణ వ్యాప్తంగా ఉన్న దుకాణదారులు విక్రయించే వస్తువులను అధిక ధరలకు విక్రయిస్తే శాఖాపరమైన చర్యలు తీ సుకుంటామని తూనికలు కొలతల ఇన్స్ పెక్టర్ శివ శంకర్ హెచ్చరించారు. పట్టణంలోని డీబీ కాలనీ వద్ద ఉన్న మోర్ సూపర్ మార్కెట్ లో అధిక ధరలకు వస్తువులను విక్రయిస్తున్నారన్న ఫిర్యాదుల నేపథ్యంలో గురువారం ఆయన ఆకస్మికతనికి నిర్వహించారు. సంబంధిత సూపర్ మార్కెట్ లో అధిక ధరలతో విక్రయాలు సాగించడంపై పత్రికల్లో సైతం వార్తలు ప్రచురితమయ్యాయి. దీనిపై స్పందించిన తూనికల కొలతల శాఖ ఇన్స్ పెక్టర్ శివ శంకర్ మోర్ సూపర్ మార్కెట్ ను తనిఖీ చేసి, అ ధిక ధరలకు విక్రయిస్తున్న దానిపై వారికి జరిమానా విధించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పట్టణంలో ఉన్న సూపర్ మార్కెట్ తో పాటు దుకాణదారులు ఎవరైనా వారు విక్రయించే వస్తువులను అధిక ధరకులకు, తూకల్లో మోసం చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

# బెంచ్ వద్దు - హైకోర్టే కావాలి

### - అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కేవీ.రమణ డిమాండ్

ప్రజాభూమి, అనంతపురము



కర్నూలులో బెంచ్ వద్దు- హైకోర్టు కావాలి అని రాష్ట్ర అభివృద్ధికరణ సాధన సమితి డిమాండ్ చేసింది. కూటమి ప్రభుత్వం తరఫున కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలని కోరుతూ అసెంబ్లీ తీర్మానం చేయడం, దానికి రాయలసీమ ఎమ్మెల్యేలు డూ డూ బసవన్నల్లాగా తలలు ఊపడం, అసెంబ్లీ తీర్మానం ప్రకారం, హైకోర్టుకు న్యాయశాఖ కార్యదర్శి లేఖ రాయడం, శ్రీ భాగ్ ఒప్పందానికి విరుద్ధం, రాయలసీమ అస్తిత్వానికి ప్రమాదం, ఈ చర్యను అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి తీవ్రంగా వ్యతిరేకిస్తుంది, నిరసిస్తుందని రాష్ట్ర అధ్యక్షుడు కేవీ రమణ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన గురువారం ఒక ప్రకటనలో ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకించారు. "రాయలసీమ హక్కుల పత్రం (శ్రీ భాగ్) ప్రకారం రాయలసీమలోనే రాజధాని నిర్మాణం జరగాలి.. అయినా హైకోర్టుతో సరిపెట్టుకున్న రాయలసీమకు, హైకోర్టు కూడా లేకుండా చేయడానికి కూటమి ప్రభుత్వం కుట్ర చేయడం, ముమ్మాటికీ రాయలసీమ ద్రోహమే" అని ఆయన పేర్కొన్నారు. రాయలసీమలో హైకోర్టు ఏర్పాటుకు కూటమి చెబుతున్న సాకులు.. అందులో.. కొన్ని

- రాయలసీమలో కేవలం 8 జిల్లాలే ఉన్నాయట.. మరి అమరావతిలో కృష్ణా, గుంటూరు రెండు జిల్లాలే కదా! మరి ఏ విధంగా అమరావతి నిర్మిస్తారు?
- రాయలసీమలో జనాభా కేవలం 1.59 కోట్లు మాత్రమేనట.. మరి అమరావతిలో కేవలం ఐదు లక్షలే ఉన్నారు కదా!
- రాష్ట్ర విస్తీర్ణంలో, రాయలసీమ 43% మాత్రమే ఉన్నదట.. మరి అమరావతి విస్తీర్ణం రెండు శాతం కూడా లేదు కదా?
- రాయలసీమలో రవాణా సౌకర్యాలు లేవట.. అంటే ఈ ప్రాంతం అత్యంత వెనుకబడిందని అంగీకరించినట్లే కదా?
- శ్రీకృష్ణ, శివరామకృష్ణన్, బోత్సన్ కన్సల్టెన్సీ, శ్రీ భాగ్ లాంటి మేధావుల కమిటీ నివేదికలు చెప్పింది వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధి కావాలంటే.. అక్కడే రాజధాని నిర్మాణం ఉండాలని కదా?
- అప్పుడు ఈ చర్య వాటికి విరుద్ధం కదా? అని ఆయన ప్రభుత్వ విధానాన్ని తప్పుపట్టారు.

దీనిని బట్టి రాయలసీమకు అపకారం చేయడానికి తలపెట్టినా, ఈ ప్రాంతం అత్యంత వెనుకబడిన ప్రాంతమన్న సత్యాన్ని దాచలేకపోయారని,

వారు చెప్పిన ప్రకారమే మొత్తం రాష్ట్ర భూభాగం, జనాభా దాదాపు సగభాగం రాయలసీమలోనే ఉన్నప్పుడు రాయలసీమలో హైకోర్టు ఏర్పాటు చేయడం ముదావహం, న్యాయం అని కేవీ.రమణ హితవు పలికారు. ఇక.. వారు చెప్పేవే ప్రామాణికమైతే అటు భూభాగంలో, ఇటు జనాభాలో అత్యల్పమైన అమరావతిలో రాజధాని నిర్మాణం అన్యాయమే కాదా? ఇది కేవలం కొంతమంది ప్రయోజనాల కోసమే అని అర్థమవుతుంది కదా? అప్పుడు రాయలసీమ వాసులు అమరావతి ఎందుకు అంగీకరించాలి? అని ఆయన ప్రశ్నించారు. నిజమైన దార్శనికత అంటే ప్రతి గొప్ప ఆవిష్కరణ వెనుక ఒక మంచి ఆలోచన ఉండాలని, ఆ ఆలోచనను మరింత లోతుగా తరచి చూడాలి, ఆ తపనే నిజమైన ఆవిష్కరణకు దారి తీస్తుందన్నారు. ప్రపంచం సందేహించినా తాను నమ్మిన ఆలోచన మీద ప్రజలకు నమ్మకం కలిగినప్పుడే ఆ ఆచరణ మంచిది అవుతుందని, లేకుంటే అశాస్త్రీయమేనని, కూటమిలో భాగస్వామిగా ఉన్న బిజెపి తన రాయలసీమ డిక్లరేషన్ లో చెప్పిన దానిపై ఏమని బదులిస్తుందని, ఇనుముకు నీరు చేరి తుప్పు పట్టినట్లు, తెలుగుదేశం, జనసేనతో కూడి తుప్పు పట్టించుకున్నదా? ఇదే జరిగితే తెలుగుదేశం కూటమికి, రాయలసీమలో నామరూపాలు లేకుండా పోవడంతో పాటు చరిత్రలో రాయలసీమ ద్రోహిగా మిగిలిపోక తప్పదని ఆయన హెచ్చరించారు.

## వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ.

# కేటాయించిన లక్ష్యాలను 100 శాతం పూర్తి చేయాలి

ప్రజాభూమి, అనంతపురము



హౌస్ టు హౌస్ జియో కోఆర్డినేట్స్ అప్డేట్స్, ఎన్పీసీఐ లింక్, ఒక్కరూ తప్పనిసరిగా చేయించుకోవాలని, సచివాలయ సిబ్బంది బయోమెట్రిక్ హాజరుకు సంబంధించి కేటాయించిన లక్ష్యాలను 100 శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ. ఆదేశించారు. గురువారం సాయంత్రం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి హౌస్ టు హౌస్ జియో కోఆర్డినేట్స్ అప్డేట్స్, ఎన్పీసీఐ లింక్, సచివాలయ సిబ్బంది బయోమెట్రిక్ హాజరు, సెకిల్ సెల్ ఎనీమియా వ్యాధి నిర్మూలన మిషన్ తదితర అంశాలపై డిపిఓ, డిఎల్డివోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. హౌస్ టు హౌస్ జియో కోఆర్డినేట్స్ అప్డేట్స్ సంబంధించి ఎక్కువ శాతం అనంతపురం మున్సిపాలిటీ పరిధిలో ఉందని దీనిని, వేగవంతంగా పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. అనంతపురం నగర మున్సిపల్ పరిధిలో సచివాలయ సిబ్బంది కొరత, మ్యాపింగ్ మూడు సంవత్స రాల క్రితం జరిగిందని, ఎక్కువ వయసున్న వయోవృద్ధులకు ఐరిష్ బయోమెట్రిక్ ఎక్కువ మందికి పనిచేయడం లేదని, ఇంకొంతమంది ఒకటో తారీఖు పెన్షన్ తీసుకొని వెళ్ళిపోతున్నారని, వారు అందుబాటులో ఉండడం లేదని, ఇలాంటి కారణాల వలన కొంత ఆలస్యం జరుగుతున్నదని, వీటిని అన్నింటిని అధిగమించి త్వరితగతిన పూర్తి చేస్తామని మున్సిపల్ కమిషనర్ తెలిపారు. ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా పెన్షన్లు ఇచ్చే రోజు కూడా డోర్ టు డోర్ ఈ కార్యక్రమాన్ని కొనసాగించాలని అందరూ అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అలాగే మరణించిన వారి పేర్లు కూడా జాబితాలో ఉండుటవలన పెండింగ్ జాబితా నందు కనపడుతుందని, దీనికి సంబంధించి క్లారిఫికేషన్ డిపార్ట్మెంట్ ద్వారా అడగాలని వాటి ద్వారా సమస్యను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో కంబదూరు, బ్రహ్మ సముద్రం, బెలుగుప్ప, కుందుర్తి, సెట్టూరు, బొమ్మనహాల్, గుమ్మగట్ట, ఇలా టాప్ టెన్ పెండింగ్ ఉన్న వాటిలో ఏడు మీ పరిధిలో ఉన్న మండలాలలోనే ఉన్నాయని ఒక ప్రణాళిక వేసుకొని పని చేయాలని, అందరూ గ్రామస్థాయి, మండల స్థాయి అధికారులు పనిచేస్తున్నది లేనిది పర్యవేక్షించి ప్రగతిని సాధించాలని డిఎల్డిఓను ఆదేశించారు. డి.హీరేహాల్ పరిధిలోని కడలూరు సచివాలయంలో ఇంకనూ 48.66 శాతం చేయాల్సి ఉందని, ఒకే సచివాలయంలో ఇంత పెండింగ్ ఎందుకుందని అడిగారు. బెలుగుప్ప ఎంపీడీవో సమావేశానికి హాజరు కానందువలన ఎంపీడీవోకు షోకాజ్ నోటీస్ ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. అధికారులందరూ క్రమశిక్షణతో మెదగాలని అన్నారు. ఎన్పిసిఐ మ్యాపింగ్ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. బయోమెట్రిక్ హాజరుకు సంబంధించి బ్రహ్మసముద్రం 54.05 శాతం చాలా తక్కువగా ఉందని, పంచాయతీ సెక్రటరీ గ్రేడ్ 1 మరియు గ్రేడ్ 2, పంచాయతీరాజ్, అగ్రికల్చర్, రెవెన్యూ శాఖలవారు బయోమెట్రిక్ హాజరు మెరుగుపడే విధంగా చూడాలన్నారు. ప్రతి శాఖ వారు బయోమెట్రిక్ హాజరు 90 శాతం వచ్చేలా చూడాలని అన్నారు. సెకిల్ సెల్ ఎనీమియా వ్యాధి నిర్మూలన మిషన్ కు సంబంధించి షెడ్యూలు తెగల పిల్లలకేజ్ పరీక్షలు నిర్వహించాలని, ఇందులో భాగంగా మనకున్న లక్ష్యం 50,964 అని, ఇప్పటివరకు 9,000 పరీక్షలను పూర్తి చేసామన్నారు. ఇందులో పామిడి మండలం వారు 1500 చేశారని, ఎక్కువ శాతం పెండింగ్ ఉన్న మండలాలలో బ్రహ్మసముద్రం మండలం 76 మాత్రమే జరిగిందని, దీనికి కారణాలు మెడికల్ అధికారి డాక్టర్ రాజేష్ కుమార్ ను అడిగారు. బ్రహ్మసముద్రం పరిధిలో రెండు తాండాలు పరిధిలో సుమారుగా 700 మరియు 290 మంది ఉన్నారని, ఒక తండాను కవర్ చేసామని, ఇంకొక తాండకు సంబంధించి మ్యాపింగ్ జరగలేదని, ఈ విషయాన్ని నోడల్ అధికారికి తెలియజేశామని, మ్యాపింగ్ వచ్చిన వెంటనే 700 మందికి స్క్రీనింగ్ పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఇంకా ప్రారంభించని గ్రామాలలో సిహెచ్ఓలను యాక్టివేట్ చేయాలని, మనకున్న లక్ష్యాన్ని పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఎంపీడీవోలు, డిఎల్డివోలు, మున్సిపల్ కమిషనర్లు, మెడికల్ ఆఫీసర్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

# అంగన్వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలి-సిఐటియు జిల్లా అద్యక్షులు జెడ్.పి. శ్రీనివాసులు

ప్రజాభూమి, హిందూపురంటౌన్

అంగన్వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు జెడ్.పి. శ్రీనివాసులు డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని సాయిరాం ఫంక్షన్ హాలులో ఏపీ అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సిఐటియు జిల్లా అధ్యక్షులు జెడ్.పి. శ్రీనివాసులు, సిఐటియు మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ, అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి శ్రీదేవి, కోశాధికారి శ్రీదేవిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి, పరిష్కారం కోసం రాబోయే రోజుల్లో జరిపే పోరాటాలను గురించి చర్చించారు. ఇదే సందర్భంగా ప్రాజెక్టు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ప్రాజెక్టు అధ్యక్షురాలుగా శోభమ్మ, కార్యదర్శిగా అరుణ, కోశాధికారిగా శశికళ, ఉపాధ్యక్షులుగా మంజుల, సహయ కారదర్శి జయసుధ, కమిటీ సభ్యులుగా సుప్రజ, మాధవి, భాగ్యమ్మ, మంజుల, శాంతమ్మ, శివమ్మ, భారతి, శ్రీవల్లి, అంజలీదేవితో 26 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎంపిక చేశారు. ఈ సమావేశంలో సిఐటియు నాయకులు విఆర్ రాము, రాజప్ప, రామకృష్ణ, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# రెండు లక్షల చేప పిల్లలను వదిలిన మత్స్యకార సంఘం నాయకులు

ప్రజాభూమి, రాప్తాడు

రాప్తాడు చెరువులో మత్సకార సహకార సంఘం నాయకులు చైర్మన్ జూటూరు రామకృష్ణ , వైస్ చైర్మన్ మాదయ్య ఆధ్వర్యంలో శుక్రవారం రెండు లక్షల చేప పిల్లలను వదిలిపెట్టారు. ఈ సందర్భంగా చైర్మన్ జూటూరు రామకృష్ణ మాట్లాడుతూ తెదేపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీ ,ఎస్సీ, ఎస్టీ,మైనారిటీ కార్పొరేషన్ లో ఏర్పాటు చేసి నిధులు మంజూరు చేస్తుందని మాజీ మంత్రి ఎమ్మెల్యే పరిటాల సునీత చొరవతో పండమేరు కృష్ణా జలాలతో ప్రవహిస్తున్నదని రాప్తాడు చెరువుకు పూర్తిగా నీరు రావడంతో చేపల పెంపకానికి ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు . ఈ కార్యక్రమంలో ముదగ నాగభూషణ , రామ్మోహన్ , దడే నాగభూషణ , మురప్ప, మురళి , ఉప్పరపల్లి రాముడు చిలక వెంకట్ రాముడు తదితరులు పాల్గొన్నారు.



# న్యాయవాదుల ప్రాణాలకు రక్షణ కల్పించాలి



ప్రజాభూమి, కడప

న్యాయవాదుల ప్రాణాలకు రక్షణ లేకుండా పోతుందని, కేంద్ర ప్రభుత్వం తక్షణం స్పందించి అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్ తీసుకు రావాలని, న్యాయ వాదుల ప్రాణాలకు రక్షణ కల్పించాలని కడప బార్ అసోసియేషన్ అధ్యక్షులు బొగ్గుల గుర్రప్ప నాయుడు కోరారు. తమిళనాడు రాష్ట్రంలోని హెూసూరులో కోర్టు బయట న్యాయవాది కన్నన్ పై క్రూరంగా మారణాయుధంతో దాడి చేసిన సంఘటనను నిరసిస్తూ గురువారం కడప బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గుర్రప్ప నాయుడు మాట్లాడుతూ న్యాయవాది తన విధులను నిర్వర్తించుకొని కోర్టు బయటికి వచ్చిన తరువాత ఆనంద్ అనే వ్యక్తి అత్యంత కిరాతకంగా, పాశవికంగా, సమాజం సిగ్గుపడే విధంగా మారునాయుధంతో దాడి చేయడానికి కడప బార్ అసోసియేషన్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని చెప్పారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకు ండా చూడాలన్నారు. కార్యక్రమంలో కడప బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు పి. చంద్రమోహన్, అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

# బహిరంగ మల విసర్జన అనారోగ్యదాయకం

## లేపాక్షిలో ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవ ర్యాలీ.

ప్రజా భూమి ,లేపాక్షి



నేటి ఆధునిక సమాజంలో బహిరంగ మల విసర్జన అనారోగ్యదాయకమని ఎంపీడీవో నరసింహమూర్తి, మండల విద్యాధికారి నాగరాజులు పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రమైన లేపాక్షిలో ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం పురస్కరించుకొని ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఎమ్మార్సీ కార్యాలయం నుండి నంది విగ్రహం వరకు ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా మరుగుదొడ్ల ఉపయోగాన్ని విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ ,నినాదాలు చేశారు అనంతరం లేపాక్షి బస్టాండులో మానవహారం ఏర్పాటు చేసి నినాదించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో నరసింహమూర్తి, ఎంఈఓ నాగరాజు మాట్లాడుతూ, నేడు ప్రతి ఇంట మరుగుదొడ్లు నిర్మించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మరుగుదొడ్లు లేకపోతే ప్రతి ఇంట మహిళలు పలు సమస్యలను ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. దానిని గుర్తు ఎరిగిన కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి ఇంట మరుగుదొడ్లు ఉండాలన్న నినాదంతో నిర్మాణాలకు అవసరమైన నిధులను ఎప్పటికప్పుడు మంజూరు చేస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకురావడం జరిగింది అన్నారు. అయితే నేటికీ గ్రామీణ ప్రాంతాల్లో పలువురు బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన చేస్తున్నారని పేర్కొన్నారు. బహిరంగ మల విసర్జన వల్ల తాము అనారోగ్యం పాలు కావడంతో పాటు ఇతరులకు కూడా పలు సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. విద్యార్థులు బహిరంగ మల విసర్జన జరగకుండా ప్రతి ఇంట పెద్దలను చైతన్య పరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ దివ్య, ఎం సి ఓ విజయ్ కుమార్‌తో పాటు ఓరియంటల్ పాఠశాలకు చెందిన విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట

ప్రజాభూమి, ముదిగుబ్బ



ముదిగుబ్బ మండల పరిధిలోని ఉప్పలపాడు గ్రామంలో గురువారం అభయాంజనేయ స్వామి మూలవిరాట్ విగ్రహ ప్రతిష్ట ఘనంగా జరిగింది. 3 రోజులపాటు గ్రామంలో పెద్ద ఎత్తున వివిధ రకాల పూజాది కార్యక్రమాలు గ్రామస్తుల సహకారంతో పురోహితులు బ్రహ్మశ్రీ రఘునాథ శాస్త్రి వారి సహాయక బృందం వేదమూర్తులు భరత్ కుమార్, సురేష్ శర్మ, రవితేజ, రాజేష్ శర్మలు వివిధ రకాల యజ్ఞాలు, హెూమాలు, అభిషేకాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ ప్రాంగణంలోనే ఆదిత్యాది నవగ్రహాల దేవతలు, ధ్వజప్రతిష్ట, గణపతి, శిరిడి సాయినాథ ప్రతిష్ట, శిఖర కళాశస్థాపన ప్రతిష్ట మొదలగు మహెూత్సవములు పెద్దఎత్తున నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అన్నదాన కార్యక్రమాలు జరిగాయి. విగ్రహ ప్రతిష్టకు ఉమ్మడి జిల్లా నలుమూలల నుండి భక్తులు, పలుశాఖల ఉన్నతాధికారులు, అనధికారులు, రాజకీయవేత్తలు భారీ ఎత్తున వచ్చి దైవ దర్శనం చేసుకున్నారు.

# రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పట్టణంలోని మహాత్మా గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో గురువారం అండర్ -16 బాల, బాలికల రాష్ట్ర స్థాయి త్రోబాల్ పోటీల కోసం క్రీడాకారుల ఎంపిక జరిగింది. రాష్ట్ర త్రో బాల్ అసోసియేషన్ కార్యదర్శి టీఎస్ ప్రభుకుమార్, జిల్లా త్రోబాల్ అసోసియేషన్ కార్యదర్శి, ఎంజీఎం పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సురేష్ బాబు పర్యవేక్షణలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారుల నడుమ పోటీలు నిర్వహించి ఉత్తమ నైపుణ్యత కనబరిచిన క్రీడాకారులను రాష్ట్ర జట్టుకు ఎంపిక చేశారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 24 వ తేదీన గుంటూరు జిల్లా తెనాలిలో నిర్వహించే రాష్ట్రస్థాయి ఎంపికలలో పాల్గొంటారన్నారు. బాలుర జట్టుకు సి.స్వర్దాన్, ఎం.దర్శన్, కే. ప్రభాస్ ఈశ్వర్ ఎంపిక కాగా బాలికల జట్టుక ఎస్ . షిఫా అనుజుమ్, ఎన్ . ప్రణీత లో కె. భవ్యశ్రీ ఎంపికైనట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రమణ, ఫిజికల్ డైరెక్టర్ లోకనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# పుట్లూరు మండలంలో పర్యటించిన సంయుక్త కలెక్టర్ శివ నారాయణ శర్మ

ప్రజాభూమి, పుట్లూరు.



పుట్లూరు మండలంలో గురువారం అనంత పురము జిల్లా సంయుక్త కలెక్టర్ శివ నారాయణ శర్మ ఐఏఎస్ మరియు అనంతపురము రెవిన్యూ డివిజనల్ అధికారి జి .కేశవ నాయుడు పుట్లూరు మండలము, అరకటవేముల గ్రామ పొలము నందు వెళ్తున్న నేషనల్ హైవే 544డి కొరకు ఇంకా కొన్ని నిర్మాణాలకు నష్ట పరిహారము మంజూరు కొరకు విచారణ చేపట్టినారు. అందులో కొన్నిప్రభుత్వ భూమిలో రైతుల పొలాలకు వేసుకొన్న నీటి పైప్ లైన్లు, గుడులను పరిశీలించారు. రైతులతో విచారణ చేపట్టినారు. విచారణకు పుట్లూరు తహాశీల్దారు శేషా రెడ్డి , కొండాపురం రైతులు, మండల సర్వేయర్, గ్రామ సచివాలయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు

# మున్సిపల్ చైర్మన్ సత్కరించిన లేపాక్షి వైకాపా నాయకులు.

ప్రజా భూమి, లేపాక్షి:



హిందూపురం మునిసిపల్ చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన బలరామిరెడ్డిని లేపాక్షి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చైర్మన్ ఇంద్రజ అసెంబ్లీ ఎన్నికల ముందు తన పదవికి రాజీనామా సమర్పించింది. దీంతో చైర్మన్గా హిందూపురం మున్సిపల్ వైస్ చైర్మన్ 2 బలరామిరెడ్డిని మునిసిపల్ చైర్మన్ గా ప్రభుత్వం నియమించింది. దీంతో ఆయన బుధవారం హిందూపురం మున్సిపల్ చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా లేపాక్షి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ నారాయణస్వామి, మండల ఉపాధ్యక్షులు ఆంజన రెడ్డి, జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, వైకాపా నాయకులు పులమతి ప్రభాకర్, పి కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, శంకర్ రెడ్డి, నారాయణరెడ్డి తదితరులు ఉన్నారు.

# సమస్యల పరిష్కారానికి గ్రామసభలు

ప్రజాభూమి ,లేపాక్షి

మండల కేంద్రమైన లేపాక్షిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రామసభ జరిగింది. మండల రెవెన్యూ కార్యాలయ సీనియర్ సహాయకులు వన్నూరప్ప అధ్యక్షతన జరిగిన గ్రామసభలో పలువురు వక్తలు ప్రసంగించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ జయప్ప మాట్లాడుతూ, గ్రామాల్లో నెలకొన్న సమస్యలను గ్రామ సభ దృష్టికి తీసుకువస్తే అధికారులు వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రధానంగా పట్టాదారు పాస్ పుస్తకాలు, భూ వివాదాలు, ఇంటి పట్టాలు తదితర సమస్యలను సత్వర పరిష్కారానికి అధికారులు తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. దీంతోపాటుగా రైతులు పై సమస్యలను అధికారులు దృష్టికి తీసుకువస్తే సత్వర పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో పలు రెవెన్యూ సమస్యలు ప్రతి గ్రామంలోనూ నెలకొన్నాయన్నారు. నాడు ప్రభుత్వం ఆ సమస్యల పరిష్కారాన్ని పట్టించుకోలేదన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్ద పీట వేసిందన్నారు. అనంతరం మండల ఉపాధ్యక్షులు అంజన రెడ్డి,మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్,



తెలుగుదేశం పార్టీ నాయకులు సూర్య ప్రకాష్, రాంప్రసాద్ తదితరులు మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారానికి గ్రామసభలు నిర్వహించడం హర్షదాయకమన్నారు. ప్రజలు మీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి శ్రీలత, నాయకులు డైరీ శ్రీరామప్ప లతోపాటు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# ఎన్.హెచ్ 544డి పనులను సకాలంలో పూర్తి చేయాలి- జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ

ప్రజాభూమి, అనంతపురము

జిల్లాలో ఎన్.హెచ్. 544డి పనులను సకాలంలో పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లాలోని తాడిపత్రి మండలంలోని తాడిపత్రి, ఎర్రగుంటపల్లి, పెద్ద పొడమల, తాడిపత్రి గ్రామాల వద్ద, పుట్లూరు మండలం కొండాపురం వద్ద, పెద్దపప్పూరు మండలంలోని ముచ్చుకోట, నార్పల మండలం వెంకటంపల్లి వద్ద, సింగనమల మండలం చక్రాయపేట, పెరవలి గ్రామాల వద్ద, బుక్కరాయసముద్రం మండలంలో కొర్రపాడు, బొడిగానిదొడ్డి రహదారికి భూసేకరణకు వెళుతున్న గ్రామాల పరిధిలో చేపడుతున్న ఎన్.హెచ్ 544డి పనులను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఎన్.హెచ్ 544డి పనులను ఎలాంటి పెండింగ్ ఉంచకుండా త్వరగా చేపట్టాలన్నారు. జిల్లాలోని అనంతపురం వద్దనున్న సోముల దొడ్డి, బుక్కరాయసముద్రం, సింగనమల, నార్పల, పెద్దపప్పూరు, పుట్లూరు, తాడిపత్రి మండలాల గుండా ఎన్.హెచ్ 544డి రహదారి నిర్మించడం జరుగుతుండగా, ఆయాచోట్ల ఆగిన పనులు చేపట్టి వేగవంతంగా పనులు



పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జాతీయ రహదారికి భూములు కోల్పోతున్న నిర్వాసితులతో జాయింట్ కలెక్టర్ మాట్లాడారు. నిర్వాసితులకు ఉన్న అనుమానాలను నివృత్తి చేయడం జరిగింది. భూ సేకరణలో మిస్సయిన భూములను విచారించి వెంటనే ప్రతిపాదనలు పంపించాలని సంబంధిత తహసిల్దార్ లను జేసీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హైవే అధికారులు, ఆర్డీఓ కేశవ నాయుడు, ఆయా మండలాల తహసిల్దార్ లు పుణ్యవతి, రజాక్ వలి, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు

**-అయిదుగురు మద్యం విక్రేతలు అరెస్ట్**

**-కల్లు దుకాణాల్లో శాంపిల్స్ సేకరణ**

**-బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేస్తే దుకాణాల లైసెన్స్ రద్దు**

**ఎక్సైజ్ సీఐ లక్ష్మీ దుర్గయ్య**





ప్రజాభూమి హిందూపురం టౌన్

ఉమ్మడి అనంతపురం జిల్లా ఎక్సైజ్, ప్రొహిబిషన్ డిప్యూటీ కమిషనర్ పి.నాగమద్దయ్య ఆదేశాల మేరకు అక్రమ మద్యం రవాణా, విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు స్థానిక ఎక్సైజ్ సీఐ లక్ష్మీ దుర్గయ్య తెలిపారు. రెండు రోజులుగా విస్తృత దాడులు నిర్వహించి పలువురిని అరెస్టు చేసి వారి నుండి అక్రమ మద్యం స్వాధీనం చేసుకుని రిమాండ్ పంపినట్లు తెలిపారు. గొర్రెపల్లి గేట్ వద్ద యూసుఫ్ ఖాన్ అనే వ్యక్తి నుండి 40 హైవార్డ్స్ విస్కీ కర్ణాటక మద్యం ప్యాకెట్స్ ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అదే విధంగా పులమతి క్రాస్ లో చంద్రప్ప అనే వ్యక్తి నుండి 30 హైవార్డ్స్ విస్కీ కర్ణాటక రాష్ట్ర మద్యం స్వాధీనం చేసుకొని రిమాండ్ పంపినట్లు చెప్పారు. దీనికి తోడు మంజుల అను మహిళా నుండి 20 హైవార్డ్స్ బాటిల్స్ ని స్వాధీనం చేసుకోగా ముదిరెడ్డిపల్లికి చెందిన
డి.గంగాధర్ అనే వ్యక్తి నుండి 10ట్రోఫికన బ్రాందీ బాటిల్స్ స్వాధీనం చేసుకుని అరెస్టు చేశామన్నారు. కాగా హిందూపురం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల మద్యం దుకాణ దారులు ఎవ్వరైనా బెల్టు దుకాణములకు మద్యం సరఫరా చేసినా, సదరు మద్యం దుకాణ లైసెన్స్ ను లింక్ చేసినా లైసెన్స్ రద్దు చేస్తామన్నారు. ఇందులో భాగంగా కిరికెరకు చెందినహనుమంతు కల్లు సొసైటీ మెంబెర్స్ కల దుకాణం నుండి, సంతేబిదనూరుకు చెందిన శ్రీనివాసులు కల్లు దుకాణం నుండి కల్లు శాంపిల్స్ సేకరించి, రసాయనిక పరీక్షలకు పంపనున్నట్లు సిఐ తెలిపారు. అలాగే ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల హిందూపురం, పరిగి, లేపాక్షి, చిలమత్తూరు మండలాలలో ఎవరైనా బెల్ట్ దుకాణాలు నిర్వహించినా, కర్ణాటక రాష్ట్ర అక్రమ మద్యం కలిగి ఉన్నా, అలాగే లైసెన్స్ లేని కల్లు లేదా కల్తీ కల్లునుఅమ్మినా, రవాణా చేసినా కలిగి ఉన్నా చట్టరీత్యా కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ దాడుల్లో ఎస్ఐలు పృథ్వీరాజ్, ఫరూక్, హెడ్ కానిస్టేబుళ్లు నరసింహ, రమణ, సతీష్, వెంకటేశ్వర్లు, కానిస్టేబుళు ఆంజనేయులు, సురేష్,సుధాకరెడ్డి, శివ కుమార్, రవీంద్ర, కుమార్, రంగధామ, ఉస్మాన్, విశాలాక్షి తదితరులు పాల్గొన్నట్లు సీఐ లక్ష్మీ దుర్గయ్య వివరించారు.

# శివకుమార్ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలి

## -సిఐటియు జిల్లా అధ్యక్షులు జెడ్ పి శ్రీనివాసులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఇండియన్ డిజైన్ గార్మెంట్ పరిశ్రమలో విధులు నిర్వహిస్తూ మృతి చెందిన దళిత శివకుమార్ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు జెడ్ పి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. పరిశ్రమలో కార్మికుడు మృతి చెందిన విషయం తెలుసుకున్న వెంటనే సిఐటియు జిల్లా అధ్యక్షులు జడ్ పి శ్రీనివాసులు, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి రమణ, సిఐటియు నాయకులు రాములు ఆసుపత్రి వద్దకు వచ్చి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబానికి అండగా ఉంటామని, అధైర్య పడవద్దని వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ, పరిగి, హిందూపురం రూరల్ మండలం తూముకుంట, గోళ్ళాపురం, లేపాక్షి, చిలమత్తూరు మండల పరిధిలో ఉన్న గార్మెంట్స్ పరిశ్రమల్లో కార్మిక చట్టాలను ఏ ఒక్కరూ పాటించడం లేదన్నారు. కార్మికుల శ్రమను దోపిడీ చేస్తూ, కనీస వేతన చట్టాన్ని సైతం అమలు చేయడం లేదన్నారు. పరిశ్రమల్లో సౌకర్యాలు లేకపోవడంతోనే పరిగి వద్ద ఉన్న ఇండియన్ డిజైన్ గార్మెంట్స్ పరిశ్రమలో దళిత శివకుమార్ విధులు నిర్వహిస్తూ మృత్యువాత పడ్డారన్నారు. ఇంత జరుగుతున్నప్పటికీ పరిశ్రమల ఇన్స్ పెక్టర్ నుంచి కార్మిక శాఖ అధికారుల వరకు మామూళ్లు దండుకుని పరిశ్రమ యాజమాన్యాలకు తొత్తులుగా వ్యవహరిస్తున్నారన్నారు. దళిత శివకుమార్ మృతిపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా



కార్మిక చట్టాన్ని అనుసరించి విధి నిర్వహణలో కార్మికుడు మృతి చెందితే అతని వయసు, వేతనాన్ని బట్టి అతని సర్వీస్ లెక్కించి ఎక్స్ గ్రేషియా తో పాటు కుటుంబానికి నష్టపరిహారం ఇవ్వడంతో పాటు భార్యకు పరిశ్రమలో పర్మినెంట్ ఉద్యోగిగా ఉద్యోగాన్ని ఇస్తూ కార్మికుని కి ఉన్న ఇద్దరు పిల్లలను పరిశ్రమ యాజమాన్యం దత్తత తీసుకుని వారి చదువుకు అయ్యే ఖర్చులు భరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కార్మికుని కుటుంబానికి న్యాయం జరిగే వరకు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

# అనుమానాస్పద స్థితిలో కార్మికుడి మృతి

ప్రజాభూమి; హిందూపురంటౌన్

పరిగి మండల పరిధిలోని ఇండియన్ డిజైన్ గార్మెంట్స్ పరిశ్రమలో విధి నిర్వహణలో ఉన్న కార్మికుడు దళిత శివ కుమార్ (32) అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. లేపాక్షి మండలం చోళ సముద్రం కు చెందిన దళిత శివకుమార్ ఇండియన్ డిజైన్ గార్మెంట్స్ పరిశ్రమలో ఫినిషింగ్ సెక్షన్ లో కార్మికుడిగా పని చేస్తున్నాడు. ప్రతిరోజు తరహాలోనే గురువారం శివకుమార్ విధులకు హాజరైనాడు. విధి నిర్వహణలో ఉండగా ఒక్కసారి కుప్ప కూలిపోయినట్లు పరిశ్రమలో విధులు నిర్వహిస్తున్న హెచ్ఆర్ మేనేజర్లు పేర్కొంటూ వైద్య సేవల నిమిత్తం హిందూపురం జిల్లా ప్రభుత్వాసుపత్రికి తీసుకువచ్చారు. వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు పేర్కొన్నారు. వెంటనే మృతదేహాన్ని పోస్టుమార్టం గదికి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న మృతిని బంధువులు, స్నేహితులు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వద్దకు చేరుకుని గార్మెంట్ పరిశ్రమలో విధులు నిర్వహిస్తున్న హెచ్ఆర్ మేనేజర్లు సకాలంలో ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వచ్చి ఉంటే శివకుమార్ బతికే వాడని పేర్కొంటూ వారిపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే శివకుమార్ మృతి చెందాడని ఆరోపించారు. ఈ సందర్భంలో మృతుని బంధువులు, హెచ్ ఆర్ మేనేజర్ల మధ్య కొద్దిసేపు మాటల యుద్ధం జరిగింది. ఈ విషయాలను తెలుసుకున్న వెంటనే పరిగి ఎస్ఐ రంగడు తన సిబ్బందితో కలిసి ప్రభుత్వాసుపత్రి వద్దకు చేరుకున్నారు. ఇరు వర్గాల వారితో చర్చించారు. మృతుని తండ్రి గోవిందప్ప తన కుమారుడు ఆకస్మిక మరణం కాదని, అనుమానాస్పదంగా ఉందన్నారు. పరిశ్రమలో ఆ సెక్షన్ కు సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్ లు చూపించమని అడుగుతున్నప్పటికీ లేవని బుకాయిస్తున్నారని ఆరోపిం చారు. ఈ విషయం పై మేనేజర్ కు ఎస్ఐ రంగడు సీసీ ఫుటేజ్



లు ఎందుకు లేవని ప్రశ్నించారు. ప్రతి విభాగానికి సీసీటీవీలో ఏర్పాటు చేయాల్సి ఉన్నప్పటికీ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. అత్యవసర విభాగాలలో మాత్రమే సిసి టీవీలు ఏర్పాటు చేసినట్లు పరిశ్రమ మేనేజర్ పేర్కొన్నారు. మృతుని భార్య గీత హిందూపురం రూరల్ మండలం గుడంపల్లి సమీపంలో ఉన్న కియా అనుబంధ కే ఐ ఎం ఎల్ పరిశ్రమలో కార్మికురాలిగా పనిచేస్తున్నది. భర్త మృతి చెందిన విషయం తెలుసుకున్న వెంటనే కన్నీరు మున్నీరు పెట్టుకుంటూ ఆసుపత్రికి చేరుకుంది. పోస్టుమార్టం గదిలో ఉన్న భర్త మృతదేహం పై పడి తమకు ఇక దిక్కు ఎవరంటూ బోరున విలపించింది. ఈ విషాద సంఘటన అక్కడ ఉన్న ప్రతి ఒక్కరిని కన్నీరు పెట్టించింది. ఈ విషయంపై మృతుని భార్య గీత, తండ్రి గోవిందప్ప లు అందించిన వివరాల మేరకు తమది లేపాక్షి మండలం చోళ సముద్రం గ్రామం అని, మూడు సంవత్సరాల క్రితం ఇండియన్ డిజైన్ గార్మెంట్స్ పరిశ్రమలో తన భర్తకు ఉద్యోగం రావడంతో పరిగి లోనే నివాసం ఉంటున్నామన్నారు. తన భర్త పూర్తి ఆరోగ్యంగా ఉన్నాడని, గురువారం ఉదయం విధులకు పోయే సమయంలో సైతం ఆరోగ్యంగా వెళ్లాడని, విధులకు పోయిన రెండు గంటల్లోనే మృతి చెందడం పై పలు అనుమానాలు ఉన్నాయని ఆరోపించారు. మృతి పై సమగ్ర విచారణ జరిపించి, తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ సంఘటనపై బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రంగడు తెలిపారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH.and Published from D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH Editor :A.RAMAMOHANREDDY,CELL: 9502116677